

2లో

రాజన్న ఆలయానికి రూ.249.40 కోట్ల నిధులు

శరవేగంగా రాజన్న ఆలయ అభివృద్ధి పనులు .. భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందించేలా ప్రభుత్వం కట్టుబడి ఉంది.. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

బుధవారం 05, ఆగస్టు 2026 16 పేజీలు



2లో

జలానికి గండం..!

కట్టకు మరమ్మత్తులు మరిచిన అధికారులు.. ప్రమాకరంగా మూలవాగు ప్రాజెక్టు.. అధికారులు వచ్చి చూసిన నోచుకోని మరమ్మత్తులు



2లో

ఏటీసీలతో ఉపాధి అవకాశాలు మెరుగు

యువతకు ఆధునిక శిక్షణ అందిస్తాం

విదేశాల్లో ఉద్యోగాలు కల్పించేందుకు ట్రైనింగ్ ఇప్పిస్తాం మంత్రి వివేక్ వెంకటస్వామి.

రుద్రంగిలో రూ.45 కోట్లతో ఏటీసీ కేంద్రానికి భూమి పూజ, రూ.40 లక్షలతో సీసీ రోడ్డు పనులకు మంత్రి వివేక్ వెంకటస్వామి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శంకుస్థాపన.

హాజరైన డైరెక్టర్ ఉపాధి కల్పన అండ్ శిక్షణా శాఖ ఏ నిర్మల క్రాంతి వెస్లీ, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె.

రుద్రంగి ప్రభాత వార్త : అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లతో ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాలు, గనులు, భూగర్భ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో మంగళవారం కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాలు, గనులు, భూగర్భ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి పలు అభివృద్ధి కార్యక్రమా ల్లో పాల్గొన్నారు. ప్రభుత్వ విప్, వేముల వాడ ఎమ్మె ల్యే ఆది శ్రీనివాస్‌తో కలిసి రూ.45 కోట్ల వ్యయంతో నిర్మించనున్న అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ) భవన నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించారు.



2లో

అభివృద్ధి పనుల కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

గంజాయి మత్తులో యువతిని చితకబాదిన ఆకతాయిలు

పోలీసుల కాంట్రాక్ట్ కమ్యూనిటీ రిలేషన్‌షిప్‌కు తూట్లు











ఏటీసీలతో ఉపాధి అవకాశాలు మెరుగు

యువతకు ఆధునిక శిక్షణ అందిస్తాం
విదేశాల్లో ఉద్యోగాలు కల్పించేందుకు ట్రైనింగ్ ఇప్పిస్తాం
మంత్రి వివేక్ వెంకటస్వామి.
రుద్రంగిలో రూ.45 కోట్లతో ఏటీసీ కేంద్రానికి భూమి పూజ,
రూ.40 లక్షలతో సీసీ రోడ్డు పనులకు మంత్రి వివేక్ వెంకటస్వామి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శంకుస్థాపన.
హాజరైన డైరెక్టర్ ఉపాధి కల్పన అండ్ శిక్షణా శాఖ ఏ నిర్మల క్రాంతి వెస్లీ, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె.

రుద్రంగి ప్రభాత వార్త : అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లతో ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాలు, గనులు, భూగర్భ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో మంగళవారం కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాలు, గనులు, భూగర్భ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌తో కలిసి రూ.45 కోట్ల వ్యయంతో నిర్మించనున్న అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ) భవన నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించారు. అనంతరం ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులతో రూ.40 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు డైరెక్టర్ ఉపాధి కల్పన అండ్ శిక్షణ శాఖ ఐఏఎస్ ఏ నిర్మల క్రాంతి వెస్లీ, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె తో కలిసి శంకుస్థాపన చేశారు. మంత్రి వివేక్ వెంకటస్వామికి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె, ప్రజాప్రతినిధులు, అధికారులు ఘన స్వాగతం పలికారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి.. కార్యక్రమాన్ని ప్రారంభించారు. తెలంగాణ గీతం జయ జయహే తెలంగాణ వినిపించారు. మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ.. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ నెల 15వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నూతన పెన్షన్లకు సంబంధించిన కీలక ప్రకటన చేయనున్నట్లు వెల్లడించారు. తెలంగాణలో రూ. 4000 వేల కోట్లతో 65 అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నామని, ఐటీఐలను రాష్ట్ర ప్రభుత్వం ఆధునీకరిస్తోందన్నారు. రెండున్నరేళ్లలో లక్ష ఉద్యోగ అవకాశాలు కల్పించామని, ఏటీసీ విద్యార్థులకు నెలకు రూ.2 వేల స్టైపెండ్ అందిస్తున్నామని తెలిపారు. జర్మనీ, జపాన్ వంటి దేశాల్లో ఉపాధి అవకాశాలను దృష్టిలో పెట్టుకొని విదేశీ భాషల శిక్షణ అందిస్తున్నామని, రుద్రంగికి జర్మనీ భాషా శిక్షకుడిని పంపించి 100 మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వ్యవసాయంలో డ్రోన్ టెక్నాలజీ ఉపయోగ పడే విధంగా ఏటీసీల్లో నూతన కోర్సులు ప్రవేశ పెడతామని తెలిపారు. ప్రజా ప్రభుత్వం విద్య, వైద్యం, ఉపాధి, సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి కలెక్టర్లు, ఎస్పీలుగా ఎదగాలని ఆకాంక్షించారు.



ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. రుద్రంగిలో 1986లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటై విద్యాభివృద్ధికి దోహదపడిందన్నారు. మూడపల్లిలో రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. స్కూల్ లో 2500 మంది విద్యార్థులు చదివే అవకాశం ఉందని వివరించారు. అభివృద్ధిలో ప్రజలను భాగస్వామ్యులను చేస్తున్నామని తెలిపారు. పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బీ రోడ్లు అభివృద్ధి చేయిస్తున్నామని, విద్యుత్ సబ్ స్టేషన్లు ఏర్పాటు చేయించామని వివరించారు. త్వరలో హ్యామ్ ద్వారా వివిధ రోడ్లు అభివృద్ధి చేస్తామని తెలిపారు. కలికోట సూరమ్మ ప్రాజెక్టు కోసం రూ.45 కోట్ల భూసేకరణ చేపట్టామని తెలిపారు. ఆయా పనులు పురోగతిలో ఉన్నాయని వివరించారు. ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, రైతు రుణమాఫీ వంటి సంక్షేమ పథకాలను ప్రజా ప్రభుత్వం పక్కగా అమలు చేస్తోందన్నారు. రుద్రంగి ఏటీసీలో 288 మంది విద్యార్థులు ఏడు కోర్సుల్లో శిక్షణ పొందే అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. మర్రిపల్లిలో రైతు విజ్ఞాన కేంద్రం, ఆధునిక గోశాల కోసం చెరో 40 ఎకరాలు కేటాయించినట్లు వెల్లడించారు.

పరిశ్రమలకు ఉపయోగపడే శిక్షణ

ఏటీసీల ద్వారా ప్రస్తుత పరిశ్రమలకు ఉపయోగపడే శిక్షణ ఇస్తారని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ప్రత్యేక చొరవతో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లు ఏర్పాటు అవుతున్నాయని వివరించారు. ప్రస్తుత మార్కెట్ డిమాండ్ అవసరమైన కోర్సులు రూపొందించారని తెలిపారు. ఏటీసీల్లో ఏడు కోర్సులు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. ఏఐ, డ్రోన్ టెక్నాలజీ, ఇతర ఆధునిక కోర్సులలో శిక్షణ అందించి.. ఉపాధి అవకాశాలు కూడా వస్తాయని తెలిపారు. నియోజకవర్గంలోని యువత సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. స్థానిక ఏటీసీ కేంద్రం ఈ ప్రాంతం వారికి చాలా కీలకమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి, ఆత్మ కమిటీ డివిజన్ చైర్మన్ ముకుంద రెడ్డి, ఆర్డీఓ కే ఎస్ బీ కుమారి, డీఎస్పీ శ్రీనివాసులు, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసాచారి, ఈఈ పీఆర్ సుదర్శన్ రెడ్డి, మైనింగ్ శాఖ ఏడీ క్రాంతి, తహసీల్దార్ పుష్పలత, ఎంపీడీఓ నటరాజ్, సర్పంచ్ గండి నారాయణ తదితరులు పాల్గొన్నారు.



గంజాయి మత్తులో యువతిని చితకబాదిన ఆకతాయిలు

పోలీసుల కాంట్రాక్ట్ కమ్యూనిటి రిలేషన్‌షిప్ కు తూట్లు

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త: సమాజంలో రోజురోజుకు మితిమిరిపోతున్న హింసకు ప్రధానకారణం గంజాయి... ఇతర మత్తు పదార్థాల వల్లనే ఇలాంటి దుస్సంఘటనలు జరుగుతున్నాయని రాష్ట్ర ప్రభుత్వం పోలీస్‌శాఖ, ఇతర ప్రభుత్వ శాఖల ద్వారా ప్రజల్లో... నేటి యువతలో మత్తు పై అవగాహన కలిగించి మత్తు పదార్థాలకు యువతను దూరం చేయడానికి సత్ పౌరులుగా తీర్చిదిద్దడానికి పోలీస్ యంత్రాంగం గ్రామాలలో కాంట్రాక్ట్ కమ్యూనిటి రిలేషన్ షిప్ ప్రోగ్రామ్‌లను గ్రామ గ్రామన ప్రోగ్రామ్‌లు చేస్తున్నప్పటికి గంజాయికి అలవాటు పడ్డ యువత ఆ మార్గాన్ని వీడటం లేదని ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. మంగళవారం సాయంత్రం కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ బాలుర హాస్టల్ సమీపంలో నివాసం ఉంటున్న యువతిని గంజాయి సేవించిన ముగ్గురు యువకులు బ్లూ కలర్ మోటర్ సైకిల్ పై వచ్చి యువతిని విచక్షణ రహితంగా చితకబాది పరారైన సంఘటన ప్రజల్లో భయభ్రాంతులను కలిగిస్తున్నది. ఇదే బిసి హాస్టల్ సమీపంలో కొద్ది రోజుల క్రితం గంజాయి సేవించిన యువకులు ఇదే హాస్టల్ సమీపంలో దారిన వెళ్తున్న మున్సిపల్ ఉద్యోగిని అకారణంగా చితకబాదిన సంఘటన పట్టణ ప్రజలు మరిచిపోకముందే మంగళవారం సాయంత్రం గంజాయి మత్తులో చితకబాదిన మరో సంఘటన శాంతి భద్రతలను ప్రశ్నిస్తున్నది. హుజూరాబాద్ సబ్ డివిజన్ పరిధీలో గత నెలలుగా జమ్మికుంట మండలంతో పాటు పలు మండలాల పరిధీలో మత్తు పదార్థాలను విక్రయం జరుగుతున్నందన రహస్య సమాచారంతో గ్రామాలను, పట్టణాలను హుజూరాబాద్ అసిస్టెంట్ పోలీస్ కమీషనర్ వాసంశెట్టి మాధవి తన పోలీస్ బృందాలతో కమ్యూనిటి రిలేషన్ షిప్ ప్రోగ్రాంలు పెడుతున్నప్పటికి ఇలాంటి సంఘటనలు చోటుచేసుకోవడం దురదృష్టకరం. జమ్మికుంట పోలీస్ అధికారులు పట్టణంలో పెట్రోలింగ్ ముమ్మరంగా చేపట్టాలని, అనుమానస్పద ప్రాంతాలలో మఫ్టీలో నిఘా ఉంచాలని జమ్మికుంట పట్టణ ప్రజలు కోరుతున్నారు.

రాజన్న ఆలయానికి ఇప్పటి వరకు మొత్తం రూ.249.40 కోట్ల నిధులు

శరవేగంగా రాజన్న ఆలయ అభివృద్ధి పనులు
భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందించేలా ప్రభుత్వం కట్టుబడి ఉంది
ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

వేములవాడ, ప్రభాతవార్త: బాసరా నుంచి భద్రాచలం వరకు ప్రాచీన దేవాలయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని, రాజన్న ఆలయానికి ఇప్పటి వరకు మొత్తం రూ.249.40 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని, మిగిలిన పనులను కూడా త్వరితగతిన పూర్తి చేసి, భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు అందించేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రభుత్వ విప్ ఆదివారం మంగళవారం అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయ విస్తరణ, తూర్పు గోపుర నిర్మాణం, అన్వితి మండపం తదితర పనుల పురోగతిపై సమీక్షించారు. ఇప్పటికే మంజూరైన 150కోట్లకు అదనంగా ఇటీవల రూ.99.40కోట్లు విడుదల కావడంతో పనులను మరింత వేగవంతం చేస్తున్నట్లు చెప్పారు. ఆలయ అభివృద్ధి పనుల్లో సుమారు 55శాతం పనులు పూర్తయ్యాయని అధికారులు వివరించినట్లు ప్రభుత్వ విప్ తెలిపారు. తూర్పు గోపురాన్ని సుమారు 95 అడుగుల ఎత్తుతో నిర్మిస్తున్నామని, ఇందుకు అవసరమైన కృష్ణ శిలలను దశలవారీగా సమీకరిస్తున్నామని తెలిపారు. మిగిలిన శిలలను కూడా త్వరితగతిన తెప్పించి, పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వేములవాడ పర్యాటక అభివృద్ధిలో భాగంగా టూరిజం శాఖ ఆధ్వర్యంలో రూ.12కోట్లకు పైగా వ్యయంతో నిర్మించిన పార్కును ఇటీవల ప్రారంభించినట్లు గుర్తు చేశారు. పట్టణ అభివృద్ధిలో భాగంగా రూ.47కోట్లతో రోడ్ల విస్తరణ పనులు కొనసాగుతున్నాయని, బద్ధి పోచమ్మ ఆలయాన్ని సుమారు రూ.10కోట్లతో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. త్వరలో శృంగేరి పీఠాధిపతి జగద్గురు శ్రీశ్రీశ్రీ విధూశేఖర భారతి స్వామి వారిని కలిసి ఇప్పటి వరకు పూర్తయిన అభివృద్ధి పనులను వివరించి, మిగిలిన పనులపై వారి సూచనలు, అనుమతులు తీసుకుంటామని వెల్లడించారు.

జలానికి గండం..!

కట్టకు మరమ్మత్తులు మరిచిన అధికారులు.. ప్రమాకరంగా మూలవాగు ప్రాజెక్టు.. అధికారులు వచ్చి చూసిన నోచుకోని మరమ్మత్తులు

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త: మండలానికి గుండేకాయ అయిన నిమ్మపల్లి మూలవాగు ప్రాజెక్టుకు ఆపద వచ్చింది. దశాబ్దాల ప్రాజెక్టు కట్టకు పెద్ద బుంగ ఏర్పడి ప్రమాదకరంగా మారింది. నిండుకుండలా ఉన్న ప్రాజెక్టు ప్రమాదకరంగా మారడంతో ఆయకట్టు రైతులతో పాటు గ్రామస్తులు అందోళన చెందుతున్నారు. కట్టకు బుంగ ఏర్పడిన తర్వాత అధికారులు పరిశీలించిన మరమ్మత్తులు చేయకపోవడంతో ప్రమాదం మరింత పెద్దగా మారిపోయింది. ఇప్పటికైన అధికారులు చర్యలు చేపట్టకపోతే పెను ప్రమాదం వాటిల్లే పరిస్థితి నెలకొంది. రాజన్నసిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలంలోని నిమ్మపల్లి మూలవాగు ప్రాజెక్టు 50ఏళ్ల క్రితం నిర్మించారు. ప్రాజెక్టు సామర్థం 19అడుగుల నీటి నిల్వ కాగా, కుడి, ఎడమ కాలువల నుండి పంట పొలాలకు సాగునీరందిస్తారు. అంతేకాకుండా సామర్థం మేర వరద నీరు నిండిన తర్వాత ప్రాజెక్టు అలుగుదుంకి మూలవాగులోకి నీటి ప్రవాహం చేరుకుంటుంది. మత్తడి నుండి కోనరావుపేటలోని కొండ చెరువుకు కాలువ ద్వారా నీటి ప్రవాహం వెళుతుంది. ఇలా ఇరువైపుల సాగునీటిని అందిస్తూన్న మండలానికి గుండెకాయల మారింది. కానీ అధికారుల నిర్లక్ష్యం వలన ప్రాజెక్టు ప్రమాదంలో పడింది. ప్రాజెక్టు కట్టకు ఇరువైపుల పెద్ద పెద్ద చెట్లు పెరిగి నెరెలు బారింది. ఈక్రమంలో గుర్తించాల్సిన అధికారులు పట్టించుకోలేదు. ప్రస్తుతం వర్షకాలం కావడంతో ఎగువ ప్రాంతంలో కురిసిన భారీ వర్షాలకు ప్రాజెక్టులోకి వరద నీరు చేరి నిండుకుండలా మారింది. దీంతో ఎడమకాలువ వద్ద కట్టకు లోపలి భాగాన చిన్న బుంగ పడింది. స్థానిక నాయకులు చొరవ చూపి ఇసుక బస్తాలను అడ్డువేశారు. వేములవాడ ఆర్డీవో కుమారి వచ్చి పరిశీలించి, శాశ్వతంగా సమస్య పరిష్కార చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించింది. అయితే అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో కట్టకు మరింతగా పెద్ద బుంగ ఏర్పడి ప్రమాదకరంగా మారింది. దీంతో కట్ట నుండి బయటకు నీరు వచ్చి ప్రమాదం వాటిల్లితే క్రింద ఉన్న పంట పొలాలతో పాటు గ్రామాల్లోకి వరదనీరు చేరి ప్రమాదం వాటిల్లే అవకాశం ఉంది. ఇప్పటికైన ఉన్నతాధికారులు స్పందించి కట్ట మరమ్మత్తు పనులు చేపట్టి ప్రమాదం వాటిల్లకుండా తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

మల్లాపూర్‌లో కలెక్టర్ సుడిగాలి పర్యటన

ఆసుపత్రి, అభివృద్ధి పనుల తనిఖీ

మల్లాపూర్ ప్రభాతవార్త : జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మంగళవారం మల్లాపూర్ మండలంలో విస్తృతంగా పర్యటించి, ప్రభుత్వ ఆసుపత్రితో పాటు పలు అభివృద్ధి పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన కలెక్టర్, వైద్య రికార్డులను పరిశీలించి రోగులకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. పేదలకు నాణ్యమైన వైద్యం అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అనంతరం పాత ధామ్‌రాజ్‌పల్లిలో నిర్మాణంలో ఉన్న నూతన గ్రామ పంచాయతీ భవన పనులను పరిశీలించి, నాణ్యతా ప్రమాణాలతో గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు.మరోవైపు వాల్గొండ గ్రామంలోని ఆర్ అండ్ బి రోడ్డు నుండి శ్రీ త్రికూట రామలింగేశ్వర స్వామి ఆలయం మీదుగా గోదావరి నది వరకు రూ. 3 కోట్ల వ్యయంతో నిర్మించనున్న రహదారి, పుష్కర ఘాట్ల పనులకు కలెక్టర్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. రానున్న పుష్కరాల వేళ భక్తులకు, స్థానిక రైతులకు రాకపోకలు సులువయ్యేలా తక్షణమే ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో మోలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ పర్యటనలో ఆర్డీవో నరసింహ రావు, తహసీల్దార్ రాంచందర్, ఎంపీడీవో శ్రీకాంత్ తదితర అధికారులు పాల్గొన్నారు.



మాదిగ ఉద్యమకారుల సంక్షేమానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలి

పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ కమిటీ సేవాదల్ అధ్యక్షుడు, మాజీ ఎంపిటిసి బొల్లి స్వామి

హైదరాబాద్‌లో తెలంగాణ మాదిగ దండోరా ఆధ్వర్యంలో సమావేశం

పెద్దపల్లి, ప్రభాతవార్త:



మలిదశ తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న మాదిగ ఉద్యమకారుల సంక్షేమానికి ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలని పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ కమిటీ సేవాదల్ అధ్యక్షుడు, మాజీ ఎంపిటిసి బొల్లి స్వామి కోరారు. హైదరాబాద్ బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో తెలంగాణ మాదిగ దండోరా నేత దేవని సతీష్ అధ్యక్షతన నిర్వహించిన ఉద్యమకారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రత్యేక రాష్ట్ర సాధన వరకు ధర్నాలు, బందులు, రాస్తారోకోలు, వంటావార్పులు నిర్వహించి జైలుకు వెళ్లిన ఉద్యమకారుల డేటాను సేకరిస్తున్నామని చెప్పారు. అన్ని ఉమ్మడి జిల్లాల నుండి ప్రాతినిధ్యం వహించిన ఉద్యమకారుల జాబితాను ముఖ్యమంత్రికి అందించి వారికి ఇందిరమ్మ ఇళ్లు, 250 గజాల స్థలాలు, పింఛన్, ఉచిత బస్సు ప్రయాణ సదుపాయాలు కల్పించేలా కృషి చేస్తామన్నారు. రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన దళిత, మాదిగ సామాజిక వర్గాలు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా ఎదిగేందుకు రాజ్యాంగంలోని ఆర్టికల్ 46 ప్రకారం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గతంలో కాంగ్రెస్ హయాంలో పంపిణీ చేసిన లావొణి పట్టా భూములపై సంపూర్ణ యజమాన్య హక్కులు కల్పించేలా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్సి సెల్ రాష్ట్ర కార్యదర్శులు గడియారం రత్నం, శ్యామ్‌సుందర్, మాంకాలి రామచంద్రం, ఎమ్ ఆర్పి ఎస్ రాష్ట్ర నాయకుడు గౌడె రాజయ్య, టిఎమఆర్పిఎస్ నాయకులు జిన్ను జయరాజు, ఉద్దెల్లి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ఎదిగినప్పుడే గ్రామాభివృద్ధి

కొత్తపల్లి గ్రామ సర్పంచ్ పెర్క రిబ్కా సంతోష్

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:



మహిళలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎదిగినప్పుడే గ్రామం అభివృద్ధి చెందుతుందని కొత్తపల్లి గ్రామ సర్పంచ్ పెర్క రిబ్కా సంతోష్ అన్నారు. మంగళవారం కొత్తపల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. మహిళా సాధికారత అంటే మహిళలకు సమాన హక్కులు, గౌరవం, విద్య, ఉపాధి అవకాశాలు కల్పించడమేనని తెలిపారు. మహిళలు బలోపేతమైతే కుటుంబం బలపడుతుందని, తద్వారా గ్రామం ప్రగతి బాటలో పయనిస్తుందని చెప్పారు. బాలసభ ముఖ్య ఉద్దేశ్యం పిల్లల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుతమైన ఆలోచనలు, ప్రజాస్వామ్య విలువలను పెంపొందించడమేనని వివరించారు. నేటి పిల్లలే రేపటి దేశ భవిష్యత్తు అని, ప్రతి చిన్నారి పాఠశాలకు వెళ్లాలని, ఆరోగ్యంగా, మంచి సంస్కారాలతో ఎదగాలని కోరారు. బాల కార్మికత్వం, బాల్య వివాహాలు, పిల్లలపై హింస వంటి దురాచారాలను పూర్తిగా నిర్మూలించాలని పిలుపునిచ్చారు. తల్లిదండ్రులు తమ కుమార్తెలకు కూడా కుమారులతో సమానంగా విద్యను అందించాలని, ప్రతి బాలిక తన కలలను సాకారం చేసుకునే అవకాశం కల్పించడం మనందరి బాధ్యత అని అన్నారు. గ్రామపంచాయతీ తరఫున మహిళల సంక్షేమం, పిల్లల విద్య, ఆరోగ్యం, పరిశుభ్రత, భద్రత కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి అర్హత కలిగిన కుటుంబానికి చేరేలా చూస్తామన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సురేందర్ రావు, సిఎలు తిరుమల, సుప్రియ, సంధ్య, స్వశక్తి సంఘ సభ్యులు పాల్గొన్నారు.

తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరమని సిపిడిఓ అనిత తెలిపారు మండల కేంద్రంలోని ఫంక్షన్ హాల్‌లో మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ప్రపంచ తల్లిపాల వారోత్సవాలుఖి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సుధాకర్, ఎంఈఓ మహేష్ హాజర హాజరయ్యారు . అనంతరం చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రసవమైన మొదటి గంటలోనే బిడ్డకు పాలుపట్టాలని,ముర్రుపాలు బిడ్డకు వ్యాధి నిరోధక శక్తిని ఇచ్చే సహజసిద్ధమైన మొదటి టీకాగా పనిచేస్తాయని చెప్పారు. మొదటి ఆరు నెలల వరకు బిడ్డకు నీళ్లు, తేనె, డబ్బా పాలు ఇవ్వకూడదని, ఆ తర్వాత పౌష్టికాహారంతో పాటు రెండేళ్ల వరకు తల్లిపాలు కొనసాగించాలని సూచించారు. తల్లిపాలు ఇవ్వడం వల్ల శిశువులను బాక్టీరియా ఇన్‌ఫెక్షన్లు, స్థూలకాయం నుండి కాపాడవచ్చని, అలాగే తల్లుల్లో రొమ్ము, అండాశయ, గర్భాశయ క్యాన్సర్ల ప్రమాదం గణనీయంగా తగ్గుతుందని వివరించారు. తల్లులు సంపూర్ణ పోషకాహారం తీసుకోవాలని, పాలు ఇచ్చే సమయంలో టీ, కాఫీ, మద్యపానానికి దూరంగా ఉండాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఏసిడిపిఓ సంపద కుమారి, సూపర్వైజర్లు సావిత్రి,కుమారి, పోషణ్ అభియాన్ కోఆర్డినేటర్ కుమారస్వామి, డాక్టర్ శ్రీ చందన, ఏఎన్ఎం సరోజన, మండల అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, తల్లులు, గర్భిణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

మంథని సీఐ బుద్దె స్వామి పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో అవగాహన



రామగిరి ప్రభాతవార్త సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని మంథని సీఐ బుద్దె స్వామి అన్నారు.రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు రామగిరి మండలం రాజాపూర్ గ్రామంలో రామగిరి ఎస్సై శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీస్ కళాబృందం ద్వారా మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మంథని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బుద్దె స్వామి ముఖ్య అతిథిగా హాజరై ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ యువత గంజాయి, డ్రగ్స్,మద్యం, సిగరెట్లు వంటి మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు.ఉన్నత లక్ష్యాలను ఏర్పరుచుకుని విద్య, ఉపాధిపై దృష్టి సారించి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని యువతకు పిలుపునిచ్చారు.సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని,లక్కీడ్రా, బహుమతులు, బ్యాంకు ఖాతా ధృవీకరణ పేరుతో ఫోన్ చేసి ఓటీపీ లేదా వ్యక్తిగత వివరాలు అడిగే మోసగాళ్లను నమ్మవద్దని హెచ్చరించారు.ఎట్టి పరిస్థితుల్లోనూ ఓటీపీ,బ్యాంకు వివరాలు,వ్యక్తిగత సమాచారం ఇతరులకు వెల్లడించరాదని సూచించారు.గ్రామాల్లో దొంగతనాలు,ఇతర నేరాల నివారణకు ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.అలాగే మూఢ నమ్మకాల పేరుతో జరుగుతున్న మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి ఆర్థిక,శారీరక నష్టాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. గంజాయి విక్రయించే వారు లేదా మత్తు పదార్థాలు సేవించే వారి గురించి సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని, సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని సీఐ హామీ ఇచ్చారు.అదేవిధంగా డ్రంక్ అండ్ డ్రైవ్,త్రిబుల్ రైడింగ్,ర్యాష్ డ్రైవింగ్ వంటి ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడవద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో రాజాపూర్ గ్రామ సర్పంచ్ పుల్లెల్ల భాగ్యలక్ష్మి కొమురయ్య, ఉపసర్పంచ్ కళావేనా శ్రీకాంత్,గ్రామపెద్దలు, యువత, మహిళలు, గ్రామస్థులు,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేరాలు-దారుణాలు

కుటుంబ కలహాలతో
ఇళ్లు వదిలి....రాష్ట్రాలు దాటి...
-మహిళను రక్షించిన పోలీసులు

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:



కరీంనగర్ రూరల్ మండలంలోని ఇరుకుల్ల గ్రామ శివారులో ఓ గుర్తుతెలియని మహిళ ఒంటరిగా నిలబడి ఉన్నట్లు సమాచారం రావడంతో స్పందించిన పోలీసులు హుటాహుటిన అక్కడకు చేరుకున్నారు.రూరల్ ఇన్‌స్పెక్టర్ ఎ. నిరంజన్ రెడ్డి తన సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని, మహిళను భద్రంగా తమ ఆధీనంలోకి తీసుకొని విచారించారు. విచారణలో ఆమె తన పేరు రూపా రాథోర్(35) స్వగ్రామం ఖాటిమా, ఉదమ్ సింగ్ నగర్ జిల్లా, ఉత్తరాఖండ్ రాష్ట్రం అని తెలిపింది. కుటుంబ కలహాల కారణంగా భర్తతో గొడవపడి, సుమారు వారం రోజుల క్రితం ఉత్తరాఖండ్ రాష్ట్రం నుంచి వివిధ వాహనాల్లో ప్రయాణిస్తూ కరీంనగర్‌కు చేరుకున్నట్లు తెలిపింది. అనంతరం కరీంనగర్ బస్టాండ్‌లో ఓ బస్సు ఎక్కగా, టికెట్‌కు డబ్బులు లేకపోవడంతో బస్సు సిబ్బంది ఇరుకుల గ్రామ సమీపంలో దింపివేసినట్లు వివరించింది.మహిళ తెలిపిన వివరాల ఆధారంగా ఆమె కుటుంబ సభ్యులను కరీంనగర్ రూరల్ పోలీసులు ఫోన్ ద్వారా సంప్రదించగా, గత వారం రోజులుగా ఆమె కనిపించకపోవడంతో ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని సంబంధిత పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. తాము కరీంనగర్‌కు వచ్చి ఆమెను తీసుకెళ్తామని కూడా పోలీసులకు తెలియజేశారు.మహిళ భద్రతను దృష్టిలో ఉంచుకొని ఆమెను కరీంనగర్‌లోని శక్తి కేంద్రంలో సురక్షితంగా ఉంచినట్లు తెలిపారు. మహిళ కుటుంబ సభ్యులు వచ్చిన అనంతరం అవసరమైన చట్టపరమైన ప్రక్రియ పూర్తి చేసి వారికి అప్పగించనున్నట్లు ఇన్‌స్పెక్టర్ నిరంజన్ రెడ్డి తెలిపారు.

మడకలో తండ్రిని చంపిన కొడుకు

ఓదెల,ప్రభాతవార్త:



ఓదెల మండలంలోని మడక గ్రామానికి చెందిన సింగరేణి రిటైర్డ్ కార్మికుడు మ్యాక (వేపచెట్టు) మాదయ్య 70 హత్యకు గురయ్యాడు స్థానికుల వివరాల ప్రకారం ఇతనికి ఇద్దరు కుమారులు ఇద్దరు కూతుళ్లు ఉండగా ఇతని పెద్ద కుమారుడు శ్రీనివాస్ సుమారు గత 10 సంవత్సరాల క్రితం ప్రమాదవశాత్తు మరణించగా ఇతనికి ముగ్గురు పిల్లలు ఉన్నారు చిన్న కుమారుడు బాపూరావు మద్యం సేవించి ఆకతాయిగా తిరుగుకుంటూ తండ్రితో తరచూ గొడవపడేవాడని మంగళవారం యధావిధిగా గొడవ పడుతూ మాదయ్యను బండరాయితో కొట్టి హత్య చేసిన బాపూరావు తన చేతిని కోసుకున్నాడు సమాచారం అందుకున్న ఎస్ఐ సనత్ రెడ్డి ఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు నిందితుడు మానసిక అస్వతతో సైకోల ప్రవర్తిస్తుండేవాడని గ్రామస్తులు చెబుతున్నారు మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది

ఓకే వ్యక్తికి రెండు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండలం కుమ్మరి కుంట గ్రామానికి చెందిన పేద కుటుంబ ఈర్ల మంగ స్వామి(డీలర్)దంపతుల ఏకైక కుమారుడు ఈర్ల సాయి నాథ్ 25 సం,, లు (ముదిరాజ్)ముద్దు బిడ్డ నేడు వెలువడిన (ఎస్ఎస్సి) ఎంటిఎస్ (మల్టి టాస్కింగ్ స్టాఫ్)లో ఉద్యోగం సాధించాడు.అలాగే గత సంవత్సరం నవంబర్ 8/25 న రైల్వేలో గూడ్స్ మేనేజర్ గా సెలెక్ట్ అయి వున్నారు.ఒకే వ్యక్తికి రెండు ఉద్యోగాలు సాధించిన సందర్భంగా తోటి మిత్రులు,గ్రామస్తులు సంతోష వ్యక్తం చేస్తున్నారు.

ఫీజుల బకాయి బిజెపి లడాయి

కోరుట్ల, ప్రభాతవార్త:

విద్యార్థుల పెండింగ్ ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ అధ్యక్షులు కస్తూరి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ అనూప్‌రావు, జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరిబాబు,రాష్ట్ర ఐఎంఏ మహిళా విభాగం చైర్మన్ స్వీతి అనూప్ రావులు మాట్లాడుతూ పేద మధ్యతరగతి విద్యార్థుల చదువుకు ఫీజు రియంబర్స్మెంట్ ఎంతో కీలకమని అన్నారు. ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ను విడుదల చేయకుండా కాలయాపన చేయడం వల్ల చాలామంది విద్యార్థులు వారి తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం నలభై లక్షల మంది విద్యార్థులకు బకాయి ఉన్న రూ.15వేల కోట్ల పైచిలుక ఫీజులను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్మెంట్ కోసం విద్యార్థులు రోడ్డెక్కాల్సిన పరిస్థితి రావడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిరక్ష్యం వహిస్తే బిజెపి ఆధ్వర్యంలో మరింత పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. కోరుట్ల పట్టణ అధ్యక్షులు కస్తూరి



లక్ష్మీనారాయణ మాట్లాడుతూ విద్యార్థుల చదువుకు ఆటంకం కలిగించే విధంగా ఫీజు బకాయిలను పెండింగ్లో పెట్టడం సరికాదన్నారు. తక్షణమే ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేసి విద్యార్థుల విద్యా భవిష్యత్తును భరోసా కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.విద్యార్థుల న్యాయమైన డిమాండ్ ను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శులు ఎర్ర రాజేందర్, చెట్లపెల్లి సాగర్, మ్యాకల గణేష్, గందే నవీన్, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు శేఖర్ రెడ్డి, బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు దమ్మ సంతోష్ రెడ్డి, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వల్లంపల్లి శివారులో 70 గ్రాముల గంజాయి పట్టివేత

- నలుగురు యువకుల అరెస్ట్.. బైక్, సెల్‌ఫోన్ స్వాధీనం

మేడిపల్లి/భీమారం, ప్రభాతవార్త:



ఉమ్మడి మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని వల్లంపల్లి గ్రామ శివారులో మంగళవారం సాయంత్రం పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో 70 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకొని నలుగురు యువకులను అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం గంజాయి వినియోగం, విక్రయాలకు పాల్పడుతున్నారనే విశ్వసనీయ సమాచారంతో దాడులు నిర్వహించగా.. నిందితుల వద్ద నుంచి 70 గ్రాముల గంజాయితో పాటు ఒక మోటార్‌సైకిల్, ఒక సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అరెస్టు చేసిన వారిలో వల్లంపల్లికి చెందిన బాణాల అరవింద్ , కాచారం గ్రామానికి చెందిన ..ఆరే విగ్నేష్ .., చిట్యాల భరత్ , రాయికల్‌కు చెందిన పాలేమాకుల అరవింద్‌ఉన్నారు. వీరు గత కొంతకాలంగా గంజాయి సేవించడం, విక్రయించడం వంటి కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో వెల్లడైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా మేడిపల్లి ఎస్ఐ ఎం. శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, మేడిపల్లి, భీమారం మండలాల్లో గంజాయి కొనుగోలు, విక్రయం, వినియోగం లేదా అక్రమంగా నిల్వ ఉంచడం వంటి చర్యలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గంజాయికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేసి ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

ఎల్ నినో ప్రభావంపై అవగాహన సదస్సు

కోరుట్ల రూరల్,ప్రభాతవార్త :



కోరుట్ల మండలంలోని యూసుఫ్ నగర్ గ్రామసభలో ఎంపీడీవో వోదెల రామకృష్ణ ఎల్ నినో ప్రభావంతో సంభవించే వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని నీటి సంరక్షణ చర్యలను గ్రామస్థులు విస్తృతంగా చేపట్టాలని సూచించారు.ఎల్ నినో అవగాహన తెలంగాణ జలసిరి కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు, ప్రతి పొలానికి పంటకుంటలు, గ్రామ అవసరాలకు అనుగుణంగా ఊట కుంటలను ఏర్పాటు చేయడం ద్వారా వర్షపు నీటిని నిల్వ చేసి భూగర్భ జలాలను పెంపొందించవచ్చని వివరించారు. తాగునీరు, సాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రజలందరూ నీటి సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. జీపీడీపీ 2026-27 తుది బడ్జెట్, సంకల్ప్ థీమ్‌లకు బడ్జెట్ కేటాయింపులు, గ్రామాభివృద్ధి పనులు, ప్రజల అవసరాల ఆధారంగా రూపొందించిన ప్రణాళికలపై వివరించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాసవేణి రమేష్, పంచాయతీ కార్యదర్శి పృథ్వి,వార్డు సభ్యులు, వ్యవసాయ విస్తరణ అధికారి,ఐసిడీఎఫ్ సూపర్వైజర్ అలేఖ్య, అంగన్‌వాడీ సిబ్బంది, ఆశ కార్యకర్తలు,వోఓఏలు,మహిళా సంఘసభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

విక్రమ్ I యువ ఇంజనీర్లకు ఘనంగా సన్మానం

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

విక్రమ్ 1 ఆర్బిటాల్ వాహక ప్రయోగం లో కీలక పాత్ర వహించిన సిరిసిల్ల యువ తేజాలు అడుప సంతోష్ కుమార్, అడుప కిరణ్ ,బొమ్మదేని నాగరాజు లను జిల్లా గ్రంధాలయంలో శ్రీకృష్ణ దేవరాయ హై స్కూల్, కాకతీయ హై స్కూల్, వికాస్ డిగ్రీ కాలేజీ ఆధ్వర్యంలో సన్మానం ఘనంగా సన్మానించారు . ప్రపంచంలోనే మొదటి ప్రైవేట్ అంతరిక్ష సంస్థ స్కై రూట్ ఏరో స్పేస్ ప్రైవేట్ లిమిటెడ్ రూపొందించిన తొలి ఆర్బిటల్ ప్రయోగ వాహకం పంపడం ద్వారా చరిత్ర సృష్టించారని గుగ్గిళ్ల జగన్ గౌడ్ పేర్కొన్నారు . ఈ ముగ్గురిలో అడుప సంతోష్ కుమార్ శ్రీకృష్ణ దేవరాయ హై స్కూల్ విద్యార్థి కావడం సంతోష దాయకం అని గుగ్గిళ్ల జగన్ గౌడ్ తెలిపారు. సిరిసిల్ల ఖ్యాతిని దశ దిశలా వ్యాపింప జేశారని అన్నారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన కేపీఎస్ విద్యార్థులు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో జి అనియా అండర్ 10 జీ,రివాన్ అండర్ 8, 60 మీటర్ విభాగంలో అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏలేటి ముత్తయ్య రెడ్డి తెలిపారు. ఈ నెల 7, 8 తేదీ లలో హనుమకొండలోని జెఎన్ఎస్ స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలొ పాల్గొంటారని తెలిపారు, వీరిని కోరుట్ల పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ గుజ్జేటి వెంకటేష్,అధ్యాపక బృందం అభినందించారు.

విద్యార్థులతో గ్రామసభ నిర్వహించిన సర్పంచ్ నరేష్

ముస్తాబాద్ ప్రభాతవార్త:



ముస్తాబాద్ మండలం బంధనకల్ గ్రామ సర్పంచ్ చిగురు నరేష్ విద్యార్థులతో మంగళవారం గ్రామసభ నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ నరేష్ మాట్లాడుతూ ఇప్పటి నుండే విద్యార్థులు మంచి గోల్ ఎంచుకొని భవిష్యత్తులో మంచి ఉద్యోగాలు సాధించాలని అన్నారు.ప్రభుత్వ బడుల్లో చదివినవారే ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారని తెలిపారు.ఈ కార్యక్రమములో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజ్ కుమార్,ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పావని,కార్యదర్శి నవ్య,వార్డు సభ్యులు మారెడ్డి వెంకట్ రెడ్డి,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల వార్త



విద్యుత్ షాక్ తో ఆవు మృతి

మేడిపల్లి,ప్రభాతవార్త:



మండలంలోని వల్లంపెల్లి గ్రామానికి చెందిన లింగాల ప్రకాష్ అనే రైతుకు చెందిన ఆవు గడ్డి మేస్తూ ట్రాన్స్ ఫారం వైరు తగిలి విద్యుత్ షాక్ తో మృతి చెందింది. సుమారు 80వేల విలువ గల ఆవు చనిపోవడంతో రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. విద్యుత్ అధికారులు స్పందించి ట్రాన్స్ ఫారం చుట్టూ కంచె వెయ్యాలని, ప్రభుత్వం తగిన నష్ట పరిహారం రైతుకు చెల్లించాలని రైతులు గ్రామస్థులు కోరారు.

ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహణ

మేడిపల్లి/భీమారం, ప్రభాతవార్త:



ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మేడిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏసీడీపీవో రాజశ్రీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ రమా తల్లిపాల ప్రాముఖ్యతపై వివరించారు. జన్మించిన శిశువుకు మొదటి ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, ఏడో నెల నుంచి అనుబంధ ఆహారం ప్రారంభించి, రెండు సంవత్సరాల వరకు తల్లిపాలతో పాటు పోషకాహారం అందించాలని సూచించారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా భీమారం, మేడిపల్లి మండలాలలోని వెంకట్రావుపేట, వల్లంపల్లి, కల్వకోట, దమ్మన్నపేట, ఒడ్యాడ్, మాచాపూర్, రాగోజీపేట గ్రామాల అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఏసీడీపీవో రాజశ్రీ, మండల వైద్యాధికారి డాక్టర్ రమా, సూపర్‌వైజర్లు షైనీ మాథ్యూ, భాగ్యలక్ష్మి, సఖి పారా మెడికల్ అనురాధ, అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

మొక్కజొన్న పంట పరిశీలన

కోరుట్ల రూరల్,ప్రభాతవార్త:



కోరుట్ల మండలంలోని ఐలాపూర్ గ్రామంలో మొక్కజొన్న పంటను కరీంనగర్ పరిశోధన స్థానం నుండి డా.బి.రాంప్రసాద్, డా. ఇ. రజనీకాంత్ పరిశీలించారు.మొక్కజొన్నలో అక్కడక్కడా ఎండిపోవడం ఇది భూమిలో ఉండే శీలింద్రం వలన వస్తుందను, దీని నివారణకు గాను ప్రొపికొనోజోలు-వాలిడోమైసిన్ 2 ఎం ఎల్ లీటర్ నీటికీ కలిపి మొక్క మొదల్లు తడిచేలా వేర్లదగ్గర పిచికారి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఓ నాగమణి, ఏఈవో శ్రీహరి, రైతులు పాల్గొన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలు పోలీసులకు సహకరించాలి

అంతర్గాం, ప్రభాత వార్త:



శాంతి భద్రతల పరిరక్షణ లో ప్రజలు పోలీసులకు సహకరించాలని రామగుండం సి. ఐ. కృష్ణ కుమార్ అన్నారు. మంగళవారం సాయంత్రం రామగుండం కార్పొరేషన్ పరిధిలో ని 26వ డివిజన్ ఏరియా ఆక్బర్ నగర్ లో కార్డెన్ సెర్చ్ నిర్వహించి సి.ఐ. ఈ మేరకు మాట్లాడారు. ముందుగా ఇళ్లల్లో సోదాలు నిర్వహించి సరియైన ధ్రువ పత్రాలు లేని వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ప్రతి ఒక్కరూ ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు విధిగా హెల్మెట్ ధరించి ట్రాఫిక్ రూల్స్ పాటించాలని పేర్కొన్నారు. తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తన పట్ల ప్రతినిత్యం పర్యవేక్షణ కలిగి ఉండాలని అన్నారు. యువత గంజాయి లాంటి మాదక ద్రవ్యాలకు అలవాటు పడి విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యం ఏర్పరచుకొని మంచిగా చదివి తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకరావాలని కోరారు. సైబర్ నేరగాళ్ల పట్ల జాగ్రత్తగా ఉండాలని వాట్సాప్ లలో వచ్చే లింక్ లను ఓపెన్ చేయవద్దని సైబర్ మోసలకు గురైతే వెంటనే 1930 కు చేసి పోలీసుల సేవలు పొందాలని కోరారు. ఏదైనా సమస్య ఉంటే ప్రజలు పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేయాలని పోలీస్ లు ఉన్నది ప్రజల రక్షణ కోసమేనని స్పష్టం చేశారు.కార్యక్రమం లో రామగుండం, అంతర్గాం, బసంత్ నగర్ ఎస్. ఐ. లు గుండేటి సంధ్యా రాణి, బోయ వెంకట స్వామి, నూతి శ్రీధర్, ఏ ఎస్ ఐ రవీందర్, పోలీస్ సిబ్బంది సంపత్, నరేష్, నాగరాజు,అక్బర్ నగర్ వాసులు పాల్గొన్నారు..

పిఆర్‌టియు టిఎస్ మెంబర్షిప్ క్యాంపెనింగ్

చిగురుమామిడి, ప్రభాతవార్త:



చిగురుమామిడి మండలంలో 2026 సంవత్సరంకు సంబంధించిన మెంబర్షిప్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు దుబ్బాక బాల్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టడం జరిగింది .గౌరవ ఎంఎల్ సి శ్రీపాల్ రెడ్డి రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దామోదర్ రెడ్డి, భిక్షం గౌడ్ సహకారంతో సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు స్పెషల్ టెట్ నోటిఫికేషన్ ఇప్పించడం జరిగింది. అలాగే ఉపాధ్యాయులకు హెల్త్ కార్డ్స్ ఇప్పించుట కొరకు విధి విధానాలు రూపొందించి త్వరలో నూతన హెల్త్ కార్డ్స్ ఇప్పించడం జరుగుతుంది. సెప్టెంబర్ 1 పెన్షన్ విద్రోహ దినం హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద పెద్ద ఎత్తున చేపట్టడం జరుగుతుంది. అలాగే పెండింగ్ లో ఉన్న డి ఏ లు, పిఆర్సీ అమలుపరచుటకు సంఘం ఎల్లవేళలా కృషి చేస్తుందని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిగురు మామిడి మండల శాఖ అధ్యక్షులు ఇనుకొండ లింగారెడ్డి, ప్రధాన కార్యదర్శి మల్లీనాధ శాస్త్రి, రాష్ట్ర ఉపాధ్యక్షులు శంకర్, తిరుపతి నాయక్ జిల్లా బాధ్యులు రాజేశ్వర్ రెడ్డి, రామ్ కిరణ్ విశ్రాంత నాయకులు బోజనపల్లి సత్యనారాయణ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొని సభ్యత్వం ఇచ్చి సంఘాన్ని ప్రోత్సహించడం జరిగింది.

పిట్టల ఎల్లయ్యపల్లిలో పండ్ల మొక్కల పంపిణీ

ఓదెల,ప్రభాతవార్త: పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రతి ఇంటి వద్ద పచ్చదనాన్ని పెంపొందించే లక్ష్యంతో పిట్టల ఎల్లయ్యపల్లె గ్రామంలో "ఇంటింటికి పండ్ల చెట్లు" కార్యక్రమాన్ని మంగళవారం గ్రామ సర్పంచ్, సర్పంచుల పూర్ మండల అధ్యక్షులు పిట్టల రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పిట్టల రవికుమార్ గ్రామ ప్రజలకు పండ్ల మొక్కలను పంపిణీ చేశారు ప్రతి కుటుంబం కనీసం ఒక పండ్ల చెట్టును నాటి వాటిని సంరక్షించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి అమూల్య, వార్డు సభ్యులు బండి రాజ్‌కుమార్, కనుకుట్ల శ్రీనివాస్, కందుల అనిత, నీలా ఆదిదేవితో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు

ఓదెల, ప్రభాతవార్త: ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ఓదెల మండలంలోని వివిధ గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా "తల్లిపాలే శిశువుకు తొలి హక్కు.. తొలి టీకా" అనే సందేశాన్ని ప్రతి తల్లి గుర్తుంచుకోవాలని అంగన్వాడీ, వైద్య సిబ్బంది సూచించారు. ఈ సందర్భంగా కొలనూర్, నాంపానిపల్లి, గోపరపల్లి, హరిపురం, ఇందుర్తి గ్రామాల్లో గర్భిణులు, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టించడం ద్వారా రోగనిరోధక శక్తి పెరుగుతుందని, శిశువుకు తొలి ఆరు నెలల పాటు తల్లిపాలు మాత్రమే అందించాలని తెలిపారు.ఆగస్టు 1 నుంచి 7వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు సంబంధిత అధికారులు సిబ్బంది అలాగే ఇందుర్తి గ్రామ సర్పంచ్ లావణ్యభాస్కర్‌రెడ్డి, ఉప సర్పంచ్ సాయిచరణ్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, వీవోఏ రమాదేవి, ఏఎన్ఎం మాధవి, అంగన్వాడీ టీచర్లు బండి రమాదేవి, కర్ర సుమలతతో పాటు గర్భిణులు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణంపై నిబంధనలకు పాతర

-సీసీ మధ్యలో వదిలిన వంగిన విద్యుత్ స్థంభం

చిగురుమామిడి, ప్రభాతవార్త :



చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామం లో ఇటీవల పోస్తున్న సిమెంట్ రోడ్డు నిర్మాణం లో కనీస నిబంధనలు పాటించడం లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. పై చిత్రం లో చూడండి వంగిన విద్యుత్ స్థంభం అలానే ఉంచి సీసీ వేసి చేతులు దులుపుకున్నారు. సీసీ వేసి వారం గడిచినా ఇప్పటి వరకు వాటర్ క్యూరింగ్ కోసం ఎటువంటి చర్యలు తీసుకోకుండా గాలికి వదిలేస్తే నాణ్యత పాడై పోతుందని ఫలితంగా తక్కువ కాలం లోనే సీసీ పగుళ్లు వస్తాయని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. నాణ్యత, నిబంధనలు పరిశీలించవల్సిన తనిఖీ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరించడం పై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మధ్యలో విద్యుత్ స్థంభం ఉండటం, దాన్ని తరువాత తొలగిస్తే తిరిగి ఎంత నష్టం జరుగుతుందో సదరు కాంట్రాక్టర్ కు తెలియక పోవడం విడ్డురంగా ఉన్నదని సీసీ రోడ్డును చూసిన ప్రజలు అంటున్నారు.

మాదకద్రవ్య రహిత సమాజంలో భాగస్వాములు కావాలి

అడిషనల్ డీసీపీ వెంకటరమణ



కరీంనగర్ క్రైమ్, **ప్రభాతవార్త:** మాదకద్రవ్య రహిత సమాజంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అడిషనల్ డీసీపీ వెంకటరమణ పిలుపునిచ్చారు. మంగళవారం కరీంనగర్ త్రీటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బుట్టిరాజారాం కాలనీలో కార్డన్ అండ్ సెర్చ్ కార్యక్రమంతో పాటు కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (లా అండ్ ఆర్డర్) వెంకటరమణ, టౌన్ ఏసీపీ వెంకటస్వామి, ఇన్స్పెక్టర్లు తిరుమల్, సృజన్ రెడ్డి, పుల్లయ్య, సంజీవ్, రఫీఖ్ ఖాన్, డాగ్ స్క్వాడ్ బృందం, ఇతర పోలీసు అధికారులు , సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా కాలనీలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించగా, డాగ్ స్క్వాడ్ సహాయంతో అనుమానాస్పద ప్రాంతాలను పరిశీలించారు. తనిఖీల సందర్భంగా 61 ద్విచక్ర వాహనాలు మరియు 1 త్రిచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు.అనంతరం నిర్వహించిన కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంలో సుమారు 250 మంది స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలు, సైబర్ నేరాల నివారణ, మహిళల భద్రత (ఉమెన్ సేఫ్టీ వింగ్) ద్వారా అందిస్తున్న సేవలు, మహిళల రక్షణకు అందుబాటులో ఉన్న సహాయ వ్యవస్థలు, మాదకద్రవ్యాల దుష్పరిణామాలు, రాహ్‌వీర్ పథకం, కాలనీలలో సీసీ కెమెరాల ఏర్పాటు , వాటి నిర్వహణ వల్ల కలిగే ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.అదేవిధంగా, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలు పోలీసులకు సహకరించాలని, తమ పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు లేదా చట్టవిరుద్ధ కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.కార్యక్రమం ముగింపులో పోలీసు అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు స్థానిక ప్రజలందరూ కలిసి మాదకద్రవ్యాల వినియోగానికి దూరంగా ఉండాలని, మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు.

అంగన్వాడీలో తల్లి పాల వారోత్సవాలు

చిగురుమామిడి, ప్రభాత వార్త :



చిగురుమామిడి మండల కేంద్రం లో మంగళవారం రోజున ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆకవరం భవాని ప్రసాద్ హాజరై మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు తాగించాలని, ఆ పాలు బిడ్డకి మొదటి టీకా వంటిదని, అందులో రోగ నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని, ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే త్రాగించాలని, ఏ ఇతర పానీయాలు తాగించరాదు అని అన్నారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రిసిల్లా హాజరై ప్రభుత్వ హాస్పిటల్ లో అన్ని రకాలైన సౌకర్యాలు ప్రసావాల కోసం అందుబాటులో ఉన్నాయని, ఇంటిదగ్గర డెలివరీలు సురక్షితం కాదని, పిల్లలకి టీకాలు సరైయినా సమయంలో వేయించాలి అని కోరారు. సీడీపీఓ శ్రీలత హాజరై మాట్లాడుతూ శిశువు పుట్టిన వెంటనే వచ్చే పాలను ముర్రు పాలు అంటారు. అందులో రోగనిరోధక శక్తి ఎక్కువగా ఉంటుంది. ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే త్రాగించాలి. ఆరు నెలల తర్వాత అనుబంధ పోషకాహారం మొదలైన పదార్థాలు పెట్టాలన్నారు. అనంతరం అన్నప్రాసన కార్యక్రమం జరుపనైనది. 6 నుంచి మూడు సంవత్సరాల పిల్లలకి బాలామృతం, కోడిగుడ్లు టేక్ హోమ్ రేషన్ ఇవ్వనైనది. 0 నుంచి 5 సంవత్సరాల పిల్లల బరువులు తూచనైనది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సుల్తానా, ఏఎన్ఎం లక్ష్మి, సెకండ్ ఏఎన్ఎమ్ రజిత, అంగన్వాడి టీచర్లు ధనలక్ష్మి, అనురాధ, సంపూర్ణ, ఇందిరా ఆశలు, గర్భవతులు బాలింతలు తల్లులు పాల్గొన్నారు.

శాశ్వత రేషన్ డీలర్ నియామకంపై హర్షం

చిగురుమామిడి, ప్రభాత వార్త:



గత ఎన్నో సంవత్సరాలుగా కొనసాగుతున్న ఇన్‌చార్జి డీలర్ వ్యవస్థకు తెరపడగా చిగురుమామిడి మండలం ఉల్లంపల్లి గ్రామానికి చెందిన ఇట్టబోయిన సంధ్య ను ప్రభుత్వం నోటిఫికేషన్ ద్వారా నూతన రేషన్ డీలర్‌గా నియమించింది. ఈ సందర్భంగా మంగళవారం రోజున వారు బాధ్యతలు స్వీకరించిన కార్యక్రమం గ్రామ సర్పంచ్ అలువాల శంకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హుస్నాబాద్ ఏఎంసీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, సర్పంచ్‌ఆ ఫోరం అధ్యక్షులు మార్క రాజు, ఆర్ ఐ నాగరాజు, వార్డు సభ్యులు మధు, పంచాయతీ కార్యదర్శి జ్యోతి, సీఏ శ్రీలత, శారద, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు శివకుమార్, మల్లేశం, నర్సయ్య, మహేందర్, ఇతర ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, మహిళలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన డీలర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ ఏఎంసీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజలకు పారదర్శకంగా, నాణ్యమైన సేవలు అందించాలని నూతన డీలర్‌కు సూచించారు. గ్రామ ప్రజలందరికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అందించేందుకు కృషి చేయాలని ఆకాంక్షించారు.గ్రామానికి చెందిన మహిళకు డీలర్ బాధ్యతలు దక్కడం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, ఆమె ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కోరారు. తమ గ్రామానికి శాశ్వత రేషన్ డీలర్ ప్రభుత్వం నియమించడం పట్ల అధికారులకు, ప్రజా ప్రతినిధులకు గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

వరద వెళ్లి మిడ్ మానేరు ప్రభుత్వ భూముల ఆక్రమణ

పట్టించుకోని రెవెన్యూ అధికారులు

బోయిన్ పల్లి,(ప్రభాత వార్త) బోయిన్ పల్లి మండలంలోని వరద వెళ్లి గ్రామంలో ప్రభుత్వ మిడ్ మానేరు భూములను యదేచ్ఛగా ఆక్రమణ చేస్తున్న రెవెన్యూ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని పలువురు గ్రామస్తులు ఆ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముప్పు గ్రామాల పరిహారం గతంలో ప్రభుత్వం నుండి పొందినప్పటికీ మళ్లీ దానిపై పెద్ద ఎత్తున మట్టి డంప్ చేసి వరదలు వేరే వైపు మళ్ళిస్తూ ఆ భూములలో అక్రమంగా చదును చేసి వ్యవసాయ పంటలు సాగు చేస్తున్నారు గతంలో పలువురు గ్రామస్తులు రెవెన్యూ అధికారుల దృష్టి కి తీసుకు వెళ్లినప్పటికీ నామ మాత్రపు సర్వే నిర్వహించి వదిలేసారని పలువురు ఆరోపించారు. తక్షణమే మండల రెవెన్యూ అధికారులు ప్రభుత్వ భూముల ఆక్రమణలకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

మల్లాపూర్‌లో కలెక్టర్ సుడిగాలి పర్యటన

- ఆసుపత్రి, అభివృద్ధి పనుల తనిఖీ

మల్లాపూర్ ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మంగళవారం మల్లాపూర్ మండలంలో విస్తృతంగా పర్యటించి, ప్రభుత్వ ఆసుపత్రితో పాటు పలు అభివృద్ధి పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన కలెక్టర్, వైద్య రికార్డులను పరిశీలించి రోగులకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. పేదలకు నాణ్యమైన వైద్యం అందించడంలో నిరక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అనంతరం పాత ధామ్‌రాజ్‌పల్లిలో నిర్మాణంలో ఉన్న నూతన గ్రామ పంచాయతీ భవన పనులను పరిశీలించి, నాణ్యతా ప్రమాణాలతో గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. మరోవైపు వాల్గొండ గ్రామంలోని ఆర్ అండ్ బి రోడ్డు నుండి శ్రీ త్రికూట రామలింగేశ్వర స్వామి ఆలయం మీదుగా గోదావరి నది వరకు రూ. 3 కోట్ల వ్యయంతో నిర్మించనున్న రహదారి, పుష్కర ఘాట్ల పనులకు కలెక్టర్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. రానున్న పుష్కరాల వేళ భక్తులకు, స్థానిక రైతులకు రాకపోకలు సులువయ్యేలా తక్షణమే ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో మోలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ పర్యటనలో ఆర్డీవో నరసింహ రావు, తహసీల్దార్ రాంచందర్, ఎంపీడీవో శ్రీకాంత్ తదితర అధికారులు పాల్గొన్నారు.

టీఆర్ఎస్‌లో చేరిన మైనారిటీ నాయకుడు ఎం.ఎ. మజీద్

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త: తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్)లో



పట్టణాలు, మండలాలు, గ్రామీణ ప్రాంతాల్లో చేరికలు జోరుగా కొనసాగుతున్నాయని పార్టీ నాయకులు తెలిపారు. ఈ క్రమంలో మంగళవారం మెట్‌పల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ రఘు ఆధ్వర్యంలో పలువురు నాయకులు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కోరుట్ల పట్టణానికి చెందిన మైనారిటీ నాయకుడు ఎం.ఎ. మజీద్ తెలంగాణ రక్షణ సేనలో చేరారు. డాక్టర్ రఘు ఆయనకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా డాక్టర్ రఘు మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పార్టీ పనిచేస్తోందని, అన్ని వర్గాల ప్రజలు తెలంగాణ రక్షణ సేన వైపు ఆకర్షితులవుతున్నారని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే పార్టీ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అజార్ భాయ్, సుఖేందర్ గౌడ్, లింగాపెల్లి సంజీవ్, రాజన్న, ముఖిమ్, తోట శ్రీనివాస్, గంగాధర్, వెంకటేష్, ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

మొగిలిపేట రైస్ మిల్‌పై ఎన్ఫోర్స్మెంట్ దాడులు

మల్లాపూర్ ప్రభాతవార్త: మొగిలిపేట గ్రామంలోని ఏ ఆర్ ఎస్ రైస్ మిల్



పై రాష్ట్ర ఎన్ఫోర్స్మెంట్ విజిలెన్స్ అధికారులు మూకుమ్మడిగా మంగళవారం దాడులు నిర్వహించారు. కాగా ఈ దాడులు ఉదయం సుమారు 11 గంటల నుండి మూడు గంటల వరకు నాలుగు గంటల వరకు కొనసాగాయి. అధికారులు సివిల్ సప్లై ద్వారా రైస్ మిల్లులకు చేరిన ధాన్యంపై క్షుణ్ణంగా గోదాములను తనిఖీ చేసి వివరాలను సేకరించారు. పూర్తి వివరాలు సివిల్ సప్లై అధికారులు తెలపాల్సి ఉంది.

సరస్వతీ పుత్రులకు లక్ష్మీ కటాక్షం

మల్లాపూర్ ప్రభాతవార్త: మల్లాపూర్ మండలం చిట్టాపూర్ గ్రామానికి



చెందిన ఆ ముగ్గురు సోదరులు నేటి యువతరానికి ఆదర్శంగా నిలుస్తూ చిట్టాపూర్ గ్రామంలోని నూతన చరిత్రను లిఖించారు. వివరాల్లోకి వెళితే సామాన్య కుటుంబం నుండి సర్కారు కొలువులకు చేరిన వారి చరిత్ర అందరికీ స్ఫూర్తిదాయకం చిట్టాపూర్ గ్రామంలో గణపతి హనుమంత రాజు భూలక్ష్మి దంపతులకు ముగ్గురు కుమారులు విష్ణువర్ధన్ రాజు నాగార్జున రాజు నరేందర్ రాజు తండ్రి హనుమంత రాజు ఆర్ఎంపి వైద్యునిగా సేవ చేసి అనారోగ్యంతో మరణించారు అమ్మ భూలక్ష్మి మాత్రం ఇంటి వద్ద బీడీ కార్మికురాలుగా పనిచేస్తూ కుటుంబాన్ని కష్టపడి పోషించింది. పిల్లలను మంచి చదువులు చదివించి విద్యావంతులుగా తీర్చిదిద్ది ప్రయోజకులను చేసింది .ఆ మాతృమూర్తి పడిన కష్టం వృధాగా పోలేదు నిజంగా ఆమె ధన్యజీవి పెద్ద కుమారుడు విష్ణువర్ధన్ రాజు ఐటిఐ పూర్తి చేసుకొని విద్యుత్ శాఖలో సబ్ స్టేషన్ ఆపరేటర్ గా ఉద్యోగం సాధించాడు. కుటుంబానికి అండగా నిలబడ్డాడు వెన్నీళ్లకు చన్నీళ్లు తోడు అన్నట్టుగా నాన్న మరణించిన కుటుంబ భారాన్ని తన భుజస్కంధాలపై వేసుకుని తమ్ముళ్లు ఇద్దరినీ కష్టపడి చదివించాడు రెండో కుమారుడు నాగార్జున రాజు అన్నయ్యను ఆదర్శంగా తీసుకొని ఐటిఐ పూర్తి చేసి విద్యుత్ శాఖ లోనే ఉద్యోగం పొందాడు. కుటుంబ బాధ్యతల్లో పాలుపంచుకున్నాడు చిన్న తమ్ముడు నరేందర్ రాజు ఇద్దరు అన్నల్లాగే తాను కూడా ప్రభుత్వ ఉద్యోగం సాధించాలని సంకల్పంతో డిగ్రీ పీజీ తో పాటు బిఎడ్ శిక్షణ పూర్తి చేసుకుని డీఎస్సీలో స్కూల్ అసిస్టెంట్ ఉద్యోగం సాధించాడు. జిల్లా స్థాయిలోనే రెండవ ర్యాంకు సాధించాడు నేటి యువతరానికి ఆదర్శంగా నిలిచాడు కుటుంబ పెద్ద మరణించినప్పటికీ మొక్కవోని ధైర్యంతో ముగ్గురు సోదరులు కష్టపడి చదివి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం అందరికీ ఆదర్శంగా నిలుస్తోంది ముగ్గురు సోదరులు ఉద్యోగాలు సంపాదించి ఎవరికీ వారు స్థిరపడి ఉమ్మడి కుటుంబం గానే ఉంటూ అందరికి ఆదర్శంగా నిలుస్తున్నారు. అమ్మ పడిన కష్టాన్ని చూసి మేము బాగా చదువుకుని ఉద్యోగాలు సాధించి అమ్మరుణం తీర్చుకోవాలని పట్టుదలతో ఉద్యోగాలు సాధించామని ముగ్గురు సోదరులు పేర్కొన్నారు.

చిట్టాపూర్ ప్రభుత్వ పాఠశాలలో ఆషాడ బోనాలు గోరింటాకు వేడుకలు

మల్లాపూర్ ప్రభాతవార్త:

మల్లాపూర్ మండలంలోని చిట్టాపూర్ గ్రామంలోనిలోని ప్రభుత్వ పాఠశాలలో మంగళవారంవారం ఆషాడ మాసం సందర్భంగా బోనాలు గోరింటాకు వేడుకలను నిర్వహించారు. విద్యార్థులు సాంప్రదాయ వేషాధారణలో ఉత్సాహంగా పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా బోనాల పండుగ ప్రాముఖ్యతను ఉపాధ్యాయులు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు :మిల్కిర్ రెడ్డి, ఉపాధ్యాయులు : తీ.వెంకటరమణ, రీ.భూమేశ్వర్, ముజబీర్ తదితరులు పాల్గొన్నారు.



మీచ్చమ్మ చారిటబుల్ ట్రస్ట్ తనిఖీ

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



ఇబ్రహీంపట్నం మండలం అమ్మకపేట గ్రామంలోని మీచ్చమ్మ చారిటబుల్ ట్రస్ట్‌ను ఏసీఎల్బీ (లోకల్ బాడీ) సభ్యులు రాజ్ గౌడ్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ట్రస్ట్‌లో నివసిస్తున్న చిన్నారులకు కల్పిస్తున్న వసతి, సౌకర్యాలపై నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ట్రస్ట్ పరిసరాలను పరిశీలించి, ట్రస్ట్ నిర్వహణ, సేవా కార్యక్రమాలు ఇతర వివరాలను తెలుసుకుని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సీహెచ్ గణేష్, ఎంపీఓ రామకృష్ణ రాజు, గ్రామ సర్పంచ్ కాశిరెడ్డి భాస్కర్, ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ జె.ఎన్. వెంకట్ సునీత తో పాటు పలువురు పాల్గొన్నారు.

మెట్‌పల్లి వార్త

ఉద్దేశపూర్వకంగానే తప్పుడు ఆరోపణలు చేస్తున్నారూ

మల్లాపూర్ ప్రభాతవార్త:



రేగుంట గ్రామ సర్పంచ్ గా తాను ఎన్నికైనప్పటినుండి గ్రామస్తుల సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నానని, కానీ తన పాలకవర్గంలోని ఉపసర్పంచ్ జీర్ణించుకోలేక తనపై తప్పుడు ఆరోపణలు చేస్తూ అవమాన పరుస్తున్నారని రేగుంట గ్రామ సర్పంచ్ తీట్ల లహరి రాజేష్ ఆరోపించారు. రేగుంట గ్రామ అభివృద్ధిలో భాగంగా ప్లెక్సీలు ప్రకటన ఓర్డింగులు ఏర్పాటు చేస్తే గ్రామపంచాయతీకి రుసుము చెల్లించాలని పాలకవర్గం తీర్మానం చేసినప్పటికీ, ఉప సర్పంచ్ సంతకం చేసి తిరిగి మరల నిబంధనలను ఉల్లంఘిస్తూ దళిత సర్పంచ్ అయిన తనపై తమ బంధువుల సహకారంతో గొడవలు చేస్తూ దాడులకు తెగబడుతున్నారని, గ్రామాభివృద్ధికి సహకరించకుండా గొడవలకు దిగుతున్న వారిపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో శ్రీకాంత్ కు మంగళవారం వినతి పత్రాన్ని అందజేశారు. వీరి వెంట వార్డు సభ్యులు లక్ష్మి, పుష్ప నర్సు, లక్ష్మి,రాజన్న ఎండి భాష నరేష్ తదితరులు ఉన్నారు.

రైతులు డ్రోన్ స్పెయర్ ను సద్వినియోగం చేసుకోవాలి

మల్లాపూర్ ప్రభాతవార్త:



మల్లాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో డ్రోన్స్ స్ప్రేయర్ ను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు రైతులు సద్వినియోగం చేసుకోవాలని సంఘ అధ్యక్షుడు వేంపేట నర్సారెడ్డి అన్నారు. ఈ మేరకు మంగళవారం నూతన డ్రోన్ స్పెయర్ సర్వీసును పాలకవర్గ సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంఘ కార్యదర్శి పాదం భూమేష్, డైరెక్టర్లు లక్ష్మారెడ్డి నారాయణ కొండయ్య రైతులు సిబ్బంది పాల్గొన్నారు.

ఫీజుల బకాయిలు విడుదల చేయాలి

- బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు రమేష్ యాదవ్

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:

పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీజేవైఎం మెట్‌పల్లి పట్టణ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం "ఫీజుల బకాయి - బీజేపీ లడాయి" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు గోపినవేణి రమేష్ యాదవ్ మాట్లాడుతూ రూ.15 వేల కోట్లకు పైగా ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు పెండింగ్‌లో ఉండటంతో లక్షలాది మంది విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే బకాయిలను విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పీసు రాజేందర్ రెడ్డి, భీమనాతి విజయ్ కుమార్, గుండవేని శేఖర్, కలిగోట శ్రీకాంత్, శంభోజి వివేక్, కనికరం ప్రవీణ్, ఆరేటి పవన్ కుమార్, లోకిని గణేష్, అంగిడి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

నాగుల మల్లయ్య ఆశయాలు స్ఫూర్తిదాయకం

రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

సిరిసిల్ల టౌన్,ప్రభాతవార్త:



సమాజంలోని ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ వర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతం పోరాడిన నాగుల మల్లయ్య ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిగా నిలుస్తాయని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.నాగుల మల్లయ్య జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని ఇటీవల విశాఖపట్నంలో రాకెట్ సాంకేతిక రంగంలో సేవలందిస్తున్న యువ శాస్త్రవేత్తలు, యువ ఇంజనీర్లు సంతోష్ కుమార్, కిరణ్, నాగరాజులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా నుంచి యువత దేశ అభివృద్ధిలో భాగస్వాములై విక్రమ్-1 వంటి అంతరిక్ష ప్రాజెక్టుల్లో కీలక పాత్ర పోషించడం గర్వకారణమని కొనియాడారు. నాగుల మల్లయ్య బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీల హక్కుల కోసం పోరాడిన నాయకుడని వారి ఆశయాలను కొనసాగిస్తూ సామాజిక న్యాయం, సమాన అవకాశాల కోసం ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.యువత ఇలాంటి మహనీయులను ఆదర్శంగా తీసుకుని ఉన్నత విద్యను అభ్యసించి దేశ సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు. ప్రపంచం నేడు గ్లోబల్ విలేజ్‌గా మారిందని, అంతరిక్ష సాంకేతికత దేశాభివృద్ధికి కీలకమైందని పేర్కొన్న మంత్రి, జిల్లాకు చెందిన యువ ఇంజనీర్లు రాకెట్ నిర్మాణంలో భాగస్వాములు కావడం జిల్లాకు గర్వకారణమన్నారు. ఇలాంటి ప్రతిభావంతులను సన్మానించడం ద్వారా మరెందరో యువతకు స్ఫూర్తి కలుగుతుందని చెప్పారు.పేదల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి వారికిఅవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు . రుద్రంగిలో రూ.42 కోట్లతో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ నిర్మాణ పనులను ప్రారంభించడం కూడా గ్రామీణ యువతకు ఆధునిక సాంకేతిక విద్య అందించాలనే ప్రభుత్వ సంకల్పానికి నిదర్శనమని అన్నారు.సమాజంలోని బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయమని, నాగుల మల్లయ్య వంటి మహనీయుల ఆశయాలకు అనుగుణంగా సామాజిక న్యాయం సాధించే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని విప్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్య నారాయణ, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సూరదేవరాజు , మాజీ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, బొప్ప దేవయ్య, జగన్ గౌడ్ , సలీం కౌన్సిలర్లు ఆడపు చంద్రకళ , వెంగల లీల తదితరులు పాల్గొన్నారు.

డెలివరీ అయిన గంటలో తల్లి వద్దకు బిడ్డను చేర్చాలి

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త:



తల్లి పాలలోనే బిడ్డకు కావలసిన అన్ని పోషకాలు ఉంటాయని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. ప్రపంచ తల్లి పాల వారోత్సవాలను ఆగస్టు 01 నుంచి 07 వ తేదీ వరకు కొనసాగుతుండగా,రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని గవర్నమెంట్ జనరల్ ఆస్పత్రిలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మంగళవారం బాలింతలకు నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై ప్రారంభించారు.పలువురు బాలింతలకు జిల్లా కలెక్టర్ పండ్లను పంపిణీ చేశారు.తల్లి పాల వారోత్సవాల సందర్భంగా రూపొందించిన పోస్టర్లను ఆవిష్కరించారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ బిడ్డ పుట్టిన తర్వాత తల్లి వద్దకు చేర్చాలని తెలిపారు. తల్లి పాలు ఇవ్వడంతో బాలింతకు అలాగే బిడ్డ ఆరోగ్యానికి మేలు చేస్తుందని వివరించారు. డెలివరీ అయిన మొదటి గంటలోనే బిడ్డకు పాలు ఇవ్వాలని సూచించారు. మొదటి ఆరు నెలలు బిడ్డకు తల్లి పాలే ఇవ్వాలని స్పష్టం చేశారు. పాలు పిల్లల ఎదుగుదల, బరువు పెరిగేందుకు ఉపయోగప డుతాయని తెలిపారు. దీంతో బాలింతలు కొన్ని రకాల క్యాన్సర్ల నుంచి రక్షణ పొందవచ్చని పేర్కొన్నారు. వైద్యుల సూచన మేరకు బాలింతలు ఆహారం తీసుకోవాలని తెలిపారు. బాలింతలు పోషకాహారం, డ్రై ఫ్రూట్, తినాలని సూచించారు. తల్లిపాల వారోత్సవాలు జిల్లావ్యాప్తంగా అన్ని కేంద్రాల్లో కార్యక్రమాలు ప్రణాళిక ప్రకారం నిర్వహించాలని సూచించారు. ఆశ వర్కర్లు తమ పరిధిలోని బాలింతలను కలిసి.. ఆరోగ్య సంరక్షణ, పోషకాహారం, పాలు ఇవ్వడం మందులు క్రమం తప్పకుండా తీసుకోవడంపై అవగాహన కల్పిస్తూ.. అందుబాటులో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి ఏంజెలా ఆల్ఫ్రెడ్, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రవీణ్ కుమార్, తహసీల్దార్ మహేష్ కుమార్, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, వార్డు కౌన్సిలర్ నీరజ, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎగువ మానేరు సందర్శన

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండలం నర్మా ల ఎగువ మానేరు ప్రాజెక్టును ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత మంగళవారం సందర్శించారు. ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు పల్వంచ, కూడలి వాగులు ఉప్పొంగి ప్రవహించి తద్వారా మానేరుకు వస్తున్న వరద నీటిని పరిశీలించారు. డిప్యూటీ కలెక్టర్ వెంట తహసిల్దార్ మారుతి రెడ్డి, ఈఈ ప్రశాంత్, డిఈ నర్సింగ్, ఏ ఈ శ్రీకాంత్ పాల్గొన్నారు.ఎగువన కురుస్తున్న భారీ వర్షాలతో గంభీరావుపేట మండలంలోని మానేరు పరివాహక రైతులు అప్రమత్తంగా ఉండాలని తహసిల్దార్ మారుతీ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. పల్వంచ వాగు ద్వారా భారీ వరద నీరు మానేరు ప్రాజెక్టులోకి వచ్చి చేరుతుందని, వర్షాలు ఇలాగే కురిస్తే ఏ క్షణానైనా మానేరు ప్రాజెక్టు పొంగి పొర్లే అవకాశాలు ఉన్నాయని రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాత్రి వేళలో పొలాల వద్దకు వెళ్ళవద్దని చీకటికి ముందే రైతులు ఇండ్లకు చేరుకోవాలన్నారు. రెవెన్యూ సిబ్బంది అందుబాటులో ఉండి అప్రమత్తంగా ఉండాలని కోరారు.

మున్సిపల్ కార్యాలయం ను ఆకస్మిక తనిఖీ చేసిన మున్సిపల్ చైర్ పర్సన్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :



మున్సిపల్ కార్యాలయాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ అధికారులు, సిబ్బంది యొక్క హాజరు నమోదు సమయాలను పరిశీలించి ప్రభుత్వం నిర్ణయించిన సమయానుసారం విధులకు హాజరు కానీ ఉద్యోగులు ముందస్తు సమాచారం లేకుండ విధులకు గైహాజరు అయిన ఉద్యోగులు ఎవరున్నా వారిపైన శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ని ఆదేశించారు.ప్రజలకు పారదర్శక సేవలు అందించడంలో భాగంగా మున్సిపల్ ఉద్యోగులు కచ్చితంగా సమయానుసారం కార్యాలయానికి వచ్చి తమ విధులను నిర్వర్తించాలని ఉద్యోగులు ఎవరైనా వారి విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన అనవసరంగా ప్రజల పట్ల దురుసుగా ప్రవర్తించిన వారిపై ఖచ్చితంగా శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.

సిరిసిల్ల వార్త

తల్లిపాలు బిడ్డకు సంపూర్ణ పౌష్టికాహారం

ఇల్లంతకుంట,ప్రభాతవార్త:



పుట్టిన బిడ్డకు తల్లిపాలతోనే సంపూర్ణ పౌష్టికాహారం లభిస్తుందని సర్పంచ్ లు మామిడి రాజు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి,రదం లక్ష్మి అన్నారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రముతో పాటు ముస్కానిపేట, గొల్లపల్లి గ్రామాలలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు.వారు మాట్లాడుతూ ముర్రు పాలు పుట్టిన బిడ్డకు ఎంతో బలమన్నారు. బిడ్డ పుట్టిన గంటలోపు ముర్రుపాలు పట్టిస్తే పిల్లలు ఎంతో ఆరోగ్యంగా ఉంటారని సూచించారు. అంగన్వాడి కేంద్రాలలో ఇచ్చే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తల్లిపాలు ఇవ్వకపోతే కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు. అనంతరం చిన్నారులకు అన్న ప్రాసన కార్యక్రమం చేశారు.ఈ కార్యక్రమంలో వైద్యులు జీవనజ్యోతి,అంగన్వాడీ టీచర్లు,ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, గ్రామ కార్యదర్శులు,ఆయాలు ఏఎన్ఎంలు,ఆశా వర్కర్లు, తల్లులు పాల్గొన్నారు

తల్లిపాలు బిడ్డకు సంపూర్ణ పౌష్టికాహారం

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి మండలం నేరెళ్ల గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు.వారోత్సవాల్లో భాగంగా గర్భిణీలు, బాలింతలకు తల్లిపాల యొక్క ప్రాముఖ్యతను వివరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ తల్లిపాలలోనే పూర్తిస్థాయి పోషకాలు ఉంటాయని అన్నారు. తల్లిపాలే బిడ్డ ఆరోగ్యానికి మేలు చేస్తాయని పేర్కొన్నారు.క్రమం తప్పకుండా పిల్లలకు పాలు ఇవ్వాలని అన్నారు.గర్భిణీలు,బాలింతలు మంచి నాణ్యమైన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. గ్రామస్తులందరూ అంగన్వాడి సేవలను వినియోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పొన్నం లక్ష్మణ్ గౌడ్,ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్,ఎక్స్ టెన్షన్ అధికారి వనిత,అంగన్వాడీ టీచర్ పద్మ, సూపర్వైజర్ రామ్ భాయి,ఆశ వర్కర్, ఏఎన్ఎం,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఫీజు బకాయలు విడుదల చేయాలి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:



రాష్ట్రంలో ఇప్పటికే పేరుకుపోయిన 11వేల కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలనీ ఎ బి వి పి రాష్ట్ర నాయకులు వంశీ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల ప్రవేట్ డిగ్రీ కళాశాలలో చదువుతున్న పేద, మధ్యతరగతి విద్యార్థులు డిగ్రీ విద్యకు దూరమవుతున్నారు. ముఖ్యంగా బాలికలు ఉన్నత చదువుకు దూరం కావడం సరైనది కాదన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామన్నారు.మూతపడ్డ డిగ్రీ కళాశాల లను తెరిపించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. పేద,మధ్యతరగతి విద్యార్థులకు డిగ్రీ విద్యను అందించాల్సిన హామీని ప్రభుత్వం నిలబెట్టుకోవాలని కోరారు. ప్రభుత్వం విద్యకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని వంశీ డిమాండ్ చేశారు.

భారీ వర్షాలతో ఇల్లు కోల్పోయిన కుటుంబానికి ఎమ్మెల్యే భరోసా

-I.20 లక్షల నష్టపరిహారం, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని హామీ

సారంగాపూర్, ప్రభాత వార్త:



సారంగాపూర్ మండలం పెంబట్ల గ్రామానికి చెందిన పస్తం పరమేష్, స్వప్న (అక్క-తమ్ముడు) వారి ఇల్లు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కూలిపోవడంతో,మంగళవారం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఇంటిని పరిశీలించారు. ప్రభుత్వం తరఫున ప్రకృతి వైపరీత్యాల కింద రూ.1,20,000 నష్టపరిహారం మంజూరు చేయించడంతో పాటు ఇందిరమ్మ ఇల్లు కూడా మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రకృతి వైపరీత్యాల వల్ల ఇళ్లు కోల్పోయిన వారికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు.ఇళ్ల కేటాయింపులో అధికారులు, గ్రామ నాయకులు నిజమైన అర్హులకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. లి3 జాబితాలో ఉన్న వారికి ప్రాధాన్యం ఇవ్వకుండా, గుడిసెల్లో నివసిస్తున్న వారు, ఇళ్లు పూర్తిగా కూలిపోయిన వారికి ముందుగా అవకాశం కల్పించాలని అన్నారు. అలాగే గోడలు నిర్మించి రేకులతో నివసిస్తున్న అర్హులకు స్లాబ్ నిర్మాణం కోసం రూ.2 లక్షల వరకు ఆర్థిక సహాయం అందిస్తామని తెలిపారు.మాజీ ముఖ్యమంత్రి చెన్నారెడ్డి హయాం తర్వాత మళ్లీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలవుతోందని పేర్కొన్నారు. తొలి దశలో 3,500 ఇళ్లు, రెండో దశలో 2,000 ఇళ్లు మంజూరు చేస్తున్నట్లు వెల్లడించారు. జగిత్యాల పట్టణంలో 4,500 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు మంజూరు కావడంతో జిల్లా ప్రజలకు అత్యధికంగా గృహాలు అందే అవకాశం ఏర్పడిందని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వహీదో ద్దిన్ , ఎంపీడీవో నీరజ, ఎంపీఓ సలీం, సర్పంచ్ రాధారాజు, ఉపసర్పంచ్ ప్రభాకర్, ప్యాక్స్ చైర్మన్ మల్లారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మనోహర్ రెడ్డి, నాయకులు రాజేందర్ రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు సొల్లు సురేందర్, సర్పంచులు అరుణ శేఖర్, శేఖర్, రుషేంద్ర శంకర్ రెడ్డి, జ్యోతి శ్రీనివాస్, మహేష్, మాజీ సర్పంచ్ శేఖర్ గౌడ్, యువ నాయకులు నాంపల్లి, మైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మండల స్థాయి సమావేశానికి ప్రతిపక్ష నాయకులను విస్మరించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల రూరల్ మండల స్థాయిలో మంగళవారం నిర్వహించిన అధికారిక సమావేశంలో ప్రతిపక్ష నాయకులను విస్మరించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి పూర్తిగా విరుద్ధమని జగిత్యాల సహకార సంఘ చైర్మన్ పత్తిరెడ్డి మహిపాల్ రెడ్డి,కల్లెడ సహకార సంఘ చైర్మన్ సందీప్ రావులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యక్రమానికి కేవలం అధికార పార్టీ నాయకులను మాత్రమే ఆహ్వానించి,ప్రతిపక్ష పార్టీ ప్రజాప్రతినిధులైన తమకు కనీస సమాచారం ఇవ్వకపోవడం తీవ్ర విచారకరమని పేర్కొన్నారు.ప్రభుత్వ అధికారులు రాజకీయాలకు అతీతంగా వ్యవహరించాలని, ప్రజాస్వామ్యంలో అన్ని రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులను సమానంగా గౌరవిస్తూ అధికారిక కార్యక్రమాలకు ఆహ్వానించాల్సిన బాధ్యత వారిపై ఉందన్నారు. ఇలాంటి అధికారిక సమావేశాల్లో రాజకీయ వివక్షకు తావివ్వడం ప్రజాస్వామ్య విలువలను కాలరాయడమేనని స్పష్టం చేశారు.ఈ ఘటనపై సంబంధిత అధికారులు వెంటనే వివరణ ఇవ్వాలని, భవిష్యత్తులో నిర్వహించే ప్రతి అధికారిక సమావేశానికి పార్టీలతీతంగా ప్రజాప్రతినిధులందరికీ సమాచారం అందించాలని డిమాండ్ చేశారు.అధికారులు తమ వైఖరి మార్చుకోని పక్షంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం జిల్లా కలెక్టర్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేస్తూ మెమోరాండం సమర్పిస్తామని వారు తెలిపారు.

పార్లమెంట్ ముందు నిరసనలు హిందూ ధర్మాన్ని అవమానించడమే

బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నలువాల తిరుపతి

జగిత్యాల టౌన్, ప్రభాత వార్త



అయోధ్య శ్రీరామ మందిరంలో విరాళాల వ్యవహారాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం ప్రతిపక్షాలు వక్రీకరిస్తూ పార్లమెంట్ లోపల, వెలుపల నిరసనలు చేపట్టడం కోట్లాది మంది హిందువుల మనోభావాలను దెబ్బతీసే చర్య అని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నలువాల తిరుపతి, జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యం విమర్శించారు.జగిత్యాల జిల్లా పార్టీ కార్యాలయంలో మంగళవారం సమావేశం నిర్వహించి ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రామమందిర విరాళాల్లో అవినీతి జరిగిందంటూ ఇండియా కూటమి చేస్తున్న ఆరోపణలు పూర్తిగా రాజకీయ ప్రేరేపితమైనవేనని అన్నారు. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఇప్పటికే ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)ను ఏర్పాటు చేసి పారదర్శకంగా విచారణ చేపట్టిందని, శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్టు ప్రతినిధులు కూడా నైతిక బాధ్యతతో రాజీనామా చేశారని గుర్తు చేశారు.విచారణ పూర్తికాకముందే అసత్య ప్రచారంతో భక్తులను తప్పుదోవ పట్టించడం సరికాదని, హిందూ విశ్వాసాలను రాజకీయాలకు వాడుకోవద్దని ప్రతిపక్షాలకు హితవు పలికారు. రామమందిరంపై అనవసర ఆరోపణలు చేసి ప్రజల్లో అపోహలు సృష్టించడం మానుకోవాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా కార్యాలయ కార్యదర్శి జంబర్తి దివాకర్, మాజీ ప్రధాన కార్యదర్శి రాగిళ్ల సత్యనారాయణ, ఇట్నేని రమేశ్, గర్వందుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా సమాఖ్య ద్వారా మహిళా సంఘాల పనితీరును పర్యవేక్షించాలి

-డిఆర్ డిఓ రఘువరణ్

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జిల్లా సమాఖ్య ద్వారా మండల సమాఖ్యలు, గ్రామ సమాఖ్యలు,స్వశక్తి సంఘాల పనితీరును సమర్థవంతంగా పర్యవేక్షించాలని,సెర్ప్ కార్యక్రమాలు,సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరేలా చర్యలు తీసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి యం.రఘువరణ్ అన్నారు.జిల్లా కేంద్రంలోని జిల్లా సమాఖ్య సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో మహిళా సంఘాల బలోపేతానికి మండల,గ్రామ సమాఖ్యల సమావేశాలను క్రమం తప్పకుండా నిర్వహించాలని,పుస్తకాల నిర్వహణ సక్రమంగా ఉండేలా చూడాలని సూచించారు.స్కూల్ విద్యార్థులకు ఏకరూప దుస్తులను సకాలంలో అందివ్వడంతో పాటు, నీటి కుంటలు,ఫార్మ్ ఫండ్స్,ఇంకుడు గుంతల నిర్మాణాలపై గ్రామాల్లో ప్రజలను ప్రోత్సహించాలని కోరారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు ప్రాజెక్టు అధికారి పి.సునీత మాట్లాడుతూ,బ్యాంకు లింకేజీ లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని, ఎటువంటి బకాయిలు లేకుండా చూడాలని స్పష్టం చేశారు.3 క్షేత్రస్థాయి సిబ్బంది సహకారంతో ఫామ్,నాన్ ఫామ్ స్విప్ కార్యక్రమాలను ఎప్పటికప్పుడు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా డిపియంలు ఎస్.రమేష్,నారాయణ, నాగేశ్వర్ రావు,జిల్లా ఎపియంలు ఎస్.చక్రవర్తి,వి. గంగాధర్,జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు డి. సరోజ,కార్యదర్శి ఎస్.ఆమనీ,కోశాధికారి సి.హెచ్.హరిత, సిబ్బంది ఆర్.భాగ్య,జి.కిరణ్ తో పాటు వివిధ మండలాల సమాఖ్యల అధ్యక్షురాళ్లు,ప్రతినిధులు పాల్గొన్నారు.

ధరూర్ క్యాంపు కేజిబివి స్పాట్ అడ్మిషన్లు

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త:

జిల్లా కేంద్రమైన జగిత్యాల పట్టణ పరిధిలోని ధరూర్ క్యాంప్‌లో ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కవిత తెలిపారు.ప్రస్తుతం 6వ తరగతిలో 15 సీట్లు, ఇంటర్మీడియట్ యంపిసిలో 4 సీట్లు, బీపిసిలో 4 సీట్లు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. అర్హత, ఆసక్తి కలిగిన విద్యార్థినులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు, జిరాక్స్ ప్రతులతో ఈ నెల ఆగస్టు 4, 5 తేదీల్లో సాయంత్రం 5 గంటలలోపు ధరూర్ క్యాంప్‌లోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో నేరుగా హాజరై స్పాట్ అడ్మిషన్ పొందవచ్చని సూచించారు.ఈ అవకాశాన్ని అర్హులైన విద్యార్థినులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ కవిత పేర్కొన్నారు.

జగిత్యాల వార్త



వంద శాతం సర్ సర్వే విజయవంతంగా పూర్తి

బి.ఎల్.ఓ లకు సర్పంచ్ రాజగోపాల్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం

బీర్‌పూర్ ప్రభాత వార్త



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం తుంగూరు గ్రామంలోసార్ కార్యక్రమం వంద శాతం విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా తుంగూరు గ్రామ పంచాయతీ పరిధిలో గ్రామ సర్పంచ్ మరియు పాలకవర్గం ఆధ్వర్యంలో ప్రత్యేక ధన్యవాద మరియు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాజగోపాల్ రావు మాట్లాడుతూ, "ప్రభుత్వ సూచనల మేరకు, గ్రామ ప్రజలు మరియు అధికారుల నిరంతర శ్రమతో సార్ కార్యక్రమాన్ని నూటికి నూరు శాతం పూర్తి చేయడం మన గ్రామానికి దక్కిన గొప్ప గౌరవం. ఈ విజయం వెనుక బి ఎల్ ఓ ల కృషి గ్రామ పాలకవర్గం, మహిళలు మరియు గ్రామస్తుల భాగస్వామ్యం ఎంతో ప్రశంసనీయం" అని కొనియాడారు.సార్ కార్యక్రమాన్ని గ్రామ స్థాయిలో క్షేత్రస్థాయికి తీసుకెళ్లి, ఏ ఒక్క లబ్ధిదారుడు లేదా పౌరుడు విడిపోకుండా ప్రణాళికాబద్ధంగా పూర్తి చేసినందుకు గాను, కార్యక్రమ నిర్వహణలో కీలక పాత్ర పోషించిన ప్రతినిధులను జి.పి.ఓ మహ్మద్ రఫీ, బి ఎల్ వో లు రమాదేవి, లక్ష్మి, విజయలక్ష్మి ల ను సర్పంచ్ మరియు పాలకవర్గం సభ్యులు శాలువా కప్పి, సన్మానించారు.ఈ సన్మాన సభలో సర్పంచ్ రాజగోపాల్ రావు , అంగన్వాడి సూపర్వైజర్ శైలజ, గ్రామ వార్డు మెంబర్లు బండారి తిరుపతి, దోసారపు శ్రీనివాస్, ఉయ్యాల రాజశేఖర్, మరియు యువకులు మామిడిపల్లి రవిచంద్ర, కొండ మహేష్ పాల్గొనీ విజయవంతంగా విధులు నిర్వహించిన వారిని అభినందించారు. గ్రామాభివృద్ధిలో సార్ కార్యక్రమం ఒక మైలురాయిగా నిలిచిపోతుందని ఈ సందర్భంగా పలువురు వక్తలు పేర్కొన్నారు.

ఎల్ నినో ప్రభావం.. ఆరుతడి పంటలపై రైతులకు సూచనలు

కొడిమ్యాల, ప్రభాతవార్త:



ఎల్ నినో ప్రభావంతో ఈ ఏడాది సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులు పంటల ఎంపికలో జాగ్రత్తలు పాటించాలని మండల అభివృద్ధి అధికారిణి స్వరూప సూచించారు. ఈ కొడిమ్యాల మండలం హిమ్మాతరావుపేట, శనివారంపేట్ గ్రామాల్లో ప్రత్యేక గ్రామసభలు నిర్వహించి రైతులకు అవగాహన కల్పించారు. గ్రామసభల్లో అధికారులు మాట్లాడుతూ అధిక నీటి అవసరమయ్యే వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో సాగయ్యే ఆరుతడి పంటలైన కంది, పెసర, మినుము, మొక్కజొన్న తదితర పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని పంటల ప్రణాళిక రూపొందించుకుంటే నష్టాలను తగ్గించుకోవచ్చని తెలిపారు. అదేవిధంగా భూగర్భ జలాల సంరక్షణకు ప్రభుత్వం చేపడుతున్న జలసిరి కార్యక్రమాలను ప్రతి గ్రామంలో సమర్థవంతంగా అమలు చేయాలని కోరారు. ఇందులో భాగంగా ప్రతి ఇంటికి ఇంకుడు గుంత, ప్రతి పొలానికి పంటకుంట, ప్రతి ఊరికి ఊటకుంట, బోర్‌వెల్ రీఛార్జ్ వంటి పనులను చేపట్టి వర్షపు నీటిని భూమిలోకి ఇంకేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. దీంతో భూగర్భ జలాల మట్టం పెరిగి భవిష్యత్తులో నీటి సమస్యను అధిగమించవచ్చని వివరించారు. ఈ గ్రామసభల్లో సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, వార్డు సభ్యులు, వ్యవసాయ శాఖ అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది, రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

డబుల్ బెడ్‌రూమ్ అర్హులను పారదర్శకంగా గుర్తించాలి

- వార్డుల వారీగా జాబితా సిద్ధం చేయాలి
- క్షేత్రస్థాయిలో సమగ్ర సర్వే నిర్వహించాలి
- కలెక్టర్ చిత్రా మిశ్రా



కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీ కోసం లబ్ధిదారుల ఎంపికను పూర్తి పారదర్శకతతో నిర్వహించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ ప్రక్రియలో అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన చేపట్టాలని సూచించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో కరీంనగర్ నగరపాలక సంస్థ కమిషనర్ ప్రవుల్ దేశాయ్, జమ్మికుంట, హుజూరాబాద్ మున్సిపల్ కమిషనర్లతో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ, అర్హులకు ఎలాంటి అన్యాయం జరగకుండా ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ఒక్కో దరఖాస్తును కనీసం రెండుసార్లు పరిశీలించి, అర్హత ప్రమాణాల ప్రకారమే నిర్ణయం తీసుకోవాలని స్పష్టం చేశారు. సరైన కారణం లేకుండా ఏ ఒక్క దరఖాస్తును తిరస్కరించవద్దని సూచించారు. ప్రతి వార్డులో క్షేత్రస్థాయికి వెళ్లి దరఖాస్తుదారుల వివరాలను ప్రత్యక్షంగా పరిశీలించి, పారదర్శకంగా అర్హుల జాబితాను సిద్ధం చేయాలని, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీ ప్రక్రియను నిష్పక్షపాతంగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.సమావేశంలో జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున స్వామి మాట్లాడుతూ, తమ మున్సిపాలిటీ పరిధిలో అర్హుల గుర్తింపు ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. హుజూరాబాద్ మున్సిపల్ కమిషనర్ కిషన్ మాట్లాడుతూ, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. కరీంనగర్ నగరపాలక సంస్థ కమిషనర్ ప్రవుల్ దేశాయ్ మాట్లాడుతూ, కార్పొరేషన్ పరిధిలో లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియ కొనసాగుతోందని, మిగిలిన ఇళ్లకు సంబంధించిన దరఖాస్తులను కూడా క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నట్లు వివరించారు.ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అల్ఫోర్స్ విద్యార్థుల ప్రతిభ



కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:

కరీంనగర్‌లోని ప్రాంతీయ క్రీడా పాఠశాలలో ఇటీవల నిర్వహించిన 1వ కిడ్స్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో కొత్తపల్లి అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాల విద్యార్థులు అత్యధిక పతకాలను సాధించి, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారనీ స్కూల్ యాజమాన్యం ఒక ప్రకటనలో మంగళవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభకు అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను అభినందించారు.అథ్లెటిక్స్ క్రీడలు ప్రతి క్రీడాకారునిలో వేగం, బలం, ఓర్పు, చురుకుదనాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. విద్యార్థుల్లో శారీరక దృఢత్వం, మానసిక స్థైర్యం, క్రమశిక్షణతో పాటు పరుగులు, జంప్స్, త్రోస్ వంటి విభాగాలతో వారి సహజ ప్రతిభ వెలుగులోకి వస్తుందన్నారు. పాఠశాల స్థాయి నుంచే అథ్లెటిక్స్‌కు ప్రోత్సాహం అందించడం ద్వారా భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను తీర్చిదిద్దవచ్చని పేర్కొన్నారు. ఈ పోటీలలో పథకాలు సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను అభినందించారు...రాష్ట్ర స్థాయి పోటీలు ఈనెల 7న హన్మకొండలోని జె.ఎన్. స్టేడియంలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

ఘనంగా పారమిత విద్యాసంస్థల అధినేత పుట్టినరోజు

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:



పారమిత విద్యాసంస్థల అధినేత డా. ఇ. ప్రసాదరావు జన్మదిన వేడుకలను పురస్కరించుకుని ఆ సంస్థ విద్యార్థులు సేవా స్ఫూర్తిని చాటుకున్నారనీ ఒక ప్రకటనలో మంగళవారం పేర్కొన్నారు. పారమిత ఫిలాంత్రఫీ ట్రస్ట్ ఆధ్వర్యంలో రామడుగు మండలం వెలిచాల గ్రామంలోని స్పందన అనాథ వృద్ధుల ఆశ్రమానికి, జమ్మికుంటలోని స్పందన ఆర్గనైజేషన్ వాలంటీర్ సంస్థకు అనాథలు, వృద్ధులకోసం నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో 8 క్వింటాళ్ల బియ్యం, 17 కిలోల చింతపండు, 60 కిలోల పప్పు ధాన్యాలు, 35 లీటర్ల వంట నూనెతో పాటు పాఠశాల యాజమాన్యం తరఫున రూ.50 వేల నగదు సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ప్రసాదరావు మాట్లాడుతూ విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే దానగుణం, ఔదార్యం, సేవాభావం, సామాజిక బాధ్యత పెంపొందించాలనే ఉద్దేశంతోనే ఫిలాంత్రఫీ ట్రస్ట్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం, దానధర్మాల ప్రాధాన్యతను విద్యార్థులు ప్రత్యక్షంగా తెలుసుకునేలా భవిష్యత్తులోనూ ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా చేపడతామని పేర్కొన్నారు. ఈ సేవా కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, రశ్మిత, రాకేశ్, ప్రాచీ, అనుకర్‌రావు, వినోదరావు, వి.యు.ఎం. ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయుడు ప్రశాంత్, బాలాజీ, గోపీకృష్ణ, శ్రీకర్, శర్మిష్ఠ, కవిత ప్రసాద్‌తో పాటు పలువురు సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పుట్టిన బిడ్డకు తొలి హక్కుతల్లి పాలు

ప్రపంచ తల్లి పాల వారోత్సవాలలో సర్పంచ్ ఆసోద శ్రీనివాస్

తిమ్మాపూర్, ప్రభాత వార్త,ఆగష్టు 03:

తిమ్మాపూర్ మండలం పోరండ్ల గ్రామంలో సర్పంచ్ ఆసోద శ్రీనివాస్ అధ్యక్షతన ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమం ఏర్పాటు చేసిన సందర్భంగా సర్పంచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆగస్టు 1 నుండి 7 వరకు నిర్వహించే తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడం మంచి శుభసూచికం ప్రతి శిశువుకు తల్లిపాలు అందేలా ప్రోత్సహించాలని తల్లిపాల యొక్క ప్రయోజనాలు పుట్టిన వెంటనే వచ్చే పసుపు రంగు పాలు (కొలస్ట్రం) శిశువుకు మొదటి టీ కాలా పనిచేస్తాయని శిశువురోగనిరోధక శక్తిని పెంచుతాయని సరైన ఎదుగుదల, మెదడు అభివృద్ధికి తోడ్పడ తాయని మొదటి 6 నెలలు తల్లిపాలు మాత్రమే ఇవ్వడం ఉత్తమం అని అన్నారు. తల్లికి కూడా ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని తల్లి బిడ్డ అనుబంధం బల పడుతుంది అని అదేవిధంగా తల్లి పాలు బిడ్డకు తొలి హక్కు అని ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు నాంది అని సర్పంచ్ ఆసోద శ్రీనివాస్ అన్నారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, అంగన్వాడీ టీచర్లు, మహిళా సమాఖ్య సిఎ లు,ఆశ వర్కర్లు, గర్భిణీ స్త్రీలు, తదితరులు పాల్గొన్నారు.



కరీంనగర్ వార్త

నూతన కలెక్టరేట్ ఆర్చి ఆకర్షణీయంగా నిర్మించాలి

-ప్రధాన గేటు పరిసరాలను సుందరంగా తీర్చిదిద్దాలి

-అభివృద్ధి పనులు వేగవంతంగా, నాణ్యతతో పూర్తి చేయాలి

- కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ కలెక్టరేట్ , ప్రభాతవార్త:



నూతన కలెక్టరేట్‌లో నిర్మిస్తున్న ఆర్చి ఆకర్షణీయంగా, నాణ్యతతో, జిల్లాకు గుర్తింపుగా ఉండేలా తీర్చిదిద్దాలని కలెక్టర్ చిత్రా మిశ్రా సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం నూతన కలెక్టరేట్ వద్ద నిర్మాణంలో ఉన్న ఆర్చి పనులను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్చి నుంచి ప్రధాన రహదారి వరకు ఉన్న పరిసరాలను సుందరంగా అభివృద్ధి చేయాలని సూచించారు. ప్రధాన గేటు నిర్మాణంతో పాటు రహదారి, ల్యాండ్‌స్కేపింగ్, పచ్చదనం, ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టి వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి నిర్మాణ పనిలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, కలెక్టరేట్‌కు వచ్చే ప్రతి ఒక్కరిని ఆకట్టుకునే విధంగా ఆర్చి నిర్మాణం ఉండాలని పేర్కొన్నారు. అభివృద్ధి పనులను సమన్వయంతో నిర్వహిస్తూ కలెక్టరేట్ పరిసరాలను ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి స్వామి, ఆర్ అండ్ బి ఈఈ కుమారస్వామి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

విధులు బహిష్కరించి న్యాయవాదుల నిరసన

కరీంనగర్ లీగల్, ప్రభాతవార్త:

కొల్లాపూర్ కోర్టు న్యాయవాది మల్లయ్యను దారుణంగా హత్య చేయడాన్ని నిరసిస్తూ కరీంనగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు మంగళవారం విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గడ్డం లక్ష్మణ్ మాట్లాడుతూ న్యాయవాదుల రక్షణ చట్టం తెచ్చిన న్యాయవాదుల ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందన్నారు.వెంటనే ప్రభుత్వం హత్యకు పాల్పడిన దుండగులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా న్యాయవాదులపై దాడులను న్యాయవాదులు తీవ్రంగా ఖండిస్తు భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.

విదేశాలకు పారిపోయిన నేరస్థులపై కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో, కేంద్ర హోంమంత్రి అమిత్ షా మార్గదర్శకత్వంలో విదేశాలకు పారిపోయిన నేరస్థులపై కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టిందనీ బిజెపి జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డిఒక ప్రకటనలో మంగళవారం పేర్కొన్నారు...అందులో భాగంగా 2021 నుంచి 2026 మధ్య కాలంలో 36 దేశాల నుంచి పరారీలో ఉన్న 274 మంది నేరస్థులను భారత్‌కు తిరిగి రప్పించారనీ తెలిపారు. గతంలో బలహీనంగా ఉన్న అప్పగింత వ్యవస్థను జాతీయ ప్రాధాన్యతగా మలచిన మోదీ ప్రభుత్వం, ప్రపంచవ్యాప్త ఆపరేషన్లు, సమన్వయం, దౌత్యం అనే మూడు కీలక వ్యూహాలను అమలు చేస్తోందనీ వివరించారు.నేరస్థుల కట్టడి కోసం భారత్‌పోల్ ఏర్పాటు, ఎన్ఐఏ, యూఏపీఏ చట్టాల సవరణ, మూడు కొత్త క్రిమినల్ చట్టాల అమలుతో పాటు పీఎంఎల్ఏ ద్వారా రూ.17,874 కోట్ల విలువైన ఆస్తులను జప్తు చేశారు. ఆపరేషన్ త్రిశూల్ ద్వారా సాంకేతికతను వినియోగించి పరారీ నేరస్థుల ఆచూకీని కనిపెడుతున్నారు. ఇంటర్‌పోల్ రెడ్ కార్నర్ నోటీసుల జారీని గణనీయంగా పెంచడంతో పాటు, వివిధ దర్యాప్తు సంస్థల మధ్య సమన్వయం కోసం ప్రత్యేకంగా స్టాండింగ్ ఫోకస్ గ్రూప్‌ను ఏర్పాటు చేసి పరారీ నేరస్థుల ఆట కట్టిస్తున్నారనీ తెలిపారు..

సిరిపాటి వేణుకు కార్పొరేషన్ చైర్మన్ ఇవ్వాలి

జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త:

బేడ బుడగ జంగం తెలంగాణ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు తూర్పాటి లింగయ్య ఆధ్వర్యంలో బేడ బుడగ జంగం జనసంఘం రాష్ట్ర అధ్యక్షులు సిరిపాటి వేణుకు తెలంగాణ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో బేడ బుడగ జంగం సమాజ అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తున్న బేడ బుడగ జంగం జనసంఘం రాష్ట్ర అధ్యక్షులు సిరిపాటి వేణుకు తెలంగాణ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ పదవిని కల్పించాలని కరీంనగర్ జిల్లా కమిటీ నాయకులు ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి మా బేడ బుడగ జంగం సమాజం తరఫున గ్రామ, మండల, జిల్లా స్థాయిల్లో విస్తృత ప్రచారం నిర్వహించి, పార్టీ విజయానికి తమ వంతు కృషి చేసినట్లు ఈ సందర్భంగా గుర్తు చేసారు. 2024లో ఎస్సీ వర్గీకరణ అంశంపై గౌరవ సుప్రీంకోర్టు సానుకూల తీర్పు వెలువడిన అనంతరం, తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను అమలు చేయనున్నట్లు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రకటించిన వెంటనే, రాష్ట్ర అధ్యక్షులు సిరిపాటి వేణు యుద్ధ ప్రాతిపదికన రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 26 జిల్లాల్లో విలేకరుల సమావేశాలు నిర్వహించి, బేడ బుడగ జంగం సమాజాన్ని మాల, మాదిగలతో కలపకుండా ప్రత్యేక ఉపవర్గంగా గుర్తించాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఉద్యమాన్ని ముందుకు నడిపారు. రాష్ట్ర మంత్రులను పలుమార్లు కలిసి వినతిపత్రాలు సమర్పించి, బేడ బుడగ జంగం సమాజానికి ప్రత్యేక గుర్తింపు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ ఏకసభ్య కమిషన్ చైర్మన్‌గా జస్టిస్ షమీం అక్తర్ గారిని నియమించిన అనంతరం, ఉమ్మడి పది జిల్లాల్లో



సమావేశాలు ఏర్పాటు చేసి, ప్రతి జిల్లాలో ఒకే డిమాండ్‌తో బేడ బుడగ జంగం సమాజాన్ని ప్రత్యేకంగా వర్గీకరించాలని వినతిపత్రాలు అందజేశారు. ఈ ఉద్యమాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వ దృష్టిని ఆకర్షించి, బేడ బుడగ జంగం సమాజానికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావడంలో సిరిపాటి వేణు కీలక పాత్ర పోషించినందుకు జిల్లా తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కామారెడ్డి జిల్లాలో తప్పుడు కుల ధ్రువీకరణ పత్రాల సమస్యపై సమాజానికి అవగాహన కల్పిస్తూ, ప్రతి మండలంలో నిజమైన అర్హులకు బేడ బుడగ జంగం కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయించడంలో ఆయన విశేష కృషి చేశారన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపు, హైదరాబాద్‌లో బేడ బుడగ జంగం ఆత్మగౌరవ భవనం నిర్మాణం వంటి కీలక అంశాలను రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి పదేపదే తీసుకువెళ్తూ సమాజ హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. విద్య, ఉద్యోగాలు, ఉపాధి, సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి, రాజకీయ ప్రాతినిధ్యం వంటి ప్రతి రంగంలో బేడ బుడగ జంగం సమాజానికి న్యాయం జరగాలనే లక్ష్యంతో ఉద్యమ స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వంతో నిరంతరం చర్చలు జరుపుతూ సమాజాన్ని ఒకే వేదికపైకి తీసుకురావడంలో సిరిపాటి వేణు నాయకత్వం ప్రశంసనీయమని మా జిల్లా కమిటీ అభిప్రాయ పడు తోందన్నారు. గతంలో ఉన్న నాయకత్వం తో పోల్చితే సమాజాన్ని సంఘటితం చేయడం, హక్కుల సాధన కోసం పోరాడడం, ప్రభుత్వంతో సమన్వయం చేసుకోవడం వంటి అంశాల్లో సిరిపాటి వేణు నాయకత్వం విశేషంగా నిలిచిందని, ఆయన నాయకత్వం లో పని చేయడానికి జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. స్వాతంత్రం వచ్చిన నాటి నుండి ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్రంలో మాల, మాదిగల తరువాత జనాభాపరంగా మూడవ అతిపెద్ద ఎస్సీ వర్గంగా ఉన్న బేడ బుడగ జంగం సమాజానికి ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం తగిన రాజకీయ గుర్తింపు లేదా ఉన్నత పదవులు కల్పించలేదని మా ఆవేదన వ్యక్తం చేస్తునట్లు తెలిపారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం, సామాజిక న్యాయం, రాజకీయ సమానత్వం కోసం తీసు కుంటున్న చర్యలను జిల్లా కమిటీ హృదయ పూర్వకంగా అభినందిస్తోందని, ఈ నేపథ్యంలో సమాజ సేవ, ఉద్యమ నిబద్ధత, నాయకత్వ సామర్థం, ప్రభుత్వంతో సమర్థవంతమైన సమన్వయం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకో వాలన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట బేడ బుడగ సంఘం నాయకులు తెలంగాణ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు తూర్పాటి లింగయ్య, తూర్పాటి శంకర్, మోతే గంగయ్య, రుద్రాక్ష పోచయ్య, పర్వత మల్లయ్య, తూర్పాటి సమ్మయ్య, తూర్పాటి జంపయ్య, తూర్పాటి సాయిలు, తూర్పాటి సారయ్య, పస్తం సమ్మయ్య, కొండపల్లి రవి, వానరాశి వెంకటయ్య, రాజు, తూర్పాటి సారయ్యలతో పాటు పలువురు పాల్గొన్నారు.

ఇల్లంతకుంటలో బిజెపికి భారీ షాక్

గులాబీ గూటికి ముగ్గురు సర్పంచులు

జమ్మికుంట్, హుజురాబాద్, ప్రభాత వార్త:

హుజురాబాద్ నియోజకవర్గం ఇల్లంతకుంట మండలంలో భారతీయ జనతా పార్టీకి, ఆ పార్టీ నాయకుడు ఈటల రాజేందర్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఇల్లంతకుంట మండలానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు బిజెపి ని వీడి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. హైదరాబాద్‌లోని నంది నగర్‌లో ఉన్న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నివాసంలో ఈ చేరికల కార్యక్రమం జరిగింది. హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఆధ్వర్యంలో కేటీఆర్ సమక్షంలో వీరు గులాబీ కండువా కప్పుకున్నారు. సిరిసేడు గ్రామ సర్పంచ్ కుమార్, వంతడువుల గ్రామ సర్పంచ్ రాజేష్, టేకుర్తి గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ లు బిఆర్ఎస్ లో చేరారు. పార్టీలో చేరిన అనంతరం సర్పంచులు మాట్లాడుతూ.... కాంగ్రెస్, బిజెపిల



తీరుపై తీవ్ర విమర్శలు చేస్తూ, కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం సాధించిన అభివృద్ధి, సంక్షేమం ప్రజల మనసుల్లో ఇప్పటికి చెక్కు చెదరలేదని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని మండి పడ్డారు. అటు బిజెపి కూడా ప్రజా సమస్య లను పట్టించు కోకుండా కేవలం రాజకీయాలకే పరిమితమైందని ఎద్దేవా చేశారు. కౌశిక్ రెడ్డి నాయకత్వంపై పూర్తి విశ్వాసం, కేసీఆర్ మళ్లీ తెలంగాణకు నాయకత్వం వహిం చాలని, బిఆర్ఎస్ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారని సర్పంచులు స్పష్టం చేశారు. హుజురా బాద్ నియోజక వర్గంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నిరంతరం ప్రజల సమస్య లపై పోరాడుతూ వారి పక్షాన నిలుస్తు న్నారని, ఆయన నాయకత్వం పై తమకు పూర్తి విశ్వాసం ఉందని వెల్లడించారు. గ్రామస్థాయిలో కాంగ్రెస్, బిజెపి నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్ వైపు చూస్తు న్నారని, రాబోయే రోజుల్లో హుజూరాబాద్‌లో బిఆర్ఎస్‌లోకి భారీగా వలసలు ఉంటాయని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్సీ కార్పొ రేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, మాజీ ఎంపిపి వెంకటేష్,తదితర నాయకులు పాల్గొన్నారు.

జమ్మికుంటలో ఘనంగా శ్రీరామ కలశ శోభాయాత్ర

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త: భక్తిమయం కలశ అర్చనలు త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారి యొక్క 70 వ తిరు నక్షత్ర ప్రయుక్త (పుట్టినరోజు)సందర్భంగా జమ్మికుంటలో శ్రీరామ హృదయం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నుంచి శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవా లయానికి కలశాన్ని భక్తులు శోభా యాత్రగా తీసుకొచ్చారు. ఆలయ ప్రధానా ర్చకులు డింగరి హరికృష్ణ ఆచార్యులు కలశానికి అర్చనలు నిర్వహించారు. భక్తులు కలశానికి బియ్యం సమర్పించారు. అభయాంజనేయ స్వామిని ప్రత్యేకంగా అలంకరించి అర్చనలు నిర్వహించగా భక్తులు అభిషేకం చేశారు. రామనామస్మరణతో భక్తులు తన్మయం చెందారు. తమలపాకుల అర్చన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వికాస తరంగిణి ప్రతినిధులు రాజిరెడ్డి, ప్రభాకర్ రావు, సమ్మయ్య, ఎదులాపురం వెంకటేశ్వర్లు, వీరన్న,పుల్లూరి శ్రీనివాస్, పి.సమ్మా రావు, సుంకరి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



హుజూరాబాద్ వార్త



అర్హులైన ప్రతి ఒక్కరికి ఉద్యోగ అవకాశాలు

వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ దొంత సుధాకర్

సైదాపూర్, ప్రభాత వార్త:



కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఉద్యోగ అవకాశాలు ఉంటాయని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత సుధాకర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో గల వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో మండలంలోని రాయికల్ తండా గ్రామానికి చెందిన బానోతు శ్రీరాం టీజీఎస్ఆర్టీసీ లో డ్రైవర్ ఉద్యోగం సాధించడం పట్ల మండల కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత సుధాకర్ తో పాటు నాయకులు అందరూ కలిసి శాలువాలతో, పూలమాలల సన్మానం చేశారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ... శ్రీ రాం చేసిన కృషికి అభినందించి, పేద, గిరిజన కుటుంబం నుండి కష్టపడి ఉద్యోగం సాధించడం ఎంతో ఆదర్శమని, ప్రతి ఒక్కరూ శ్రీ రాం ను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని యువతకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత సుధాకర్, వైస్ చైర్మన్ రాజ్ కుమార్, డీసీసీ కార్యదర్శి బదావత్ భిక్షపతి, యూత్ మండల అధ్యక్షులు సాయి కుమార్, మండల కార్యదర్శి తిరుపతి నాయక్, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

నగదు అందజేత

సైదాపూర్, ప్రభాత వార్త:



సైదాపూర్ పురుషుల పొదుపు సమితి పరిధిలోని రాయికల్ పురుషుల పొదుపు సంఘంలో సభ్యుడు అయిన ఈదులకంటి సత్యనారాయణ రెడ్డి ఇటీవల మరణించినందున అతని భార్య ఈదులకంటి ప్రసన్నకు మంగళవారం సమితి అధ్యక్షుడు పైడిపల్లి రవిందర్ గౌడ్ రూ. 1,10,170 ఈదులకంటి మాధవరెడ్డి ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది. అలాగే ఇదే గ్రామానికి చెందిన సంఘం మార్గ దర్శకుడు అయిన మాచర్ల కొమురయ్య కు రావాల్సిన క్లెయింలు, పొదుపులు మొత్తం కలిపి 35,327 రూపాయలను అతని భార్య అయిన నామిని భారతమ్మ కు డబ్బులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘం పాలకవర్గ అధ్యక్షుడు ఈదులకంటి మాధవ రెడ్డి, ఉపాధ్యక్షులు కొలకాని తిరుపతి, బొల్లి లక్ష్మణ్, కొలకాని విజయ్ కుమార్, కొలకాని రవీందర్, రావుల శ్రీనివాస్ రెడ్డి, గుంపుల సంపత్, అయిలేని సంజీవ రెడ్డి, పుంద్ర రాజు, లక్కిరెడ్డి రాజిరెడ్డి, సమితి గణకులు అనగోని వీరన్న, సంఘం గణకులు గాజుల లింగారెడ్డిలు పాల్గొన్నారు.

పీకేఓసీ2 బ్లాక్ కేటాయింపు సింగరేణి చరిత్రలో మైలురాయి

బీజేపీ పెద్దపల్లి జిల్లా ఇన్‌చార్జ్ కందుల సంధ్యారాణి

కార్మికులతో కలిసి సంబరాలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



కోల్ బ్లాక్ కేటాయింపుతో సింగరేణికి కొత్త ఊపిరి వచ్చిందని బీజేపీ పెద్దపల్లి జిల్లా ఇన్‌చార్జ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి అన్నారు. మంగళవారం గోదావరిఖనిలోని ఆర్‌జి1 వర్క్‌షాప్ వద్ద పికిఓసి2 డీప్‌సైడ్ కోల్ బ్లాక్ సింగరేణి సంస్థకు కేటాయించడంపై కార్మికులతో కలిసి సంబరాలు నిర్వహించారు. కార్మికులకు స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి కృషి వల్లే సింగరేణికి ఈ ప్రాజెక్ట్ సాధ్యమైందన్నారు. పికిఓసి2 ప్రాజెక్ట్ ద్వారా సుమారు 860 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు అందుబాటులోకి రానున్నాయని, 6,500 మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు. దాదాపు 35 సంవత్సరాల పాటు బొగ్గు ఉత్పత్తి కొనసాగుతుందని తెలిపారు. దీని ద్వారా సింగరేణికి సుమారు ..1,95,510 కోట్ల ఆదాయం, తెలంగాణ ప్రభుత్వానికి సుమారు ..48,780 కోట్ల ఆదాయం సమకూరనున్నట్లు వివరించారు. కేంద్ర ప్రభుత్వం సింగరేణి అభివృద్ధికి నిరంతరం అండగా నిలుస్తోందన్నారు. కార్యక్రమంలో బిఎమ్ఎస్ నాయకులు గట్టయ్య, భాస్కర్, గుండబోయిన భూమయ్య, బోడకుంట సుభాష్, ఊరగొండ అపర్ణ, జక్కన బాలు, బూడిద హర్ష, జక్కుల పద్మ, ప్రవీణ్, తాళ్లపల్లి నరేష్, నడిగట్టు రాజేందర్, హనుమాన్ల వెంకటేష్, అనిల్, ఆకునూరు రమేష్, కొల్లూరి శ్రీకాంత్, బాధవాత్ అనిల్ నాయక్, మాడ ప్రభాకర్, మిస వికాస్ పాల్గొన్నారు.

బీసీలకు 50 శాతం రిజర్వేషన్ల సాధనే సభ ప్రధాన ధ్యేయం

టిఆరఎస్ పెద్దపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి

సలేంద్ర కొమురయ్య యాదవ్

సామాజిక న్యాయ తెలంగాణ సాధన సభ పోస్టర్ విడుదల



పెద్దపల్లి, ప్రభాతవార్త:బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు సాధించడమే సంకల్ప సభ ప్రధాన ధ్యేయమని టి ఆర్ ఎస్ పెద్దపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి సలేంద్ర కొమురయ్య యాదవ్ స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని సరూర్‌నగర్‌లో ఆగస్టు 6న ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా కల్వకుంట్ల కవిత నాయకత్వంలో నిర్వహించనున్న సామాజిక న్యాయ తెలంగాణ సాధన సభ గోడపత్రికను మంగళవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల సామాజిక, రాజకీయ వికాసానికి ఈ సభ మైలురాయిగా నిలుస్తుందన్నారు. వెనుకబడిన వర్గాలకు సుదీర్ఘకాలంగా రావలసిన రాజకీయ ప్రాతినిధ్యం దక్కలేదని, అందుకే బీసీ సమాజం అంతా ఐక్యమై రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాల్సిన సమయం వచ్చిందన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలను ఒక్కతాటిపైకి తెచ్చేందుకు ఈ వేదిక ఉపయోగపడుతుందని చెప్పారు. ప్రజల సంక్షేమాన్ని కాంక్షి స్తూ రూపొందించిన పాంచజన్యం మేనిఫెస్టోను ఈ వేదికపై ఆవిష్కరించి వివరిస్తామని తెలిపారు. అందులో పేద విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్య, ఉద్యోగాలు లభించని నిరుద్యోగులకు స్వయం ఉపాధి కల్పన కోసం రూ. 2 లక్షల నుంచి రూ. 20 కోట్ల వరకు భారీ రుణ సదుపాయం, రైతులకు ప్రతి ప్రభుత్వ ఆఫీసులో ప్రత్యేక కౌంటర్, పేదలకు ఉచిత వైద్య సేవలు అందజేసే ప్రణాళికలు ఉన్నాయని వెల్లడించారు. ఈ మహాసభకు పెద్దపల్లి నియోజకవర్గం నుంచి 300 మందికి పైగా నాయకులు, బీసీ సంఘాల ప్రతినిధులు తరలివెళ్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకులు సిరవేణి స్వప్న, గడ్డం లక్షి మ్మ, పార్టీ సీనియర్ నాయకులు బొంగోని శంకరయ్య, ఉత్సం శ్రీనివాస్, కల్వల తిరుపతి, సీహెచ్ హన్మండ్లు, గంధం శంకర్, కే. రవీందర్, బి మహేష్ గౌడ్, ఆనంద్, పల్లె శ్రీనివాస్, ఎన్ కిట్టు, ఈ స్వామి, జి సాగర్, బి కమలాకర్, పి సది, బి కనుకయ్య, ఉప్పు గట్టయ్య పటేల్, ఎన్ స్వామి, ఎస్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సమాచారం లేకుండా గ్రామ సభ నడపడానికి యత్నం



కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త: మండలం లోని గంగారం గ్రామ పంచాయతీలో గ్రామస్థులకు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా, దండోరా, నోటీసులు వేయకుండా గ్రామసభ నిర్వహించడానికి యత్నించడం శోచనీయమని గ్రామస్తుడు బీజేపీ నాయకుడు గుడ్ల నరేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా గుడ్ల నరేష్ మాట్లాడుతూ.. అధికారుల నిరక్ష్య వైఖరిని నిలదీస్తే "నువ్వు ఎవరివి?" అని గ్రామ సర్పంచ్ ప్రశ్నించడం దురదృష్టకరమన్నారు. గ్రామంలోని సమస్యలపై ప్రశ్నించే హక్కు బాధ్యతగల పౌరుడిగా తనకు ఉందన్నారు.గ్రామ పంచాయతీలో ఎలాంటి అధికారిక తీర్మానం చేయకుండానే చెరువులోని మట్టిని లారీల్లో తరలించారని ఆయన ఆరోపించారు. గ్రామసభకు వచ్చి ప్రజల సమస్యలు తీర్చాల్సిన అధికారులు, ఉద్యోగులు గైర్హాజరు కావడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందకుండా, తమకు అనుకూలంగా ఉన్నవారికి లబ్ధి చేకూర్చేందుకే ఇలాంటి సమావేశాలు నిర్వహిస్తున్నారని విమర్శించారు. ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి గంగారం పంచాయతీలో జరుగుతున్న అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించాలని నరేష్ డిమాండ్ చేశారు. గ్రామ కార్యదర్శి తన విధులను పారదర్శకంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు, నాయకులు పాల్గొన్నారు.

యువతకు ఉపాధి దిశగా సింగరేణి అడుగు

గోదావరిఖని స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రంలో

గ్రాఫిక్ డిజైన్ కోర్సుల ప్రారంభం

జీఎం డి. లలిత్ కుమార్



గోదావరిఖని, ప్రభాతవార్త: యువతకు ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలను మెరుగుపర్చే లక్ష్యంతో సింగరేణి రామగుండం ఏరియా-1 ఆధ్వర్యంలో గోదావరిఖని తిలక్‌నగర్‌లోని స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ సెంటర్‌లో కంప్యూటర్ గ్రాఫిక్ డిజైన్ వృత్తి నైపుణ్య శిక్షణ కోర్సులను మంగళవారం ప్రారంభించారు.ప్రారంభోత్సవ కార్యక్రమానికి రామగుండం ఏరియా-1 జనరల్ మేనేజర్ డి. లలిత్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై శిక్షణను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మారుతున్న సాంకేతిక ప్రపంచంలో యువత నైపుణ్యాలను పెంపొందించుకుంటేనే మెరుగైన ఉద్యోగ అవకాశాలను పొందగలరన్నారు. ఎంఎస్ఎంఈ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధితో పాటు వివిధ రంగాల్లో స్థిరమైన ఉపాధిని సాధించాలని సూచించారు.ఎంఎస్ఎంఈ-డీఎఫ్ఓ హైదరాబాద్ సహకారంతో నిర్వహిస్తున్న ఈ శిక్షణ మూడు విడతల్లో కొనసాగనుంది. ఒక్కో విడతలో 30 మంది చొప్పున మొత్తం 90 మందికి 45 రోజుల పాటు శిక్షణ అందించనున్నారు. కంప్యూటర్ గ్రాఫిక్ డిజైనింగ్, డిజిటల్ డిజైన్, ఆధునిక కంప్యూటర్ వినియోగం వంటి అంశాల్లో ప్రాక్టికల్ శిక్షణతో పాటు ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించనున్నారు.ఈ కార్యక్రమంలో ఎస్‌వోటు జీఎం చంద్రశేఖర్, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, జీవీటీసీ మేనేజర్ మాధవరెడ్డి, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శ్రావణ్ కుమార్, ఎంఎస్ఎంఈ జాయింట్ డైరెక్టర్ దశరథ్, ఆర్గనైజర్ ఖాన్, శిక్షణా కేంద్రం అధ్యాపకులు, సిబ్బంది, శిక్షణార్థులు పాల్గొన్నారు.

పెద్దపల్లి వార్త



పంట మార్పిడితోనే రైతులకు ఆర్థిక పురోగతి

మండల ఉద్యానవన విస్తరణ అధికారి బి. రాము

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:



పంట మార్పిడితోనే రైతులకు ఆర్థిక పురోగతి సాధ్యమవుతుందని మండల ఉద్యానవన విస్తరణ అధికారి (హెచఈఒ) బి. రాము తెలిపారు. మంగళవారం పెద్దపల్లి మండలంలోని రాఘవాపూర్, పెద్ద బొంకూర్ శివార్లలోని పామాయిల్, బీర, కీరదోస, కూరగాయ తోటలను పరిశీలించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు పామాయిల్ ఎంతో అనుకూలమైన పంట అని చెప్పారు. రైతులు వరి, పత్తి, మొక్కజొన్న పంటలకి ప్రత్యామ్నాయంగా కూరగాయలు, పండ్లు, పామాయిల్ తోటలు, పూల తోటల సాగు చేపట్టాలని సూచించారు. ఉద్యాన పంటలైన పామాయిల్ తోటలకు, డ్రిప్, స్ప్రింక్లర్, పండ్ల తోటలకు, కూరగాయలకూ సంబంధించి అమలులో ఉన్న అన్ని పథకాల ప్రయోజనాలు, రాయితీలు పొందేందుకు తప్పకుండా రైతు రిజిస్ట్రీ (పంటల నమోదు) చేయాలన్నారు. పంట మార్పిడి విధానం ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు పలు సూచనలు చేశారు. ఇప్పుడు అనువైన సమయం కాబట్టి పామాయిల్ తోటలు నాటుకోవచ్చన్నారు. మార్కెట్ డిమాండ్ ఉన్న పంటల సాగు చేసి ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. బోర్ల కింద, బావుల కింద డ్రిప్‌తో ఉద్యాన పంటలైన కూరగాయలు, పండ్లు, పామాయిల్ తోటలు సాగు చేయాలన్నారు. ఫార్మ్ పాండ్స్ 100 శాతం సబ్సిడీతో ఉందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కూరగాయల సాగులో మేలైన మల్చింగ్ పద్ధతిలో సాగు చేయాలన్నారు. వారితో పాటు సర్పంచ్ కలువల తిరుపతి, ఉద్యానవన రైతులు అడిచర్ల శంకరయ్య, రాజేశం, తిరుపతి వంశీ, రాజు పాల్గొన్నారు.

15లోపు గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక సిద్ధం చేయాలి

పంచాయతీ రాజ్, రూరల్ డెవలప్‌మెంట్

స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎమ్. దానకిషోర్

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:



ఆగస్టు 15వ తేదీలోపు గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక జిపిఎసఏపి తయారు చేయాలని పంచాయతీ రాజ్, రూరల్ డెవలప్‌మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎమ్. దానకిషోర్ ఆదేశించారు. మంగళవారం కమిషనర్ డి. దివ్యతో కలిసి రాష్ట్రంలోని అన్ని జిల్లాల, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రతి గ్రామపంచాయతీలోని అన్ని శాఖల ద్వారా పూర్తి సమాచారం సేకరించి ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఇందులో గుర్తించిన అంశాల ఆధారంగా 2026 నుండి 2029 వరకు రాబోయే 3 సంవత్సరాల సమగ్ర అభివృద్ధి ప్రణాళికలు తయారు చేయాలని చెప్పారు. విబిజిరామ్ కింద పెద్ద ఎత్తున ఫార్మ్ పాండ్స్ గుర్తించి వెంటనే పనులు ప్రారంభించాలని సూచించారు. ఫార్మ్ పాండ్స్ ద్వారా భూగర్భ జలాలు పెరగడమే కాకుండా చేపల పెంపకం ద్వారా రైతులు ఆదాయాన్ని పెంచుకోవచ్చన్నారు. ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు నిర్మించేలా పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. పెద్దపల్లి ఎంపిడిఒ కార్యాలయం నుండి ఈ కాన్ఫరెన్స్‌లో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కొప్పుల శ్రీనివాస్, మండల పంచాయతీ అధికారి బి. కిరణ్, ఏపిఎమ్ శాంతి శైలజ, ఏపిఒ రమేష్, మిషన్ భగీరథ ఇంట్రా ఏఈఈ అభిషేక్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ హయాంలో రెచ్చిపోతున్న మట్టి మాఫియా

అక్రమ మట్టి తవ్వకం వల్లనే ఏర్పడ్డ కుంట విద్యార్థుల ప్రాణం తీసింది
చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ ఆరోపణ

మల్యాల ,ప్రభాతవార్త:



కాంగ్రెస్ హయాంలో అక్రమ మట్టి దోపిడీ విచ్చలవిడిగా సాగుతుందని , అక్రమంగా మట్టి తవ్వకం వల్లనే ఏర్పడ్డ కుంటలో మునిగి మల్యాల లో ఇద్దరు విద్యార్థులు మృతి చెందారని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ ఆరోపించారు, హాస్టల్ వెనుక కుంట సహజంగా ఏర్పడ్డది కాదని, మట్టి దోపిడీదారులు అక్రమంగా మట్టిని తరలించడం వల్లనే భారీగా గుంత ఏర్పడి భారీ వర్షాలకు ప్రమాదకరంగా నీరు చేరి కుంటగా మారిందని అన్నారు, ఈ ప్రాంతంలో కొందరు అక్రమంగా మట్టి తవ్వకాలు జరిపారని వస్తున్న ఆరోపణపై అధికారులు సమగ్ర విచారణ జరిపి, బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు, హాస్టల్ వెనుక ప్రమాదకరమైన ప్రాంతం ఉన్నప్పటికీ కనీసం కంచ ఏర్పాటు చేయకపోవడం హెచ్చరిక బోర్డులు లేకపోవడం విద్యార్థుల పై పర్యవేక్షణ లేకపోవడం అధికార ఘోర వైఫల్యం అని ఆయన విమర్శించారు, గురుకులాలలో వసతి గృహాల్లో విద్యార్థులకు భద్రత కరువై ప్రాణాలు పోతున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, వృత్తుల కుటుంబాలకు 50 లక్షల చొప్పున ఎక్స్గ్రేషియా కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం అందించి ఆదుకోవాలని ఆయన కోరారు, అంతేకాకుండా ఆక్రమం మట్టి తవ్వకాలపై పూర్తిస్థాయిలో ప్రత్యేక దర్యాప్తు చేయాలని, మట్టి అక్రమార్కుల వెనుక పాత్రధారులు సూత్రధారులపై విచారణ చేపట్టి, ప్రభుత్వం హామీలకే పరిమితం కాకుండా బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

ప్రజల భాగస్వామ్యంతోనే. గ్రామాల అభివృద్ధి

రామడుగు, ప్రభాతవార్త:



గ్రామాల అభివృద్ధి చెందాలంటే ప్రజల బాధ్యత ఉండాలని రామడుగు ఎంపీడీవో రాజేశ్వరి అన్నారు. మండలంలోని షానగర్ గ్రామపంచాయతీలో మంగళవారం గ్రామ సర్పంచ్ గునుకొండ శైలజ అధ్యక్షతన ఏర్పాటుచేసిన గ్రామ సభ కు హాజరై ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. వర్షా బావ పరిస్థితి దృశ్య రైతులు నీటిని కాపాడుకోవాలి కోరారు. ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవడం తమమైన మార్గమని తెలిపారు. ప్రణాళిక బద్ధంగా నిధులను సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గునుకొండ శైలజ, మాజీ సర్పంచ్ గునుకొండ అశోక్ కుమార్, ఉప సర్పంచ్ చిరుత అంజయ్య వార్డు సభ్యులు పల్లపెల్లి పుష్పలత, సైన్ల స్వప్న, పెంటి శంకర్, కొత్త రమ్యకృష్ణ పంచాయతీ కార్యదర్శి మధుసూదన్, ఏఈఓ అర్చన తదితరులు పాల్గొన్నారు.

పుట్టిన బిడ్డకు తల్లిపాలతోనే ఇమ్యూనిటీ పవర్

మల్యాల,ప్రభాతవార్త:



పుట్టిన బిడ్డకు తల్లిపాలు తాగించడం వల్లనే ఇమ్యూనిటీ పవర్ పెరుగుతుందని మల్యాల ఐ సి డి ఎస్, సి డి పి ఓ వీరలక్ష్మి అన్నారు, మంగళవారం తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా మండలంలోని రాజారంలో అవగాహన ర్యాలీ నిర్వహించి తల్లిపాల ప్రాముఖ్యతపై వివరించారు, ఈ సందర్భంగా అంగన్ వాడి కేంద్రాలలో చిన్నారులకు అక్షరాభ్యాసాలను అన్నప్రాసనాలు నిర్వహించారు, కార్యక్రమంలో సర్పంచ్ గుర్రం విజయ్ కుమార్, ఉప సర్పంచ్ బక్క శెట్టి శ్రీనివాస్, సూపర్వైజర్ శారద, అంగన్వాడి టీచర్లు కృష్ణవేణి ,భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

తాటిపల్లిలో తూము గేటు ధ్వంసం

మల్యాల, ప్రభాతవార్త:



మల్యాల మండలంలోని తాటి పల్లి శివారులో వరద కాలువ ద్వారా చెరువు నింపే తూము వద్ద గెట్ వాల్ ను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారని దీనివల్ల చెరువు నిండక పరిసర ప్రాంతాల రైతులకు తగినంత నీరు అందకుండా ఇబ్బందులు ఎదురయ్యే అవకాశాలు ఉన్నాయని బిజెపి మల్యాల ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు సుంకే పాక ట్రైటాస్ తెలిపారు. గెట్ వాలు ధ్వంసం కావడం వల్ల నీటి ప్రవాహం తగ్గిపోయి సాగునీరుకు చెరువుకు ఆటంకం కలుగుతుందన్నారు. సంబంధిత అధికారులు వెంటనే దీనిపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

నోట్‌బుక్స్ అందజేసిన చేసి మాజీ ఎంపిటిసి గొల్ల సునంద గట్టయ్య

చొప్పదండి,ప్రభాతవార్త:



ఆర్నకొండ గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థుల కోసం నోట్బుక్స్ అవసరం ఉన్నదని ప్రిన్సిపాల్ తెలియజేయగానే అందజేసిన మాజీ ఎంపీటీసీ సభ్యులు గొల్ల గట్టయ్య మంగళవారం పాఠశాలలో విద్యార్థులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల అధ్యక్షులు మొగిలి మహేష్ మాట్లాడుతూ భవిష్యత్తులో విద్యార్థుల కోసం ఎలాంటి సహాయ సహకారాలైన అందించడానికి భారతీయ జనతా పార్టీ ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, మాజీ మండల అధ్యక్షులు సింగిరెడ్డి భూమిరెడ్డి స్థానిక బూత్ అధ్యక్షులు దామెర మధుసూదన్ రెడ్డి చీకట్ల శ్రీకాంత్ తాళ్లపల్లి రవి, చాతర్ల శ్రీనివాస్పాలోజి వెంకటరమణ, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రామ రైతుల సంక్షేమం పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తా

సింగిల్ విండో డైరెక్టర్ కిష్టారెడ్డి

చొప్పదండి,ప్రభాతవార్త:



చాకుంట గ్రామంలో ని రైతుల సంక్షేమం పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తూ, సహకార సంఘంలో వారి అవసరాలను తీర్చేందుకు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, సహకార సంఘం చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ల సహకారంతో రైతుల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతానని చొప్పదండి సింగిల్ విండో డైరెక్టర్ గంకిడి కిష్టారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం చాకుంట గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ పురం ఇందిర రాజేశం, నాయకులు కూడిదల రాజేష్ ల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా కిష్టారెడ్డి మాట్లాడుతూ రైతులకు అందే సంక్షేమ పథకాలను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా అందేందుకు ధనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. సహకార సంఘంలో చాకుంట గ్రామానికి చెందిన రైతాంగ సమస్యలను పాలకవర్గం దృష్టికి తీసుకు వెళ్లడమే కాకుండా, సహకార సంఘంలో గ్రామ రైతులకు అందే పథకాలను కూడా అందించేందుకు నిస్వార్థంగా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు.



విద్యార్థి దశ నుండే నాయకత్వ లక్షణాలపై అవగాహన పెంచుకోవాలి

ఆల్ ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్‌రెడ్డి

మల్యాల, ప్రభాతవార్త:



చదువుతోపాటు విద్యార్థులు చిన్నతనం నుండే నాయకత్వ లక్షణాలను అలవర్చుకునేందుకు అవగాహన చెందాలని ఆల్ ఫోర్స్ విద్యా సంస్థల అధినేత నరేందర్ రెడ్డి అన్నారు, మంగళవారం మల్యాల లోని ఆల్ ఫోర్స్ పాఠశాలలో నాయకత్వం, ఎన్నికైన విద్యార్థులకు పదవి స్వీకారం బ్యాడ్జీల అందజేత కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు, నేటి బాలలే రేపటి పౌరులని చిన్నతనం నుండే నాయకత్వ లక్షణాలను నేర్చుకోవాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు, పాఠశాలలో విద్యార్థులచే నాయకత్వ పదవి స్వీకార కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు, కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రైన్ కోట్ లు పంపిణి చేసిన సర్పంచ్

రామడుగు, ప్రభాతావార్త :



రామడుగు గ్రామ యువ సర్పంచ్,ప్రజా సేవకుడు మహమ్మద్ మొహీజ్ ఆధ్వర్యంలో తన స్వంత ఖర్చులతో గ్రామంలో నిరంతరం శ్రమిస్తున్న గ్రామ పంచాయతీ సిబ్బంది కార్మికులకు వర్షాకాల ప్రభావం దృష్ట్యా వారికి ఇబ్బంది కలగకుండా వారి సౌకర్యార్థం రైన్ కోట్ లను మంగళవారం నాడు పంపిణి చేశారు.పంచాయతీ కార్మికులు సర్పంచ్ కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మహమ్మద్ మొహీజ్ పాటు ఉప సర్పంచ్ పెండోట రాజు, కార్యదర్శి శ్రీనివాస్ పాలకవర్గం వార్డు సభ్యులు మామిడి దిలీప్ కుమార్,ఆరీఫ్,రాగం స్వప్న రవి,కర్నె శ్రీలత శ్రీనివాస్,కారుపాకల నరేష్,మామిడి శ్రవణ్ ,సిరికొండ పల్లవి సాయి తేజ,నీలం అరుణ లక్ష్మణ్, సామంతుల సుజాత తిరుపతి,చంద అనిల్, మ్యాదారం అర్చన అనిల్, సిరిగిరీ వెంకటేశం,మామిడి కుమార్ గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమ మట్టి తరలింపు దారులపై చర్యలు తీసుకోవాలి

మల్యాల, ప్రభాతవార్త :

మల్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ సమీకృత వసతి గృహానికి చెందిన ఇద్దరు విద్యార్థులు నీటి కుంటలో పడి మృతి చెందడం విచారకరమని, ఈ సంఘటనపై అధికారులు సమగ్ర విచారణ జరిపించి అక్రమంగా మట్టిని తరలించి కుంట లోతుకు కారకులైన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని బిజెపికి చెందిన మల్యాల తాజా మాజీ ఎంపీటీసీ రాచర్ల రమేష్ డిమాండ్ చేశారు, అక్రమంగా మట్టి తరలింపు నకు పాల్పడిన వారి పట్ల, వారికి సహకరించిన అధికారులు ఎవరన్నది గుర్తించి బాధిత కుటుంబాలకు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు, అంతేకాకుండా మండలంలో అక్రమంగా మట్టి తరలింపు జోరుగా సాగుతుందని, ఎటువంటి అనుమతులు లేకుండా మట్టి తరలింపు నిరాటంకంగా సాగుతుందని పట్టించుకోవాల్సిన సంబంధించిన రెవెన్యూ , ఇరిగేషన్ అధికారులు నిరక్ష్యంగా వ్యవహరించడం వల్లనే ఈ సంఘటన చోటు చేసుకున్నాయని ఆరోపించారు.

58 మంది రైతుల ఖాతాల్లో రూ.52 లక్షలు జమ

- వేములవాడలో సంబరాలు
- ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చొరవతో తీరిన ధాన్యం కష్టాలు
- సీఎం రేవంత్, ఉత్తమ్ చిత్రపటాలకు పాలాభిషేకం

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



ధాన్యం కొనుగోళ్లలో తలనెత్తిన సమస్య తొలగిపోయి, రైతుల ఖాతాల్లోకి నిధులు జమ కావడంతో రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. వేములవాడ గ్రామీణ మండల పరిధిలోని నూకలమర్రి, మరిపల్లి, మల్లారం గ్రామాలకు చెందిన 58 మంది రైతులకు సంబంధించిన రూ.52 లక్షల వడ్ల డబ్బులు వారి ఖాతాల్లో నేరుగా జమ అయ్యాయి. ధాన్యం కొనుగోళ్ల సమస్య తీరడంతో వేములవాడ గ్రామీణ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సోయినేని కరుణాకర్ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని స్థానిక తెలంగాణ చౌక్ వద్ద కాంగ్రెస్ శ్రేణులు, రైతులు సంబరాలు నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌరసరఫరాల శాఖమంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చిత్రపటాలకు నాయకులు, రైతులు ఘనంగా పాలాభిషేకం చేసి తమ కృతజ్ఞతలు చాటుకున్నారు.గత రెండు నెలలుగా నూకలమర్రి, మరిపల్లి, మల్లారం గ్రామాలకు చెందిన 58 మంది రైతులు ధాన్యం డబ్బులు రాక తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కొనుగోళ్ల ప్రక్రియలో జరిగిన అక్రమాలు,కుంభకోణం వల్ల వడ్ల డబ్బులు నిలిచిపోగా, స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవ చూపి మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డితో మాట్లాడారు. ఫలితంగా పౌరసరఫరాల శాఖ అధికారులు తక్షణమే స్పందించి రైతుల ఖాతాల్లో నేరుగా డబ్బులు జమ చేశారు. క్షీ రాభిషేకం అనంతరం కాంగ్రెస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి వకుళాభరణం శ్రీనివాస్ మాట్లాడుతూ, రైతుల కష్టాన్ని గుర్తించి వేగంగా స్పందించిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఆ తర్వాత వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు మాట్లాడుతూ, బిజెపి, బిఆర్ఎస్ నాయకులు రైతులను కేవలం తమ రాజకీయ ప్రయోజనాల కోసమే ధర్నాల పేరుతో వాడుకున్నారని విమర్శించారు. ప్యాక్స్ చైర్మన్‌గా ఉన్న బిఆర్ఎస్ నాయకుడు కలెక్టర్ వద్ద రూ.70 లక్షలు ఉన్నాయని చెప్పి, ఆ తర్వాత ముఖం చాటేసి పూర్తి బాధ్యతారాహిత్యంగా వ్యవహరించారని మండిపడ్డారు. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కృషి వల్లనే రైతులకు పూర్తి న్యాయం జరిగిందని కొనియాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి రైతు సంక్షేమానికి ప్రాధాన్యమిస్తోందని, ప్రతిపక్షాల కుట్రలను తిప్పికొడుతూ సంక్షేమాన్ని కొనసాగిస్తుందని నాయకులు స్పష్టం చేశారు.కాంగ్రెస్ రూరల్ మండల అధ్యక్షుడు సోయినేని కరుణాకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి వకుళాభరణం శ్రీనివాస్, బీసీ సెల్ అధ్యక్షుడు వంగపల్లి మల్లేశం, మల్లారం మాజీ ఎంపీటీసీ సంగెం వీరారెడ్డి, పరశరాములు, రోమాల ప్రవీణ్, మల్లేశం, ఎల్లగౌడ్ తదితరులతో పాటు వివిధ గ్రామాల సర్పంచులు, మండల కాంగ్రెస్ నాయకులు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

నీలోజిపల్లి ఆర్ అండ్ ఆర్ కాలనీ ప్రజల దాహార్తికి చెక్

సర్పంచ్ భాస్కర్ చొరవ తో 6వ వార్డుకు మిషన్ భగీరథ నీరు

బోయిన్ పల్లి, ప్రభాతవార్త:



నీలోజిపల్లి గ్రామంలోని ఆర్ అండ్ ఆర్ కాలనీలోని 6వ వార్డు ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా మిషన్ భగీరథ పైప్‌లైన్ సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆర్ అండ్ ఆర్ కాలనీ ఏర్పడి చాలా సంవత్సరాలు గడిచినప్పటికీ గత పాలకవర్గం ఈ ప్రాంతానికి మిషన్ భగీరథ పైప్‌లైన్ ఏర్పాటు చేయకపోవడంతో ప్రజలు తాగునీటి కోసం నిత్యం అవస్థలు పడాల్సి వచ్చింది.అయితే, ఈ సమస్య నూతన సర్పంచ్ అనుముల భాస్కర్ దృష్టికి వచ్చిన వెంటనే స్పందించిన ఆయన, అధికారులతో సమన్వయం చేసి యుద్ధ ప్రాతిపదికన మిషన్ భగీరథ పైప్‌లైన్ పనులను పూర్తి చేయించి, ప్రతి ఇంటికి స్వచ్ఛమైన మిషన్ భగీరథ తాగునీరు అందేలా చర్యలు చేపట్టారు.దీంతో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న 6వ వార్డు ప్రజల కల నెరవేరింది. ఇంటింటికీ మిషన్ భగీరథ నీరు రావడంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తూ సర్పంచ్ అనుముల భాస్కర్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.గ్రామాభివృద్ధే లక్ష్యంగా ప్రజల సమస్యలను వెంటనే గుర్తించి పరిష్కరించే నాయకత్వాన్ని సర్పంచ్ అనుముల భాస్కర్ మరోసారి చాటిచెప్పారని గ్రామ పెద్దలు, యువత, మహిళలు కొనియాడారు. “ప్రజల అవసరాలే మా ప్రాధాన్యత“ అనే నినాదంతో గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తూ ప్రతి వార్డులో మౌలిక వసతుల కల్పనకు ఆయన కృషి కొనసాగిస్తున్నారని గ్రామస్థులు అభినందించారు. ఈ అభివృద్ధి కార్యక్రమం నూతన గ్రామ పాలనకు నిదర్శనమని స్థానికులు పేర్కొన్నారు.

రైతుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూనే ఉంటాం

రైతుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూనే ఉంటాం

బిజెపి రాష్ట్ర నాయకులు వికాస్ రావు

ధాన్యం కొనుగోలు సమస్య పరిష్కారంపై బిజెపి నాయకుల సంబరాలు

వేములవాడ టౌన్, ప్రభాతవార్త:



ధాన్యం కొనుగోళ్ల సమస్య పరిష్కారమై 58 మంది రైతుల ఖాతాల్లో రూ.52 లక్షలు జమ కావడంతో వేములవాడ తెలంగాణ చౌక్‌లో బిజెపి నాయకులు కార్యకర్తలు టపాసులు కాల్చి, స్వీట్లు పంచుతూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి వేములవాడ నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జి చెన్నమనేని వికాస్ రావు హాజరై మాట్లాడుతూ రైతుల కోసం నిరంతరం పోరాడే పార్టీ భారతీయ జనతా పార్టీ అని ఆయన పేర్కొన్నారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం బీజేపీ నాయకులు చేపట్టిన నిరసనలు, అరెస్టులు ఫలితంగానే నేడు 58 మంది రైతుల ఖాతాల్లో రూ.52 లక్షలు జమయ్యాయని ఆయన అన్నారు. రైతులకు న్యాయం జరిగే వరకు బీజేపీ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ సంబరాల్లో బీజేపీ రూరల్ మండల అధ్యక్షుడు బూరుగుపల్లి పరమేష్ , అర్బన్ అధ్యక్షుడు బుర్ర శేఖర్ గౌడ్ తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, కౌన్సిలర్లు, పాల్గొన్నారు.

యువకులు క్రీడలో రాణించాలి

ప్రభాతవార్త ,కోనరావుపేట :

యువకులు క్రీడలో నైపుణ్యం వహించి రాష్ట్రస్థాయికి ఎదగాలి అని కొనరావుపేట సర్పంచ్ మస్కూరి కాశిరామ్ అన్నారు మంగళవారం గ్రామపంచాయతీ ఆవరణలో ఇటీవల జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో జావెలిన్ త్రో విభాగంలో ప్రథమ స్థానం సాధించిన కొనరావుపేట గ్రామానికి చెందిన ఇల్లందుల మనోజ్ కుమార్ ను ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడు తూ ఇలాంటి విజయాలను మండల యువత సాధించి మండలానికి, జిల్లాకు మంచి పేరు తీసుకు రావాలని సూచించారు ఈ కార్యక్రమం లో, ఎ ముదం సత్యం, గ్రామ నాయకులు బోయిని లింబాద్రి పాల్గొన్నారు.



వేములవాడ వార్త

తల్లిపాలతోనే పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యం

సర్పంచ్ కటకం మల్లేశం

చందుర్తి,ప్రభాతవార్త:



తల్లిపాలతోనే పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని పుట్టిన గంటలోనే శిశువుకు తల్లిపాలు పట్టించాలని బండపల్లి సర్పంచ్ కటకం మల్లేశం అన్నారు.చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో 2వ అంగన్వాడి కేంద్రం లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని మంగళ వారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లులు గర్భిణీగా ఉన్నప్పటినుండి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బిడ్డ పుట్టిన వెంటనే మొదటి ముర్రిపాలు పట్టించాలన్నారు. ముర్రుపాలలో బిడ్డకు జీవితానికి సరిపడా వ్యాధి నిరోధక శక్తిని ఇస్తుందన్నారు. అలాగే చిన్నారుల కు అన్నప్రాసన నిర్వహించారు.అనంతరం బాలామృతం పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచి పల్లపు ఇసాక్ పంచాయతీ కార్యదర్శి పర్శరాములు, అంగన్వాడీ ఉపాధ్యాయులు బుర్ర రేణుక,న్యాత పద్మ, వార్డు సభ్యులు లింగంపల్లి బాబు, మ్యాకల హన్మంత్, న్యాత సుమన్, గడ్డం రాజిరెడ్డి,తల్లులు,గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

దేశాయి పల్లి లో వర్ష ప్రభావానికి బీర తోట రైతుకు తీవ్ర నష్టం

లక్ష రూపాయల నష్టం జరిగినట్టు తెలిపిన రైతు

బోయిన్‌పల్లి,ప్రభాతవార్త:



బోయిన్ పల్లి మండలంలోని దేశాయి పెళ్లి గ్రామంలో అర్ధరాత్రి కురిసిన వర్షానికి భీర తోట రైతు మాడిశెట్టి గంగయ్య కు లక్ష రూపాయల నష్టం జరిగినట్టు తెలిపారు.ఈ సందర్భంగా రైతు మాడిశెట్టి గంగయ్య మాట్లాడుతూ గత కొంతకాలంగా తీవ్ర ఇబ్బందులు పడి బీర తోటను సాగు చేశానని కోతకు వచ్చిన సమయానికి భారీ వర్షం తీవ్ర నష్టాన్ని మిగిల్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ శాఖ రాష్ట్ర ప్రభుత్వం తనను ఆదుకోవాలని ఒక ప్రకటనలో కోరారు.

పారిశుద్ధకార్మిక అవతారమెత్తిన వార్డుసభ్యుడు

వార్డును శుభ్రం చేసిన వార్డుమెంబర్

కోనరావుపేట రూరల్, ప్రభాతవార్త:



మండలంలోని మల్కపేట గ్రామంలో 5వ వార్డు మెంబర్ పరుశరాములు తానే స్వయంగా వార్డును శుభ్రం చేశారు. వార్డులో పేరుకుపోయిన సమస్యలపై స్థానిక సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా పట్టించుకోక పోవడంతో వార్డులోని పిచ్చిమొక్కలను తొలగించి, గడ్డిపై మందను పిచికారి చేసినట్లు తెలిపారు. పిచ్చి మొక్కలతో దోమలు వ్యాప్తి చెంది వార్డు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడడంతో తానే స్వయంగా పనులు నిర్వహించనని తెలిపారు. వార్డు సభ్యుడు పరుశరాములును వార్డు ప్రజలతో పాటు గ్రామస్థులు అభినందించారు.

ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

మంథని ప్రభాతవార్త:



మహిళలు, బాలికలు ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ సమతుల్యతాహారాన్ని తీసుకోవాలని ఎన్జీవో సుబ్రహ్మణ్యం ఎడ్యుకేషన్ చారిటబుల్ ట్రస్ట్ హెల్త్ సూపర్వైజర్ దేవళ్ల మమత అన్నారు. మంగళవారం మంథని మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ మైనారిటీ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు, బాలికలు వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు తప్పనిసరిగా సమతుల్యత పాటించే విధంగా ఆహారాన్ని తీసుకోవాలని వారు సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రతతో అనారోగ్యం పాలు కాకుండా ఆరోగ్యవంతంగా ఉండవచ్చు అన్నారు. మహిళలు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని దీనితో వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు పాటించవచ్చు అన్నారు. ఆరోగ్యవంతమైన జీవితం మహిళలకు తప్పనిసరి అని మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే ఆ కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందన్నారు. విద్యార్థినిలు చిన్నప్పటినుండే పరిశుభ్రతను పాటించాల న్నారు. పరిసరాల పరిశుభ్రత తో పాటు వ్యాయామం చిన్నతనం నుండి బాలికలు అలవాటు చేసుకోవాలన్నారు. చిన్నతనం నుండి ఆరోగ్యాన్ని ఉంటేనే బాలికలు భవిష్యత్ లో ఆరోగ్యంగా ఉంటారన్నారు. బాలికలు మహిళలు ఆరోగ్యానికి నిరక్ష్యం చేయకుండా ప్రతిరోజు ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడిపే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ వనిత, పాఠశాల ప్రిన్సిపాల్ స్వరూప,ఉపాధ్యాయులు సబిత, రజిత, రాజేశ్వరి, సుజాత, తస్లిమా, సోని, స్వప్న, తయ్యభా తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

రామగిరి ప్రభాతవార్త



ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన మైల గాని కిరణ్ కుటుంబ సభ్యులను మంగళవారం రామగిరి కారు డ్రైవర్స్ అసోసియేషన్ఆధ్వర్యంలో పరామర్శించారు. ఈ సందర్భంగా రామగిరి కారు అసోసియేషన్ అధ్యక్షుడు మనోజ్, వైస్ ప్రెసిడెంట్ గాజుల అరుణ్, క్యాషియర్ కుంట రవి వర్మ, తోపాటు తోటి కారు డ్రైవర్స్ ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులకు 15 వేల 500 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో కిరణ్ మృతి కుటుంబ సభ్యులకు తీరని లోటని తోటి డ్రైవర్ గా అందరితో కలివిడిగా ఉండేవాడని కిరణ్ మృతిని జీర్ణించుకోలేకపో తున్నామని వారి కుటుంబ సభ్యులకు మా తరపున అండగా ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్స్ రాకేష్, సతీష్, మనోజ్, కర్ణాకర్, మహేష్, శీను, అవినాష్, అజయ్, వంశీ సాగర్, మురళి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ముత్తారం సూపరింటెండెంట్‌గా ఎన్.సురేష్ కుమార్

ముత్తారం, ప్రభాతవార్త:

ముత్తారం మండల ప్రజా పరిషత్ కార్యాలయ సూపరింటెండెంట్‌గా ఎన్.సురేష్ బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం కమాన్‌పూర్‌లో సూపరిం టెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న సురేష్ కుమార్‌ను ఉన్నతాధికారుల ఉత్తర్వుల మేరకు ముత్తారం సూపరింటెండెంట్‌గా నియమించారు. గతంలో ఇక్కడ ఎంపిడిఓగా పని చేసిన ఆయన ఇదే మండలానికి సూపరిం టెండెంట్‌గా రావడం విశేషం. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఆయనను ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.

నేడు మంథనిలో గంగమ్మ తల్లి బోనాల జాతర

మంథని రూరల్ ప్రభాత వార్త:

గంగపుత్రుల కుల దైవమైన గంగమ్మ తల్లి బోనాల జాతరను మంథని గంగపుత్ర (బెస్త) సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించనున్నట్లు గంగపుత్ర బోనాల జాతర నిర్వహణ కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మంథని మున్సిపల్ పరిధిలోని బోయినిపేట నాగులమ్మ గుడి వద్ద నుండి గంగపుత్ర బోనాల జాతర ప్రారంభమవుతుందని మంథని గోదావరి నది తీరం వరకు సాగే బోనాల జాతరలో భక్తులు పెద్ద ఎత్తున బోనాల సమర్పించుకుని గంగమ్మ తల్లికి పూజలు నిర్వహించాలని గంగపుత్ర బోనాల జాతర నిర్వహణ కమిటీ సభ్యులు గంధం వెంకటస్వామి అంబటి సతీష్, అంకరి శివ మురళి, అంబటి శ్రీనివాస్, బోయిని నారాయణ తో పాటు తదితరులు పేర్కొన్నారు. ఈ జాతరకు అతిరథ మహారథులు, మంథని నియోజకవర్గ గంగపుత్ర కులబాంధవులు పెద్ద ఎత్తున హాజరై అమ్మవారి ఆశీస్సులు తీసుకోవాలని గంగపుత్ర (బెస్త) సంఘం మంథని కోరింది.

టి వర్క్స్ క్రీడలలో చాంపియన్‌గా నిలిచిన గుంజపడుగు పాఠశాల

మంథని రూరల్ ప్రభాతవార్త:



గత వారం రోజులుగా మంథని క్రీడామైదానంలో టి ఫైబర్, డ్రీమ్ స్టార్ట్ రైస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వివిధ క్రీడాంశాలలో జడ్పీహెచ్ఎస్ గుంజపడుగు పాఠశాల విద్యార్థులు ఘన విజయం సాధించారు. కబడ్డీ, కోకో, క్యారమ్,చెస్ లలో విజయం సాధించి గ్రౌండ్ గేమ్స్ లో మండల ఓవరాల్ చాంపియన్షిప్ ను కైవసం చేసుకున్నారు.శ్రీలక్ష్మీ భారతి ఫంక్షన్ హాల్లో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర ఐటి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా విజయతలకు బహుమతులు అందజేశారు. బహుమతులు పొందిన విద్యార్థులు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, మండల విద్యాధికారి దాసరి లక్ష్మి ఫిజికల్ డైరెక్టర్ సమ్మయ్య , ఉపాధ్యాయ బృందం,గ్రామస్తులు అభినందించారు.

విబిజి రామ్ జి జలసిరిపై సమీక్ష సమావేశం

రామగిరి ప్రభాతవార్త



వి బి జి రామ్ జలసిరిపై రామగిరి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఐకెపి సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా డిప్యూటీ సీఈవో ఆకుల సంజీవరావు హాజరై కార్యక్రమం పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో జలసిరి కార్యక్రమాన్ని వేగవంతంగా అమలు చేయాలని నిర్దేశిత లక్ష్యాలను సకాలంలో పూర్తి చేసేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ప్రతి గ్రామంలో చేపట్టిన పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పరిశీలించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ శైలజరాణి,సూపరింటెండెంట్ ఉమేష్, ఏపిఎం పద్మ, జూనియర్ అసిస్టెంట్ లు ఎండీ షరీఫ్, స్వరూప, సిసి లు శంకర్, శ్రీధర్ మరియు పంచాయతీ సెక్రటరీ లు, ఫీల్డ్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు.

మంథని వార్త



ఆయిల్ పామ్ అంతర పంటలతో రైతులకు నిరంతర ఆదాయం

మండల వ్యవసాయ అధికారి జె. అనూష

ఆయిల్ పామ్ తోటను క్షేత్ర స్థాయిలో సందర్శిస్తున్న ఏఓ



ముత్తారం, ప్రభాతవార్త: ఆయిల్ పామ్ అంతర పంటలతో రైతులకు నిరంతర ఆదాయం లభిస్తుందని మండల వ్యవసాయ అధికారి జె.అనూష తెలిపారు. మంగళవారం ముత్తారం మండలం మైదంబండ గ్రామానికి చెందిన రైతు బియ్యని లింగం సాగు చేస్తున్న ఆయిల్ పామ్ తోటను పరిశీలించారు. ఆయిల్ పామ్ మొక్కలు పూర్తిగా పెరిగే ప్రారంభ సంవత్సరాల్లో ఖాళీ స్థలాన్ని సద్వినియోగం చేసుకుంటూ అంతర పంటలు సాగు చేయడం ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చని సూచించారు. ఆయిల్ పామ్ తోటల్లో కంది, పెసర, మినుము వంటి పప్పుధాన్య పంటలతో పాటు నువ్వులు, పొద్దుతిరుగుడు వంటి నూనెగింజల పంటలు, అలాగే కాకర, బీరకాయ, సొరకాయ, బెండకాయ వంటి కూరగాయ పంటలను అంతర పంటలుగా సాగు చేయడం వల్ల రైతులకు ఏడాది పొడవునా ఆదాయం లభిస్తుందని తెలిపారు. నేల సారవంతత మెరుగుపడటంతో పాటు ఖాళీ భూమి సద్వినియోగం అవుతుందని వివరించారు. ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగు, డ్రిప్ ఇరిగేషన్‌పై రాయితీలు అందిస్తున్నందున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆయిల్ పామ్ సాగు, అంతర పంటల ఎంపిక, సాంకేతిక సూచనల కోసం రైతులు వ్యవసాయ శాఖ లేదా ఉద్యానవన శాఖ అధికారులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏఈఓలు) బి. శశిధర్, మనీషా పాల్గొన్నారు.

రెయిన్ కోట్లు, గొడుగులు పంపిన చేసిన సర్పంచ్

రామగిరి ప్రభాతవార్త



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ సిబ్బందికి మంగళవారంరెయిన్ కోట్లు, గొడుగులను సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు పంపిణీ చేసారు. వర్షాకాలం కావడంతో గ్రామపంచాయతీ సిబ్బందికి ఇబ్బందులు కావద్దని ఉద్దేశంతో వీటిని పంపిణీ చేయడం జరిగింది. వర్షాకాలంలో సిబ్బంది ఇబ్బందులు పడకుండా ఉండేందుకు గ్రామ సర్పంచ్ రెయిన్‌కోట్లు, గొడుగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, వర్షాల కారణంగా సిబ్బంది ఇబ్బందులు ఎదుర్కోకుండా అవసరమైన రక్షణ సామగ్రిని అందించడం తమ బాధ్యతని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ సర్పంచ్‌కు సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ గంగుల సంతోష్ పాల్గొన్నారు.

ఈ నెల 6న మండల స్థాయి సమావేశం

ఎంపిడిఓ ప్రవీణ్ కుమార్

ముత్తారం, ప్రభాతవార్త:

ఈ నెల 6న ముత్తారం మండల ప్రజా పరిషత్ సమావేశం మందిరంలో మండల స్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ ప్రవీణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని సర్పంచ్‌లు, అన్ని శాఖల అధికారులు ఈ సమావేశానికి సకాలంలో హాజరై మండల స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన ఆ ప్రకటనలో కోరారు.

కాళేశ్వరం ప్రాజెక్టుపై అసత్య ప్రచారం మానుకోవాలి

గొల్లపల్లి, ఆగస్టు 4 (ప్రభాతవార్త):



కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ నాయకులు అసత్య ప్రచారం మానుకుని రాష్ట్ర అభివృద్ధి పై దృష్టి సారించాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. గొల్లపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ బ్యారేజ్ వద్ద రెండు పిల్లర్లు కుంగిపోవడాన్ని మొత్తం కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిపోయిందని ప్రచారం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలను తప్పుదోవ పట్టించేలా అసత్య ప్రచారాలు చేయడం మానుకుని రాష్ట్ర అభివృద్ధిపై దృష్టి సారించాలని అన్నారు.ఎల్లంపల్లి ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిందని చెప్పడం వాస్తవాలకు విరుద్ధమని, 2004లో కాంగ్రెస్-టీఆర్ఎస్ (ప్రస్తుత బీఆర్ఎస్) సంకీర్ణ ప్రభుత్వ హయాంలోనే ఎల్లంపల్లి ప్రాజెక్టుకు శంకుస్థాపన జరిగిందని గుర్తు చేశారు. ఆ సమయంలో ఆ నియోజకవర్గ ఎమ్మెల్యేగా కొప్పుల ఈశ్వర్ ఉన్నారని పేర్కొన్నారు.గత ఐదు రోజులుగా ప్రారంభమైన నంది మేడారం ప్రాంతంలోని నంది పంప్ హౌస్, గాయత్రి పంప్ హౌస్ కాళేశ్వరం ప్రాజెక్టు అనుబంధ లింక్-2 పరిధిలోని ఎల్లంపల్లి ప్రాజెక్టులో భాగమని కాంగ్రెస్ నాయకులు గుర్తించాలని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను బద్నాం చేసే ప్రయత్నాలు మానుకుని రాష్ట్ర అభివృద్ధిపై దృష్టి సారించాలని కోరారు.ఈ విలేఖరుల సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గోస్కుల జలంధర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాంపెల్లి హన్మండ్లు, మాజీ సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు నేరెళ్ల గంగారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ ఆవుల సత్యం, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ కనుకుట్ల లింగారెడ్డి, నాయకులు క్యాతం రవీందర్ రెడ్డి, ఎరవేని రమేష్, ఓరగంటి అశోక్ రావు, బలబక్తుల కిషన్, నల్ల శ్యామ్, అవారి చందు, ఆకుల నగేష్, శోభన్, క్యాస సతీష్, రత్నం,సోషల్ మీడియా కన్వీనర్ కోమల్ల జలంధర్, జనప వెంకటేష్, వీరస్వామి, మ్యాదరి రమేష్, భోనగరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

అన్నదాతకు ఎరువుల కష్టాలు

అధిక ధరలకు డీఏపీ,20.20 విక్రయం

సన్న వడ్ల విత్తనాలు ఆన్‌లైన్ చేయక రైతులకు నష్టం

గొల్లపల్లి, ఆగస్టు 4 (ప్రభాతవార్త):



ఇటీవల కురిసిన సమృద్ధి వర్షాలతో మండలంలోని చెరువులు, కుంటలు నిండుకుండలా మారడంతో రైతులు దుక్కులు దున్ని వరి నాట్లు వేసేందుకు ఉత్సాహంగా సిద్ధమవుతున్నారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు హెచ్చరించడంతో రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆరుతడి పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించింది. వ్యవసాయ అధికారులు గ్రామాల్లో సమావేశాలు నిర్వహించి ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని సూచించారు. అయితే అదృష్టవశాత్తూ వాతావరణ పరిస్థితులు అనుకూలించి విస్తారంగా వర్షాలు కురవడంతో రైతులు మళ్లీ వరి సాగు వైపు మొగ్గు చూపారు. ఈ పరిస్థితిని కొందరు ఫర్టిలైజర్ దుకాణదారులు అవకాశంగా మార్చుకుని రైతులను దోచుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రైతుల అవసరాన్ని ఆసరాగా చేసుకుని ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే డీఏపీ ఎరువుల బస్తాకు 1350/ రూపాయలకు విక్రయించాల్సి ఉండగా రూ.1800 నుండి 2000 వేల వరకు వసూలు చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే 2020 ఎరువుల పాత స్టాక్‌ను కొత్త ధరలకు విక్రయిస్తూ బస్తాకు సుమారు రూ.300 వరకు అదనంగా వసూలు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఎరువులు సమయానికి వేయకపోతే దిగుబడి తగ్గే అవకాశం ఉండడంతో గత్యంతరం లేక అధిక ధరలకు కొనవలసి వస్తుందని రైతులు ఆవేదన చెందుతున్నారు దీంతో వ్యవసాయ ఖర్చులు పెరిగి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు

సన్న వడ్ల విత్తనాలు ఆన్‌లైన్ చేయడం లేదని ఆరోపణలు

రాష్ట్ర ప్రభుత్వం సన్న వడ్ల సాగును ప్రోత్సహించేందుకు మద్దతు ధరతో పాటు క్వింటాలుకు రూ.500 బోనస్ ప్రకటించింది. అయితే ఈ బోనస్ పొందాలంటే విత్తనాల కొనుగోలు వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయడం తప్పనిసరి. కానీ కొంతమంది ఫర్టిలైజర్ దుకాణదారులు రైతులకు విత్తనాలు విక్రయించినప్పటికీ వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేయడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. దీంతో బోనస్ పొందే అర్హత కోల్పోయే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రైతులను దోపిడీ చేస్తున్న ఫర్టిలైజర్ దుకాణాలపై వ్యవసాయ శాఖ అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, బ్లాక్ మార్కెట్ విక్రయాలను అరికట్టడంతో పాటు సన్న వడ్ల విత్తనాల ఆన్‌లైన్ నమోదును తప్పనిసరిగా చేయించాలని రైతులు కోరుతున్నారు.

సహకార సంఘాల్లో ఎరువుల కొరరైతులకు అందుబాటు ధరల్లో ఎరువులు అందించాల్సిన సహకార సంఘాల్లో ఇప్పటికీ తగినంత నిల్వలు లేకపోవడంతో రైతులు ప్రైవేట్ దుకాణాలపై ఆధారపడాల్సిన పరిస్థితి నెలకొంది. వెంటనే సహకార సంఘాలకు అవసరమైన ఎరువులను సరఫరా చేసి, బ్లాక్ మార్కెట్‌పై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని రైతులు కోరుతున్నారు



నేను సన్నరకాల వడ్ల విత్తనాలు కొనుగోలు చేశాను ఆన్‌లైన్‌లో నమోదు చేయలేదు. దుకాణదారుడు వ్యవసాయ అధికారుల వద్దకు వెళ్లమన్నాడు. అధికారులు మాత్రం దుకాణదారుడే నమోదు చేస్తాడని చెప్పారు. ఇప్పటి వరకు నమోదు కాకపోవడంతో ప్రభుత్వం ప్రకటించిన రూ.500 బోనస్ కోల్పోయే పరిస్థితి వచ్చింది. అధికారులు వెంటనే స్పందించి వివరాలను నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలి

-ఆవుల సాయి రైతు గొల్లపల్లి

అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు

- మండల వ్యవసాయ అధికారి కరుణ

ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే ఎక్కువ ధరకు ఎరువులు విక్రయిస్తే సంబంధిత ఫర్టిలైజర్ దుకాణాలపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులు విక్రయించాలని, ఎవరైనా అధిక ధరలు వసూలు చేస్తే వెంటనే వ్యవసాయ శాఖకు సమాచారం ఇవ్వాలని రైతులకు సూచించారు. వారి పై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు

ఘనంగా ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు

పెగడపల్లి, ప్రభాతవార్త:



ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా మండలంలోని సుద్దపల్లి గ్రామం మొదటి అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరు నెలలు నిండిన చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించడంతో పాటు, ఏడు నెలల నుంచి మూడు సంవత్సరాల లోపు పిల్లలకు పోషకాహారాన్ని పంపిణీ చేశారు. తల్లిపాల ప్రాముఖ్యత, చిన్నారులకు సమతుల్య పోషకాహారం అందించాల్సిన అవసరంపై తల్లులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఐతర వేణి లక్ష్మణ్, పంచాయతీ కార్యదర్శి, సూపర్వైజర్ మహేశ్వరి, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి నిత్యావసర సరుకుల అందజేత

పెద్దపల్లి, ప్రభాతవార్త:



లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి రంగనాయక డిస్ట్రిక్ 320జి ఆధ్వర్యంలో క్లబ్ ఎక్స్‌నన్ చైర్ పర్సన్ పర్సన్ లయన్ బెల్లంకొండ జైపాల్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా పట్టణానికి చెందిన నీలం శ్యామల అనే నిరుపేద కుటుంబానికి ఒక నెలకు సరిపడా నిత్యవసర సరుకులను మంగళవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు లయన్ లింగాల తిరుపతి రెడ్డి, క్లబ్ సెక్రటరీ తాళ్ల మురళీకృష్ణ, క్లబ్ ఎక్స్‌నన్ చైర్ పర్సన్ జైపాల్ రెడ్డి, రూరల్ సర్వీసెస్ డిసి కొమ్ము కరుణాకర్, ఫాస్ట్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్ కొమ్ము సుధాకర్, నాగరాజు తదితరులున్నారు.

ధర్మపురి వార్త

తక్కువ నీటితో ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి

-జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్

పెగడపల్లి, ప్రభాతవార్త:



మండల రైతు వేదికలో నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వడ్డేపల్లి భాస్కర్ పాల్గొని రైతులకు పలు సూచనలు చేశారు. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని నీటి లభ్యతకు అనుగుణంగా పంటల సాగు ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. అధిక నీరు అవసరమయ్యే పంటలకు బదులుగా మొక్కజొన్న, కందులు, పెసలు, మినుములు, నువ్వులు వంటి తక్కువ నీటితో సాగయ్యే పంటలను సాగు చేయాలని, ప్రకృతి వ్యవసాయ పద్ధతులను విస్తృతంగా అవలంబించాలని రైతులకు సూచించారు.అనంతరం పెగడపల్లిలోని ఎరువుల విక్రయ కేంద్రాలను తనిఖీ చేసి, ఎంఆర్‌పీ కంటే అధిక ధరకు ఎరువులు విక్రయించవద్దని, రైతులకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని డీలర్లను ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఓ. శ్రీకాంత్, రాజారాంపల్లి సర్పంచ్ రమేష్, ఏఈఓలు, కృషి సఖిలు, రైతులు, ఎరువుల డీలర్లు పాల్గొన్నారు.

పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక గ్రామసభ

పెగడపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని కీచులాటపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక గ్రామసభ నిర్వహించారు. సర్పంచ్ రాచకొండ ఆనంద్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో గ్రామాభివృద్ధి పనులు, భవిష్యత్ ప్రణాళికలపై చర్చించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు చేపట్టి నిధులను వినియోగిస్తామని సర్పంచ్ తెలిపారు. గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఈరు కనకయ్య, పంచాయతీ కార్యదర్శి రజిని కుమార్, వార్డు సభ్యులు ఇరుగురాల అజేయ్, ఎగుర్ల మమత, రవి, పెద్ది లావణ్య, మహేష్, గ్రామ ప్రజలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్వాడి ఉద్యోగాలకై దరఖాస్తులకు ఆహ్వానం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఖాళీగా ఉన్న 64 అంగన్‌వాడీ టీచర్ పోస్టుల భర్తీకి అర్హులైన మహిళా అభ్యర్థుల నుండి ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి డాక్టర్ ఆడెపు భాస్కర్ తెలిపారు.ఈ నియామకాలకు సంబంధించి ధర్మపురి ప్రాజెక్టులో 16, జగిత్యాల ప్రాజెక్టులో 22, మల్యాల ప్రాజెక్టులో 12 మరియు మెట్‌పల్లి ప్రాజెక్టు పరిధిలో 14 పోస్టులు ఖాళీగా ఉన్నాయి.అభ్యర్థులు కనీసం ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై ఉండాలని,2026 జూలై 1 నాటికి 18 నుండి 35 సంవత్సరాల వయస్సు కలిగి ఉండాలని స్పష్టం చేశారు.

మహిళల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

రామడుగు, ప్రభాతవార్త :



మహిళల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు.రామడుగు మండలం వెలిచాల గ్రామంలో మంగళవారం మహిళా గ్రామసభ ఘనంగా నిర్వహించారు. గ్రామంలో మహిళల ఆరోగ్యం, సంక్షేమం మరియు ప్రభుత్వ పథకాల అమలుపై అవగాహన కల్పించేందుకు ఈ సభను ఏర్పాటు చేశారు. గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలు చేయించుకోవాలని మహిళలకు పిలుపునిచ్చారు. ప్రభుత్వ వైద్యంపై నమ్మకం పెంచేందుకు, ప్రోత్సహించేందుకు గ్రామపంచాయతీ పక్షాన ఒక నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.అందులో భాగంగా గత కొంత కాలంలో ప్రభుత్వ హాస్పిటల్లో ప్రసవం చేయించుకున్న వెలిచాల గ్రామానికి చెందిన మహిళలకు ఒక్కొక్కరికి రూ. 2000 చొప్పున ప్రోత్సాహక బహుమతులను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అందజేశారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో అన్ని సౌకర్యాలు ఉన్నాయి. కాన్పు ఖర్చు లేకుండా సురక్షితంగా డెలివరీ జరుగుతుందన్నారు.ప్రతి ఒక్కరూ ప్రభుత్వ వైద్యాన్ని వినియోగించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్, వీర్ల నర్సింగరావు,ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై ప్రజల్లో చైతన్యం పెంచాలి

❖ జిల్లా ఎస్పీ బి. మహేష్ గితే

రుద్రంగి ప్రభాత వార్త :

గ్రామీణ ప్రాంత ప్రజలకు, యువతకు సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, గంజాయి వల్ల కలిగే అనర్థాలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి వారిలో చైతన్యం తీసుకురావాలని జిల్లా ఎస్పీ అధికారులకు సూచించారు.రుద్రంగి మండల పోలీస్ స్టేషన్‌ను మంగళవారం జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆకస్మికంగా తనిఖీ చేసి స్టేషన్‌లోని వివిధ రికార్డులు, కేసుల నిర్వహణ, స్టేషన్ పరిసరాలు, విధుల నిర్వహణ తీరును పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రతి పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరిస్తూ ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించేలా సేవలు అందించాలని, విధులలో నిరక్ష్యంగా వ్యవహరిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో రాత్రి సమయాల్లో పెట్రోలింగ్ నిర్వహణను మరింత పటిష్ఠం చేయాలని, అలాగే రౌడీషీటర్లు, గంజాయి, పేకాట, పిడీఎస్ బియ్యం అక్రమ రవాణా వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించాను.



గ్రామాలను తరచూ సందర్శిస్తూ ప్రజలకు, యువతకి గంజాయి వలన కలుగు అనర్థాలపై, సైబర్ నేరాలపై, రోడ్డు ప్రమాదలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. నేను సైతం కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో సీసీ కెమెరాల ప్రాముఖ్యతను ప్రజలకు వివరించి, నేరాల నియంత్రణ, కేసుల ఛేదనలో వాటి పాత్రను తెలియజేస్తూ సీసీ కెమెరాల ఏర్పాటులో ప్రజలను భాగస్వాములను చేయాలన్నారు. ఎస్పీ వెంట డిఎస్పీ శ్రీనివాసులు, సి.ఐ రవీందర్, ఎస్.ఐ మోతిలాల్, సిబ్బంది ఉన్నారు.

మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటది

-మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 5 లక్షల పరిహారం.. ఇందిరమ్మ ఇళ్లు..

-రెండు కుటుంబాలకు ఔట్సోర్సింగ్ ఉద్యోగాలు

-రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఇందిరమ్మ ఇళ్లతో పాటు ఒక్కొక్కరికి ఐదు లక్షల రూపాయలు ఒక్కొక్కరికి ఔట్సోర్సింగ్ ఉద్యోగం ఇవ్వనున్నట్లు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మ ణ్ కుమార్ పేర్కొన్నారు.రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మ ణ్ కుమార్ మరో మారు తన మానవత్వాన్ని చాటుకున్నారు. జగిత్యాల జిల్లా మల్యాల మండలం వడ్డెర కాలనీ ప్రభుత్వ స్కూల్ లో చదువుతున్న విద్యార్థులు మరణించిన విషయం తెలిసినప్పటి నుంచి విద్యార్థుల అంత్యక్రియలు పూర్తి అయ్యే వరకు జగిత్యాల జిల్లా అధికారులను అప్రమత్తం చూస్తూ అడుగడుగునా బాధిత కుటుంబాలకు అండగా నిలిచారు.జగిత్యాల రూరల్ మండలం టీఆర్ నగర్ కి చెందిన సుశాంత్ 4వ తరగతి, నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ కి చెందిన విష్ణు 5వ తరగతి విద్యార్థులు మల్యాల ఎస్సీ హాస్టల్ లో ఉంటూ వడ్డెర కాలని ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులు బయటకు వెళ్లి ప్రమాదవశాత్తు నీటికుంటలో పడి సోమవారం మృతి చెందిన విషయం తెలిసిందే..విద్యార్థుల మృతి పై రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ విచారం వ్యక్తం చేసి మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపి చేతులు దులుపుకోలేదు.. బాధిత కుటుంబాలకు అండగా నిలిచారు. మృతి చెందిన విద్యార్థుల కుటుంబాలకు ఒక్కొక్కరికి ప్రభుత్వం తరఫున రూ. 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం, కుటుంబంలో ఒకరికి అవుట్సోర్సింగ్ ఉద్యోగం ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం తరఫున ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చే విధానంగా చర్యలు తీసుకుంటామని విద్యార్థుల కుటుంబాలను ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా అండగా ఉంటామని మంత్రి లక్ష్మ ణ్ కుమార్ హామీ ఇచ్చారు.అంతేకాకుండా తక్షణ సహాయం కింద ప్రభుత్వం తరఫున రూ. 25వేల నగదు సహాయం అందించడంతోపాటు మృతదేహాలను జగిత్యాల నుండి వారి ఇంటికి తరలించడానికి అవసరమైన అంబులెన్స్ ప్రభుత్వం ద్వారా ఇప్పించారు. అంతర్ రాష్ట్ర పర్యటనలో ఉన్నప్పటికీ అనుకూలం బాధిత కుటుంబాలను సహాయం అందించాలని అధికారులను అప్రమత్తం చేస్తు మంత్రి అడ్లూరి తీసుకున్న చర్యల పట్ల సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది.

క్షేత్ర పర్యటనలో వరి నాట్లు వేసిన విద్యార్థులు

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలము హిమ్మత్ నగర్ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు, విద్యార్థిని,విద్యార్థులు క్షేత్ర పర్యటన, కరికులం కార్యక్రమంలో భాగంగా మంగళవారం అదే గ్రామములో వరి నాట్లు వేయడం జరిగింది.దీని ద్వారా విద్యార్థులకు రైతు యొక్క కష్టాన్ని తెలియజేయడం,పంట సాగు చేసిన నాటినుండి ధాన్యం చేతికొచ్చే వరకు



రైతులు ఎంత కష్టప డతారు. అనేది విద్యార్థులకు వివరిచారు. ఈ పర్య టనలో వార్డు సభ్యు రాలు గుంపుల రమ గట్టయ్య, సీనియర్ ఉపాధ్యా యులు వేణు, రవళి, రజిత, ప్రియాం కలతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

ఈ.వీ.ఎం గోదాము తనిఖీ

భద్రత ఏర్పాట్లు, సిసి కెమెరాల పనితీరులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



సాధారణ తనిఖీ లో భాగంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు మంగళవారం రోజున జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ దరూర్ క్యాంప్ లో గల ఈవీఎం లను భద్రపరిచిన గోదామును తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూప్రతినెల ఈవీఎం లను తనిఖీ చేయడం జరుగుతుందని గోడౌన్ లోని యంత్రాల భద్రత, సిసి కెమెరాల పనితీరు, సాంకేతికపరమైన అంశాలను సమగ్రంగా పరిశీలించడం జరిగిందని తెలిపారు.గోదాము వద్ద ఎలాంటి లోపాలు లేకుండా పటిష్టమైన భద్రత ఉండాలని, నిత్యం అప్రమత్తతతో పర్యవేక్షించాలని సిబ్బందికి సూచించారు.ఈ పర్యవేక్షణలో జిల్లా అదనపు కలెక్టర్ బి. ఎస్ లత, జగిత్యాల అర్బన్ ఎమ్మార్వో రామ్మోహన్ మరియ తదితరులు పాల్గొన్నారు.

ఫీజు బకాయిలపై బీజేపీ ఆందోళన

గోదావరిఖనిలో కళాశాలల్లో ఫీజుల బకాయి -బీజేపీ లడాయి కార్యక్రమం

వెంటనే రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయాలని డిమాండ్

విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటమాడుతోందని సంధ్యారాణి విమర్శ

గోదావరిఖని, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం) ఆధ్వర్యంలో గోదావరిఖనిలోని పలు కళాశాలల్లో మంగళవారం ఖిఫీజుల బకాయి-బీజేపీ లడాయిఖి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయడంలో నిరక్ష్యం ప్రదర్శిస్తోందని, దీంతో వేలాది మంది విద్యార్థులు ఉన్నత విద్యను కొనసాగించడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆమె విమర్శించారు.ఫీజులు చెల్లించకపోవడంతో కళాశాలల యాజమాన్యాలు కూడా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. విద్యార్థుల చదువుకు ఎలాంటి ఆటంకం కలగకుండా ప్రభుత్వం తక్షణమే పెండింగ్ బకాయిలను విడుదల చేసి, ఉన్నత విద్యాభ్యాసానికి పూర్తి భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు.విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం బీజేపీ నిరంతరం పోరాటం చేస్తుందని, ప్రభుత్వం స్పందించే వరకు ప్రజాస్వామ్యబద్ధమైన ఆందోళనలు కొనసాగిస్తామని సంధ్యారాణి స్పష్టం చేశారు. కార్యక్రమంలో బీజేవైఎం నియోజకవర్గ ఇన్‌చార్జి మిడివెల్లి ఆంజనీ ప్రసాద్, కోఇన్‌చార్జి సిలారపు కళ్యాణ్, మండల అధ్యక్షులు గుండబోయిన భూమయ్య, బోడకుంట సుభాష్, ఊరగొండ అపర్ణతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజల దారికి మట్టి కుప్పలు... మూడు కాలనీల వాసుల ఆగ్రహం

40-50 ఏళ్లుగా వినియోగంలో ఉన్న రహదారిని మూసి వేయొద్దంటూ నిరసన

ఇల్లందు, ఆగస్టు 4, ప్రభాతవార్త:

బాలాజీ నగర్, సంజయ్ నగర్, ఆజాద్ నగర్, కోరగుట్ట ప్రాంతాల ప్రజలు దశాబ్దాలుగా వినియోగిస్తున్న ప్రధాన రహదారిపై పెద్దఎత్తున మట్టి కుప్పలు పోసి రాకపోకలకు అంతరాయం కలిగించడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సుమారు 40 నుంచి 50 సంవత్సరాలుగా వందలాది మంది ఈ రహదారి గుండా ప్రధాన రహదారికి వెళ్లి వస్తుండగా, ఇటీవల మట్టి కుప్పలు వేయడంతో ప్రయాణికులు చుట్టూ తిరిగి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ఆటో డ్రైవర్లు అదనపు దూరం ప్రయాణించాల్సి వస్తోందని చెప్పి ఎక్కువ చార్జీలు వసూలు చేస్తున్నారని స్థానికులు ఆరోపించారు. ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో మూడు





కాలనీలకు చెందిన ప్రజలు బాలాజీ నగర్ గ్రామపంచాయతీ కార్యాలయానికి చేరుకుని గ్రామపంచాయతీ పాలకమండలి సభ్యులు, కార్యదర్శిని నిలదీశారు. రహదారిపై వేసిన మట్టి కుప్పలను వెంటనే తొలగించి సమీపంలోని లోయ ప్రాంతంలో పూడ్చివేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రజల రాకపోకలకు ఉపయోగపడుతున్న ప్రధాన రహదారిని కావాలనే మూసివేసే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. ఈ చర్యలను వెంటనే నిలిపివేయకపోతే తీవ్ర ఆందోళనకు దిగాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా స్థానికుడు నిమ్మల రాములు మాట్లాడుతూ, ప్రజలు ఎన్నేళ్లుగా ఉపయోగిస్తున్న దారిని మూసివేస్తే పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకునే పరిస్థితి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తూ గ్రామపంచాయతీ కార్యదర్శిని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ, మాజీ వైస్ ఎంపీపీ దాస్యం ప్రమోద్ కుమార్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు, కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు పులి సైదులు, స్థానిక నాయకులు, మూడు కాలనీల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని రహదారిని వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

మోడల్ మార్కెట్‌లో ఏకరీతి ధరలే అమలు కావాలి

ఎమ్మెల్యే కోరం కనకయ్య

ఇల్లందు, ఆగస్టు 4, ప్రభాతవార్త:

ఇల్లందు నూతన మోడల్ మార్కెట్‌లో వినియోగదారులకు ఒకే ధరలో నాణ్యమైన కూరగాయలు అందుబాటులో ఉండేలా వ్యాపారులందరూ ఏకరీతి ధర విధానాన్ని అమలు చేయాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య సూచించారు. వ్యాపారుల మధ్య అనారోగ్యకరమైన పోటీకి తావులేకుండా, వినియోగదారుల విశ్వాసాన్ని నిలబెట్టేలా సామూహిక నిర్ణయాలతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో కూరగాయల వ్యాపారులతో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయల వ్యయంతో చిరు వ్యాపారుల జీవనోపాధిని మెరుగుపరిచేందుకు ఆధునిక మోడల్ మార్కెట్‌ను నిర్మించిందని తెలిపారు. ప్రభుత్వం కల్పించిన సౌకర్యాలను సద్వినియోగం చేసుకుంటూ వ్యాపారులు పరస్పర సహకారంతో





వ్యాపారాలు నిర్వహించాలని సూచించారు. మార్కెట్‌లో ధరల విషయంలో గందరగోళం లేకుండా వ్యాపారులే ఒక కమిటీని ఏర్పాటు చేసుకుని, ధరల నిర్ణయం, మార్కెట్ నిర్వహణ, వినియోగదారుల సేవలపై సామూహిక నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. చిరు వ్యాపారులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా వారి సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. మార్కెట్ పరిసరాల్లో ఇంకా అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు. ముఖ్యంగా మార్కెట్ చుట్టూ షెడ్ల నిర్మాణాన్ని త్వరలో ప్రారంభిస్తామని, అప్పటి వరకు వ్యాపారులందరూ ఐకమత్యంతో వ్యాపారాలను కొనసాగించాలని సూచించారు. ప్రజలకు న్యాయమైన ధరలకు నాణ్యమైన కూరగాయలు అందించడంతో పాటు వ్యాపారులకు మెరుగైన వాణిజ్య వాతావరణం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వ్యాపారుల సమస్యలను స్వయంగా తెలుసుకుని వాటి పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్, మున్సిపల్ కమిషనర్ సందీప్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు బొళ్ళ సూర్యం, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు మడుగు సాంబమూర్తి, మాజీ పట్టణ అధ్యక్షుడు దొడ్డ డానియల్, కూరగాయల వ్యాపారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో నివసించవద్దు

మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య

శానిటేషన్ పనులను పరిశీలించిన

మున్సిపల్ చైర్మన్

పెద్దపల్లి, ప్రభాతవార్త:



శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో నివసించవద్దని పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య సూచించారు. మంగళవారం పెద్దపల్లి 21వ వార్డులో శానిటేషన్ పనులను, వర్షాకాలం దృష్ట్యా ప్రమాదకరంగా ఉన్న ఇళ్లను, ఓపెన్ ప్లాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమైనందున శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో నివాసం ఉండటం ప్రమాదకరమని తెలిపారు. ఓపెన్ ప్లాట్ల యజమానులు తమ ప్లాట్లలో వర్షపు నీరు నిల్వ ఉండకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. నీరు నిల్వ ఉన్న చోట బ్లీచింగ్ పౌడర్ చల్లాలని, ఆయిల్ బాల్స్ వేయాలని మున్సిపల్ సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. దోమలు వ్యాపించకుండా, వ్యాధులు సమ్మేళనం కాకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలను కోరారు. వార్డులో పారిశుద్ధ్య పనులు నిరంతరం కొనసాగేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించడమే మున్సిపాలిటీ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్లు రామ్మోహన్ రెడ్డి, పులిపాక రాజు, జవాన్ చిన్న పాల్గొన్నారు.

విధులు బహిష్కరించిన ఖని న్యాయవాదులు

గోదావరిఖని ,ప్రభాతవార్త:



నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ బార్ అసోసియేషన్ న్యాయవాది మల్లయ్యను దుండగులు హత్య చేయటాన్ని, నిరసిస్తూ మంగళవారం ఖని బార్ అసోసియేషన్ ఆధ్వర్యం లో న్యాయవాదులు విధులు బహిష్కరించారు. దీంతో గోదావరిఖని లోని అదనపు జిల్లా న్యాయస్థానం, సీనియర్ సివిల్ జడ్జి ,మూడు మున్షిఫ్ కోర్ట్ లలో విధులు స్తంభించగ కోర్ట్ కర్త కలాపాలు నిలిచిపోయాయి.

సంతాప సభ

మల్లయ్య న్యాయవాది హత్య తో పాటు అనారోగ్యం తో మృతి చెందిన పెద్దపల్లి న్యాయవాది బచ్చల అరుణ్ అనారోగ్యం తో మృతి చెందటం తో న్యాయవాదులు బార్ అసిషియేషన్ కార్యాలయంలో సంతాపసభ నిర్వహించి సభ్యులు 2 నిమిషాలు మోనం పాటించారు. ఈ సందర్భం గా జరిగిన సమావేశం లో పలువురు మాట్లాడుతూ ..న్యాయవాది ని దారుణం గా హత్య చేసిన దుండగులను ప్రభుత్వం వెంటనే అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇక్కడ బార్ అసోసియేషన్ అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శి బల్మూరి అమరేందర్ రావు, గుజ్జేటి సత్యనారాయణ ,ఉపాధ్యక్షులు కుడిది వెంకటేశం, జాయింట్ సెక్రటరీ ముచ్చకుర్తి కుమార్, నాయకులు అసంపల్లి రవీందర్, గజ్జెల ప్రసన్న ,ముక్కెర అంజలి, దాట్ల కిరణ్, మార్కాపురి తిలక్, తో పాటు సీనియర్ జూనియర్ న్యాయవాదులు గొర్రె రమేష్, పెట్టేం శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

గద్దర్ ఆశయాలను భావితరాలకు చేరవేయాలి

తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు

గుమ్మడి కొమురయ్య

గద్దర్ వర్ధంతి సభ గోడపత్రికను విడుదల చేసిన

ప్రజాసంఘాల నాయకులు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



గద్దర్ ఆశయాలను భావితరాలకు చేరవేయాలని తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు గుమ్మడి కొమురయ్య, దళిత లిబరేషన్ ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి మార్వాడీ సుదర్శన్ కోరారు. ప్రజా యుద్ధ నౌక గద్దర్ 3వ వర్ధంతిని పురస్కరించుకుని ఈనెల 6వ తేదీ సాయంత్రం 4 గంటలకు హైదరాబాదు రవీంద్ర భారతిభవన్ లో గద్దర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వర్ధంతి సభ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మంగళవారం పెద్దపల్లి జిల్లా కేంద్రం బస్టాండ్ వద్ద ఇందుకు సంబంధించిన గోడపత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గద్దర్ ప్రజా ఉద్యమాలకు చేసిన సేవలు, ఆయన సాహిత్య వారసత్వాన్ని ఈ సభలో స్మరించుకుంటామని తెలిపారు. సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన పోరాడిన మార్గం అందరికీ ఆదర్శమన్నారు. ఈ వర్ధంతి సభకు ప్రజాసంఘాల నాయకులు, కళాకారులు, మేధావులు, అభిమానులు, యువత పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి గాండ్ల మల్లేశం, దళిత లిబరేషన్ ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి మార్వాడీ సుదర్శన్, తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు గుమ్మడి కొమురయ్య, తెలంగాణ ఉద్యమకారుల జెఏసి రాష్ట్ర నాయకుడు ఆంజనేయులు, ప్రజా సంఘాల నాయకులు శ్రీపతి రాజగోపాల్, గూళ్ల రాజు, కె. రాజు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారుల ఇంటి వద్దకే సీఎంఆర్ఎఫ్ చెక్కులు

ఇల్లందు, ఆగస్టు 4, ప్రభాతవార్త:

ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు నేరుగా అందేలా చర్యలు చేపడుతున్నామని, అర్హులైన ప్రతి కుటుంబానికి అండగా నిలవడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. వ్యవసాయ పనుల నిమిత్తం ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా వారి ఇంటి వద్దకే సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేస్తున్నామని తెలిపారు. మంగళవారం బాలాజీ నగర్ గ్రామపంచాయతీలో అర్హులైన లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.

మల్యాల లో యోగాశిక్షణ

చందుర్తి,ప్రభాతవార్త:



చందుర్తి మండలం మల్యాల గ్రామంలో సోమవారం నుండి శుక్రవారం వరకు ఐదు రోజులపాటు యోగా శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు యోగ శిక్షకులు ఎలిగేటి కృష్ణ తెలిపారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉదయం 5:30 నుండి 7:30 వరకు ఈ శిక్షణ ఉంటుందని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కోసం యోగ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. యోగ శిక్షణ కార్యక్రమాన్ని సర్పంచ్ మందాల శారద అబ్రహం ప్రారంభించారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కృష్ణ కోరారు.

జైల్ భరో ను జయప్రదం చేయండి

సిపిఎం మండల కార్యదర్శి గురజాల శ్రీధర్

బోయిన్‌పల్లి,ప్రభాతవార్త:



తెలంగాణ వ్యవసాయ కార్మిక జిల్లా సంఘం ఆధ్వర్యంలో, దేశాయిపల్లి గ్రామములో కరపత్రం విడుదల చేశారు.ఉపాధి హామీ కూలీలకు 200 రోజులు పని కల్పించాలి, రోజువారి వేతనం 600 రూపాయలు చెల్లించాలి అని పేర్కొన్నారు.మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలి,, "వికసిత్ భారత్ గ్రామ్ జీ"చట్టాన్ని రద్దు చేయాలి అని పేర్కొన్నారు.సందర్భంగా ఈ నెల 10, తేదీన కలెక్టర్ కార్యాలయం వద్ద, జైల్ భారో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పిలుపునిచ్చారు.కేంద్రంలో యూపీఏ కాంగ్రెస్ ప్రభుత్వం 2005లో ఉన్నప్పుడు వామపక్షాల పోరాట ఫలితంగా"మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి గ్యారెంటీ చట్టం"అమలు చేయబడ్డది. పోరాడి సాధించుకున్న వందరోజుల పనిని ఈరోజు కేంద్రంలో ఉన్న యూనియన్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా బిజెపి ప్రభుత్వం మహాత్మా గాంధీ పేరును తొలగించి దీని స్థానంలో"వికసిత్ భారత్ గ్రామ్, జీ"(వి బి జి,రామ్ జీ) మార్పు చేయడమే కాక, రాష్ట్రాల వాటా 10, శాతం నుండి,40 శాతం నిధులను భరించాలని రాష్ట్రాల మీద భారం రుద్దాలని,కేంద్ర ప్రభుత్వం ఇదే అదునుగా భావించి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ 100 రోజుల పనిని ఎత్తివేయాలని కుట్రలు చేస్తుంది. ఈ కుట్రలు తిప్పి కొట్టడానికి ఈ నెల ఆగస్టు 10, తేదీన సోమవారం రోజున రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు తలపెట్టిన జైల్ భరో కార్యక్రమానికి పెద్ద ఎత్తున వ్యవసాయ కూలీలు, ఉపాధి హామీ ,కూలీలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి గురిజాల శ్రీధర్, మరియు బూరుగుపల్లి గ్రామ,మహిళలు పాల్గొన్నారు.

వెంకట్ రావు పల్లి అంతర్రాష్ట్ర ప్రధాన రహదారిపై ఇష్టారాజ్యంగా పార్కింగ్

వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు

బోయిన్‌పల్లి,(ప్రభాతవార్త):



బోయిన్ పల్లి మండలం లోని వెంకట్రావు పల్లి ప్రధాన రహదారి వెంబడి ఉన్న హోటల్ ల వద్ద వాహనదారులు కు పార్కింగ్ లేకపోవడం వల్ల రోడ్డుపైనే ఇష్టారాజ్యంగా పార్క్ చేయడం వల్ల తరచూ పలు ప్రమాదాలు జరుగుతున్నట్లు పలువురు ఆరోపించారు. రోడ్డుపైన పార్కింగ్ చేయకుండా ప్రత్యేక పార్కింగ్ వెసులుబాటును హోటల్ నిర్వాహకులు తీసుకోవాలని లేని పక్షంలో విపరీతమైన ప్రమాదాలకు ఆస్కారం ఉంటుందని పలువురు తెలిపారు. తక్షణమే హోటళ్ల పార్కింగ్ ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని పలువురు గ్రామస్తులు తెలిపారు.

మర్రిగడ్డ. మూడపల్లి గ్రామాలలో తల్లిపాల వారోత్సవాలు

చందుర్తి, ప్రభాతవార్త:



చందుర్తి మండలం మర్రి గడ్డ. మూడపల్లి గ్రామాలలో మంగళవారం తల్లిపాల వారోత్స వాలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ శంకరమ్మ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచులు దూది మనిషా శ్రీనివాసరెడ్డి. చిలుక మల్లేశ్వరి అంజి బాబు లు మాట్లాడుతూ పుట్టిన పిల్లలకు ముర్రుపాలు పట్టిస్తే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారన్నారు. తల్లిపాల యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయులు విజయలక్ష్మి మ్మ.రాధ.పద్మ పంచాయతీ కార్యదర్శులు కవిత. సంధ్య వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మల్లారంలో ఘనంగా ఖిమియావాకీఖి ప్లాంటేషన్

మొక్కలు నాటిన సర్పంచ్, అధికారులు

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

సర్పంచ్ సంగం అర్పిత వీరారెడ్డి పిలుపు

వేములవాడ రూరల్, ప్రభాతవార్త:



రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వేములవాడ రూరల్ మండలం మల్లారం గ్రామ పంచాయతీ పరిధిలో ఖిమియావాకీఖి పద్ధతిలో సరికొత్తగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ వినూత్న ప్లాంటేషన్ కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాసులు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి లక్ష్మీ మ్మనారాయణ, ఎంపీడీఓ శ్రీనివాస్, స్థానిక సర్పంచ్ సంగం అర్పిత వీరారెడ్డి, ఉపసర్పంచ్ కొంపెల్లి శ్రీకాంత్‌లు పాల్గొని స్వయంగా మొక్కలు నాటారు.ఈ సందర్భంగా సర్పంచ్ సంగం అర్పిత వీరారెడ్డి మాట్లాడుతూ.. జిల్లా కలెక్టర్ సూచనల మేరకు గ్రామంలో పచ్చదనాన్ని పెంపొందించేందుకు మరియు పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు ఈ మియావాకీ ప్లాంటేషన్ ఎంతో దోహదపడుతుందని తెలిపారు. తక్కువ స్థలంలోనే దట్టమైన అడవిలా ఎక్కువ మొక్కలను వేగంగా పెంచే ఈ జపాన్ విధానం వల్ల గ్రామానికి ఎంతో ఆహ్లాదకరమైన, స్వచ్ఛమైన వాతావరణం లభిస్తుందని పేర్కొన్నారు.కేవలం మొక్కలు నాటడమే కాకుండా, నాటిన ప్రతి ఒక్క మొక్కను జాగ్రత్తగా కాపాడుకుని వృక్షాలుగా మార్చే పూర్తి బాధ్యతను గ్రామస్తులు, పంచాయతీ సిబ్బంది పంచుకోవాలని సర్పంచ్ పిలుపునిచ్చారు. భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన గాలిని అందించడమే లక్ష్యంగా గ్రామ పంచాయతీ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాసులు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి లక్ష్మీ మ్మనారాయణ, ఎంపీడీఓ శ్రీనివాస్, సర్పంచ్ సంగం అర్పిత వీరారెడ్డి, ఉపసర్పంచ్ కొంపెల్లి శ్రీకాంత్, ఇతర అధికారులు, గ్రామ పాలకవర్గ సభ్యులు, పంచాయతీ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

విద్యార్థుల మృతికి బాధ్యులపై చర్యలకు ఎమ్మార్పీఎస్ డిమాండ్

మల్యాల, ప్రభాతవార్త :



మల్యాల లోని సమీకృత బాలుర హాస్టల్ కు చెందిన ఇద్దరు విద్యార్థులు నీటి కుంటలో మునిగి మృతి చెందిన సంఘటనపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసి బాధ్యుల పై చర్యలు తీసుకోవాలని ఎంఆర్పిఎస్ జగిత్యాల జిల్లా కమిటీ నాయకులు దుమాల గంగారం, బెజ్జంకి సతీష్ డిమాండ్ చేశారు, ఈ మేరకు వారు మంగళవారం మల్యాల లోని వసతిగృహం పాఠశాల తోపాటు ప్రమాదకర గుంటను సందర్శించి పరిస్థితులను తెలుసుకున్నారు, మల్యాల లో హాస్టల్ చిన్నారులు మృతి సంఘటన అత్యంత విషాదకరమని, ప్రభుత్వం విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి పాఠశాలలో హాస్టల్లో భద్రత ప్రమాణాలను కఠినంగా అమలు చేయాల్సి ఉండాలని,చిన్నారుల మృతికి కారకులై విధి నిర్వహణలో నిరక్ష్యం వహించిన వారిపై విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, అంతేకాకుండా ఇక్కడ ప్రైమరీ పాఠశాలకు ప్రహరీ కూడా లేకపోవడం కూడా ఈ విషాదానికి ఓ కారణమని, జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, హాస్టల్లో మౌలిక సదుపాయాలు లేక అధ్వానంగా ఉన్నాయని, వాటిని ఈ సంఘటనతో నైనా మేల్కొని చర్యలు తీసుకోవాలని అన్నారు, కార్యక్రమంలో నాయకులు సగం ముత్తు, పొడేటి సునీల్, నక్క సతీష్, మల్యాలశాఖ అధ్యక్షులు మారంపల్లి గంగాధర్,ఉమ్మడి వెలగటూర్ అధ్యక్షులు చిన్నకుమారస్వామి,తెడ్డు శ్రీనివాస్,దుమాల రమేష్ పాల్గొన్నారు.

ఉప సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే సత్యం

మల్యాల,ప్రభాతవార్త:



మల్యాల మండలంలోని ముత్యంపేట ఉప సర్పంచ్ కదిరి ముత్యం రెడ్డి తండ్రి ఇటీవల మృతి చెందగా, మంగళవారం సాయంత్రం కరీంనగర్ డిసిసి అధ్యక్షులు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఉప సర్పంచ్ ముత్యం రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు, కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, మాజీ అధ్యక్షులు ఆనంద రెడ్డి, జగిత్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి నక్క అనిల్, మల్యాల ఉపసర్పంచ్ కటకం వినయ్, ప్రకాష్ రెడ్డి, బి.వి.రమణ, హరినాథ్ తోపాటు మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

బోయిన్ పల్లి ఊరి చివర బ్రిడ్జి వద్ద అధ్వానంగా మారిన రహదారి

పట్టించుకోని అధికారులు , ప్రజా ప్రతినిధులు

బోయిన్ పల్లి, (ప్రభాత వార్త)



బోయిన్ పల్లి మండల కేంద్రంలోని దేశాయి పల్లి వెళ్ళు రహదారులు ఊరి చివరన గల బ్రిడ్జి వద్ద రహదారి అధ్వానంగా మారి ప్రయాణికులకు నరక యాతన గా మారింది. అధికారులు ,ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పలువురు ప్రయాణికులు తెలిపారు. భారీ గ్రానైట్ లారీలు, ట్రాక్టర్ లు వివిధ వాహనాలు వెళ్లడం వల్ల ఈ విధంగా తయారయిందని దీనిపై నూతన రోడ్డు నిర్మించి బాగు చేయాలని పలువురు కోరుతున్నారు.

ప్రకృతికి పెళ్లి కానుక..
ఆహ్వాన పత్రికలోనే తులసి విత్తనం మట్టిలో నాటితే మొలకెత్తే వినూత్న వెడ్డింగ్ కార్డ్

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:





పర్యావరణ పరిరక్షణకు పెళ్లి వేడుకనే వేదికగా మార్చిన ఓ వినూత్న ప్రయత్నం అందరి ప్రశంసలు అందుకుంటోంది. సాధారణంగా పెళ్లి పూర్తయ్యాక ఆహ్వాన పత్రికలు చెత్తబుట్టలో చేరుతాయి. కానీ ఈ పెళ్లి కార్డు మాత్రం చెత్తగా కాకుండా ఒక మొక్కగా మారుతుంది. కార్డును మట్టికుండీలో పెట్టిపై నుంచి మట్టి వేసి నీరు పోస్తే, వారం రోజుల వ్యవధిలో కార్డు కరిగిపోయి అందులో పొందుపరిచిన తులసి విత్తనం మొలకెత్తి చిన్న మొక్కగా మారుతుంది. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం కనగర్తి గ్రామానికి చెందిన మంచాల జ్ఞానేందర్ గుప్తా, ప్రస్తుతం నిజామాబాద్ జిల్లాలో వ్యాపారం నిర్వహిస్తున్నారు.సమాజ సేవలోనూ ముందుండే ఆయన సిరిసిల్ల, నిజామాబాద్, హైదరాబాద్ ప్రాంతాల్లో నిరుపేదల కోసం ఉచిత స్వర్గలోక యాత్ర వాహనాలు, బాడీ ఫ్రీజర్ సేవలు అందిస్తున్నారు. అయితే ఇప్పుడు తన కుమార్తె వివాహాన్ని కూడా పర్యావరణ పరిరక్షణకు అనుసంధానం చేస్తూ ప్రత్యేకమైన సీడ్ పేపర్ ఆహ్వాన పత్రికలను ముద్రించారు. పెళ్లి అనంతరం శుభదినం చూసుకుని ఆహ్వాన పత్రికను మట్టితో కూడిన కుండీలో నాటి నీరు పోయాలని, కొద్ది రోజుల్లో తులసి మొక్క మొలకెత్తుతుందని కార్డులోనే సూచనలు ముద్రించారు. ఈ వినూత్న ఆలోచనతో ఒక్కో ఆహ్వాన పత్రిక ఒక్కో మొక్కగా మారి పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుందని జ్ఞానేందర్ గుప్తా తెలిపారు. ఈ గ్రీన్ వెడ్డింగ్ కార్డులు చూసిన బంధుమిత్రులు, గ్రామస్థులు ఆయన ఆలోచనను అభినందిస్తూ, ఇలాంటి పర్యావరణ హిత కార్యక్రమాలను మరింత మంది అనుసరించాలని కోరుతున్నారు.

విద్యా కుసుమానికి
అండగానిలిచిన ఏఎస్ఐ శ్రీనివాస్

మల్యాల,ప్రభాతవార్త:



తల్లిదండ్రులు పేదరికంతో భిక్షాటన చేస్తూ జీవిస్తుండగా, కుమారుడు చదువుకి తీవ్ర ఆర్థిక బాధలు ఎదుర్కొంటున్న సమయంలో మల్యాల ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్ వారికి అండగా నిలిచారు, కరీంనగర్ ఆరేపల్లి కి చెందిన గుర్రం తిరుపతి దంపతులు జీవనోపాధి లేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో అనేక సమస్యలతో కొండగట్టు అంజన్న క్షేత్రానికి వచ్చి భిక్షాటన చేసుకొని ఉంటున్న క్రమంలో అవుట్ పోస్ట్ లో విధులు నిర్వహిస్తున్న ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్ ఆ దంపతులు ఎదుర్కొంటున్న ఇబ్బంది గ్రహించారు , దీంతో తిరుపతి కుమారుడు రాజేష్ విద్య పట్ల ఏఎస్ఐ శ్రీనివాస్ ప్రత్యేక శ్రద్ధ వహించి టెన్త్ చదివించేందుకు సహాయం అందించారు, అంతేకాకుండా టెన్త్ లో పాస్ అయినా రాజేష్ కు ఇంటర్లో కూడా ప్రవేశానికి సహకరించాడు, ఇదిలా ఉండగా, రాజేష్ ఇంటర్ ప్రవేశించిన సందర్భంగా ఏఎస్ఐ శ్రీనివాస్ విద్యార్థి రాజేష్ కు మంగళవారం మూడు జతల డ్రస్సులు, 1 వేయి నగదు అందించి ఉన్నత లక్ష్యంతో విద్యను అభ్యసించాలని భవిష్యత్తు లో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

మానవత్వానికి ప్రతిరూపం
బాధితులకు అండగా నిలిచినా మరిమడ్ల

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



మండలంలోని మరిమడ్ల గ్రామం మానవత్వానికి ప్రతిరూపంగా నిలిచింది. గ్రామంలో విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయుడు కడకుంట్ల మహేందర్ ఇటీవల ఆనారోగ్యంతో ఇటీవ మృతిచెందాడు. ఇంటిపెద్ద దిక్కు కోల్పోయి దిక్కుతోచని స్థితిలో నిలిచిన కుటుంబానికి గ్రామస్థులు, యువకులు, ఎన్ఆర్ఐలు అండగా నిలిచారు. గ్రామస్తులు, యువకులు, ఎన్ఆర్ఐలు రూ.73వేల 500, 200708 పదవ తరగతి విద్యార్థులు రూ.12వేల 500, 200506 పదవ తరగతి విద్యార్థులు రూ.18వేలు, యాదవ సంఘం రూ.26వేల500, 200809 పదవ తరగతి విద్యార్థులు రూ.10వేలు మొత్తం రూ.1లక్ష 40వేలు జమచేసి మృతిచెందిన వ్యక్తి ఇద్దరి పిల్లలపై పోస్టుఆఫీసులో ఫిక్స్డ్ డిపాజిట్ చేసి మంగళవారం కుటుంబ సభ్యులకు బాండ్ పేపర్లను అందజేశారు. భవిష్యత్తులో కూడా బాధిత కుటుంబానికి అండగా ఉంటాయని గ్రామస్థుల భరోసా కల్పించారు.

పార్లమెంట్ ముందు నిరసనలు
హిందూ ధర్మాన్ని అవమానించడమే

బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నలువాల తిరుపతి

జగిత్యాల టౌన్, ప్రభాతవార్త:



అయోధ్య శ్రీరామ మందిరంలో విరాళాల వ్యవహారాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం ప్రతిపక్షాలు వక్రీకరిస్తూ పార్లమెంట్ లోపల, వెలుపల నిరసనలు చేపట్టడం కోట్లాది మంది హిందువుల మనోభావాలను దెబ్బతీసే చర్య అని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నలువాల తిరుపతి, జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యం విమర్శించారు.జగిత్యాల జిల్లా పార్టీ కార్యాలయంలో మంగళవారం సమావేశం నిర్వహించి ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రామమందిర విరాళాల్లో అవినీతి జరిగిందంటూ ఇండియా కూటమి చేస్తున్న ఆరోపణలు పూర్తిగా రాజకీయ ప్రేరేపితమైనవేనని అన్నారు. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఇప్పటికే ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)ను ఏర్పాటు చేసి పారదర్శకంగా విచారణ చేపట్టిందని, శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్టు ప్రతినిధులు కూడా నైతిక బాధ్యతతో రాజీనామా చేశారని గుర్తు చేశారు.విచారణ పూర్తికాకముందే అసత్య ప్రచారంతో భక్తులను తప్పుదోవ పట్టించడం సరికాదని, హిందూ విశ్వాసాలను రాజకీయాలకు వాడుకోవద్దని ప్రతిపక్షాలకు హితవు పలికారు. రామమందిరంపై అనవసర ఆరోపణలు చేసి ప్రజల్లో అపోహలు సృష్టించడం మానుకోవాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా కార్యాలయ కార్యదర్శి జంబర్తి దివాకర్, మాజీ ప్రధాన కార్యదర్శి రాగిళ్ల సత్యనారాయణ, ఇట్నేని రమేశ్, గర్వందుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ అభివృద్ధి
కార్యక్రమాలపై సమీక్షా సమావేశం

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల రూరల్ మండల పరిషత్ కార్యాలయంలో మండల,గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాలపై మంగళవారం రోజున సమీక్ష సమావేశం నిర్వహించారు.మండల ప్రత్యేక అధికారి ఆడెపు భాస్కర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గ్రామీణ ప్రాంతాల్లో జరుగుతున్న వివిధ సంక్షేమ,అభివృద్ధి పనుల పురోగతిపై సుదీర్ఘంగా చర్చించారు.గ్రామీణ మౌలిక వసతుల కల్పన,శానిటేషన్,తాగునీరు,ప్రభుత్వ పనులను నిర్దేశిత గడువులోగా నాణ్యతతో పూర్తి చేయాలని ఈ సందర్భంగా అధికారులకు ప్రజా ప్రతినిధులకు ప్రత్యేక అధికారి సూచించారు.గ్రామాల్లో ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని కోరారు.ఈ సమీక్ష సమావేశంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎన్.రమాదేవి,తాసిల్దార్ హకీం, పర్యవేక్షకులు గంగాధర్,మండల పంచాయతీ అధికారి రవిబాబు లతో పాటు వివిధ గ్రామాల సర్పంచులు, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

శ్రీ చక్ర సహిత లలితా మాత ఆలయం
లో సిద్ధిపేట భక్తుల ప్రత్యేక పూజలు

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:





జగిత్యాల మండలం రూరల్ పొలాస గ్రామంలో కొలువై ఉన్న శ్రీ చక్ర సహిత శ్రీ లలితా మాత దేవాలయంలో భక్తుల పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి సిద్ధిపేట జిల్లా నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తమ కుటుంబ సమేతంగా ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా భక్తులు లలితా మాతకు ఓడి బియ్యం సమర్పించి, ప్రత్యేక కుంకుమార్చనలు జరిపారు. వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ శ్రీ లలితా సహస్రనామ పారాయణం అత్యంత భక్తిశ్రద్ధలతో సాగింది.ఉదయం నుంచే భక్తుల రద్దీ నెలకొనడంతో ఆలయ ప్రాంగణం భక్తిపారవశ్యంతో నిండిపోయింది.పూజా కార్యక్రమాలు ముగిసిన అనంతరం అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు,వారి కుటుంబ సభ్యులకు శ్రీ లలితా దేవి కృపాకటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని ఆలయ ఫౌండరీ ట్రస్టీ చైర్మన్ చెల్లం స్వరూప సత్తయ్య ఆకాంక్షించారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.

ముర్రుపాలతోనే పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యం

సర్పంచ్ నాగరాజు

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



ముర్రుపాలతోనే పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని.పుట్టిన గంటలోనే శిశువుకు తల్లిపాలు పట్టించాలని సర్పంచ్ కుంటెల్లి నాగరాజు అన్నారు.సుద్దాల అంగన్వాడి కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లులు గర్భిణీగా ఉన్నప్పటినుండి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బిడ్డ పుట్టిన వెంటనే మొదటి ముర్రుపాలు పట్టించాలన్నారు. ముర్రుపాలలో బిడ్డకు జీవితానికి సరిపడా వ్యాధి నిరోధక శక్తిని ఇస్తుందన్నారు. అలాగే చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు. అనంతరం బాలామృతం పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కనకవ్వ, అంగన్వాడీ ఉపాధ్యాయులు నీలిమ, మరియా నరసవ్వ, వార్డు సభ్యులు, బాలింతలు,గర్భిణీ లు ఉన్నారు.

కల్లెడలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా కల్లెడ గ్రామంలోని 3వ అంగన్వాడీ సెంటర్ పరిధి లో మంగళవారం తల్లిపాల ప్రాముఖ్యత పై అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు .స్థానిక గ్రామ సర్పంచ్ గంగోత్రి పరశురామ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమాదేవి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ ఎ.కళావతి తొమ్మిది నెలల గర్భిణులు,బాలింతల ఇళ్లను నేరుగా సందర్శించి బిడ్డ ఆరోగ్యానికి తల్లిపాలే మొదటి మెట్టు అని వివరించారు.బిడ్డ పుట్టిన గంటలోపే ముర్రుపాలు తప్పనిసరిగా పట్టాలని,ఇవి బిడ్డకు సహజసిద్ధమైన వ్యాధి నిరోధక శక్తిని అందించి భవిష్యత్తులో వచ్చే అనారోగ్యాల నుండి రక్షిస్తాయని తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తల్లులతో పాటు అంగన్వాడీ టీచర్లు గంగాజల,పుష్పలత,రాణి,గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

ప్రభుత్వ డిగ్రీ,పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి రమేష్...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;



జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉందని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి. రమేష్ తెలిపారు. జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరే విద్యార్థులు డిగ్రీ దోస్త్ స్పెషల్ డ్రైవ్ ఫేజ్ 2 ద్వారా ఈ నెల 11వ తేదీ వరకు అడ్మిషన్లకు దరఖాస్తు చేసుకోగలరన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరెందుకు వచ్చిన మరో మంచి అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.కళాశాలలో దాతల సహకారంతో ఉచిత మధ్యాహ్న భోజనం నిర్వహిస్తున్నామన్నారు. ప్యూరీపైడ్ వాటర్ ప్లాంట్ , డిజిటల్ లైబ్రరీ, ఆధునిక కంప్యూటర్ ల్యాబ్ లు, డిజిటల్ తరగతులు వంటి మెరుగైనా వసతులను ఉన్నాయన్నారు.గత విద్యా సంవత్సరంలో కళాశాలలో 42 మంది విద్యార్థులు వివిధ కంపేనినీలలో ఉద్యోగాలు సాధించారని, మరో 40 మంది విద్యార్థులు వివిధ ఉద్యోగాల శిక్షణకు ఎంపికైయ్యారని పెర్కొన్నారు.అలాగే మరో పది మంది విద్యార్థులు కేంద్రీయ విశ్వ విద్యాలయాలలో పీజీ సీట్లు సాధించడం చాల సంతోషకరమైన విషయమన్నారు.ఈ కళాశాలలో నూతన కోర్సు బీకాం (రిటైల్ ఆపరేషన్) తో పాటు బిఏ, బీకాం, బిఎస్సి లలో కంప్యూటర్ కోర్సులు, ఆఫీస్ మేనేజ్మెంట్, డైరీ సైన్స్, క్రాప్ ప్రొడక్షన్ వంటి ఉపాధి కల్పించే మంచి కోర్సులు ఉన్నాయన్నారు. విద్యార్థులు తమ బంగారు భవిష్యత్ కై జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరే ఈ చివరి అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ఘనంగా జననేత కేడీసీసీ బ్యాంక్ వైస్ చైర్మన్ పింగిలి రమేష్ జన్మదిన వేడుకలు

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;



జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో కేడీసీసీ బ్యాంకు జిల్లా వైస్ చైర్మన్ పింగిలి రమేష్ జన్మదిన వేడుకలను యువత, అభిమానులు ఆత్మీయులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. జమ్మికుంట పట్టణం లోని శివాలయంలో పేదలకు మహా అన్నదాన వితరణ కార్యక్రమంతో పాటు గాంధీ చౌరస్తాలో కేక్ కటింగ్ చేసి స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన ప్రస్థానం కార్మిక కర్షక వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగిన సందర్భంలో 2001లో విలాసాగర్ గ్రామానికి యువ సర్పంచిగా హమాలి కార్మిక సంఘం అధ్యక్షులుగా ఆర్టీసీ డిపో యూనియన్ అధ్యక్షులుగ మార్కెట్ కమిటీ చైర్మన్ గా కార్మికుల యొక్క సమస్యలను రైతాంగ సమస్యలను పట్ల నిబద్ధతతో వారికి అండగా నిలిచిన మన నాయకుడు పింగిలి రమేష్ అని తెలిపారు.వ్యాపార వర్గాలకు కార్మికులకు రైతులకు మధ్య వారధిగా పనిచేసిన గొప్ప నాయకుడు అని యువతకు ఆదర్శంగా పార్టీ కార్యకర్తలకు అండదండగా ఉంటూ అన్నా అంటే నేను ఉన్నాను అంటూ భుజం తట్టి ముందుకు నడిపిన నాయకుడు రమేష్ అన్న అని కొనియాడారు. రానున్న రోజుల్లో మరెన్నో పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని రానున్న రోజుల్లో గొప్ప పదవులను పొంది కార్మిక కర్షక యువత కార్యకర్తల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగాలని ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కంది దిలీప్ రెడ్డి,యూత్ నాయకులు జెకె, జోడు కుమారస్వామి, వొల్లాల శ్రీకాంత్ గౌడ్, పింగిలి మహేష్, పాత రాజేష్, రాకేష్, మహేష్, అభి, సురేష్, రావుల ఎల్లయ్య పాల్గొన్నారు.

పరిమళ కాలని వాసులకు సమగ్ర వ్యాధి నిర్ధారణ పరీక్షలు,ప్రత్యేక వైద్య శిబిరం

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;



జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అడిషనల్ డిఎంహెచ్ఓ డాక్టర్ సుధా రాజేంద్ర ఆధ్వర్యంలో జమ్మికుంట మండలంలోని తనుగుల గ్రామ పంచాయతీ పరిధిలోని పరిమళ కాలనీవాసులకు ప్రత్యేక వైద్య శిబిరం సమగ్ర వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు.ఈ క్యాంపులో లెప్రసీ విభాగం,ఐ సి టి సి విభాగం,ఎన్ టి ఈ పి విభాగం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది పాల్గొని హెచ్ఐవి,హెపటైటిస్ బి, సిపిలిస్,టీ బి, బి పి, షుగరు వంటి పరీక్షలు చేసి వారికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది.ఈ శిబిరాన్ని డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ ప్రభుదాస్ సంద ర్శించారు. ఈ సందర్భంగా అడిషనల్ డిఎంహెచ్ఓ డాక్టర్ సుధా రాజేంద్ర మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండాలని సమగ్ర వ్యాధి నిర్ధారణ పరీక్షలు విధిగా ప్రతి ఒక్కరూ చేసుకోవాలని సూచించారు. వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మలేరియా, డెంగ్యూ,చికెన్ గునియా మొదలగు వ్యాధులు వ్యాపించు విధానం తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వ్యక్తిగత పరిశుభ్రత,పరిసరాల పరిశుభ్రత,డ్రైడే ప్రత్యేకతలను వివరించారు.లెప్రసీ తో బాధపడుతున్న వ్యక్తులు వాడుతున్న మందులు వారి జీవన స్థితిగతులను పరిశీలించారు.లెప్రసీతో బాధపడుతున్న వ్యక్తులకు పాదరక్షలు పంపిణీ చేయడం జరిగింది,బీపీ,షుగర్ మందులు ప్రైవేట్ మందులు వాడేవారు ప్రభుత్వ మందులనే వాడాలని తద్వారా ఆర్థిక భారం తగ్గుతుందని ప్రభుత్వ మందులు సమర్థవంతంగా పనిచేస్తాయని వారికి వివరించారు.అనుకోకుండా ఎవరైనా అనారోగ్యం బారిన పడితే అందుబాటులో ఉన్న ప్రభుత్వ వైద్య సిబ్బందిని సంప్రదించాలని ప్రభుత్వ వైద్యాన్ని వినియోగించుకోవాలని వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ హెచ్ పి డాక్టర్ కార్తీక్, డిపిఎంవోస్ కృపలాదేవి ప్రకాష్ రావు,సి హెచ్ ఓ సదానందం,హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్ గౌడ్, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఏఎస్ఎంలు మనీ, రజిత,ఐ సి టి సి కౌన్సిలర్ మహిపాల్, ల్యాబ్ టెక్నీషియన్ ఇబ్రహీం,టీబీ స్క్రీనింగ్ శ్రీనివాస్ ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ భద్రత ప్రభుత్వ బాధ్యతే

జమ్మికుంటప్రాజురాబాద్, ప్రభాత వార్త: భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) ప్రధాన కార్యదర్శి, మాజీ ఐపీఎస్ అధికారి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ భద్రతను ప్రభుత్వం తగ్గించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ హుజురాబాద్ పట్టణంలో భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. బిసి, ప్రజా, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆందోళనలో పలువురు నాయకులు పాల్గొని ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. ఈ సందర్భంగా స్వేరోస్ మాజీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆకినపల్లి శిరీష మాట్లాడుతూ... ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కి తగిన రక్షణ కల్పించడం పూర్తిగా ప్రభుత్వ బాధ్యతేనని స్పష్టం చేశారు. గత రెండు దశాబ్దాలుగా ఐపీఎస్ అధికారిగా నిస్వార్థ సేవలు అందించి, గురుకులాల కార్యదర్శిగా ఎంతో మంది పేద బిడ్డల భవిష్యత్తులో వెలుగులు నింపిన గొప్ప వ్యక్తి ప్రవీణ్ కుమార్ అని నాయకులు కొనియాడారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చూపించిన రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా అహర్నిశలు శ్రమిస్తున్న ఆయనకు భద్రతను కుదించడం దారుణమని విమర్శించారు. ఆయన ప్రాణాలకు ఎలాంటి ముప్పు వాటిల్లకుండా తక్షణమే భద్రతను పెంచాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో బిసి జేఏసి గౌరవ అధ్యక్షుడు సందుపట్ల జనార్దన్, జేఏసి అధ్యక్షులు సందెల వెంకన్న, స్వేరో రాష్ట్ర కార్యదర్శి గడిప రాజు, జేఏసి ప్రధాన కార్యదర్శి చిలుకమార్తి శ్రీనివాస్, జేఏసి మహిళా రాష్ట్ర జనరల్ సెక్రటరీ దేవసాని ప్రియదర్శిని, ఇతర నాయకులు సృజన, కొలిపాక క్రాంతి, మామూనూరి ప్రవీణ్ తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



కమలాపూర్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వాసాల శ్రీనివాస్‌కు ఘన సన్మానం

పార్టీని గ్రామ స్థాయి నుండి బలోపేతం చేస్తా

వాసాల శ్రీనివాస్



కమలాపూర్: ప్రభాత వార్త.కమలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా భీంపల్లి గ్రామానికి చెందిన వాసాల శ్రీనివాస్ నియమితులైన సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘనంగా సన్మానం చేశారు.టీపీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఉత్తర్వుల మేరకు శ్రీనివాస్ నియామకం జరిగింది. ఈ మేరకు కమలాపూర్ మండల కేంద్రంలోని కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన సన్మాన సభలో సీనియర్ నాయకులు కేక్ కట్ చేయించి, శాలువాలు కప్పి, పూలమాలలతో సత్కరించారు. కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి నూతన అధ్యక్షుడికి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా నూతన మండల అధ్యక్షుడు వాసాల శ్రీనివాస్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి, హుజూరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ కుమార్ కి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఇనుగాల వెంకట్రామిరెడ్డి కి, మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కి, మంత్రి శ్రీధర్ బాబు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.“పార్టీ పెద్దలు నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెడతా. మండలంలోని ప్రతి కార్యకర్తను కుటుంబ సభ్యుడిగా భావించి ముందుకు తీసుకెళ్తా. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి తీసుకెళ్లి ప్రజలకు అవగాహన కల్పిస్తా. కాంగ్రెస్ పార్టీని గడప గడపకు బలోపేతం చేస్తా“ అని ఆయన పేర్కొన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామం నుండి కాంగ్రెస్ కార్యకర్తలను సంఘటితం చేసి పార్టీ విజయానికి కృషి చేస్తానని శ్రీనివాస్ స్పష్టం చేశారు. యువత, మహిళలు, రైతుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి పార్టీని ప్రజలకు మరింత చేరువ చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలసాని రమేష్ గౌడ్, మోటం కుమారస్వామి, ఉపసర్పంచ్ పుల్ల శ్రీనివాస్, పోడేటి భిక్షపతి,మాజీ ఎంపీపీలు తడక శ్రీకాంత్,మాట్ల రమేష్, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ దేశిని ఐలయ్య,రమేష్,తిరుపతి, పుల్ల శోభన్, జన్న వేణు, యుగేందర్, కృష్ణ,మనీష్ గౌడ్, సుభాష్, నాగరాజు,రోహిత్, దూడ శ్రీకాంత్, కళ్యాణ్, వంశీ,రమేష్, చంద్రమొగిలి,శంకర్,మహిళా కాంగ్రెస్ నాయకులు విజయ, రజిత,యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రమాద బాధితునికి అండగా నిలిచిన పోలీసులు

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలము మామిడాల పల్లి గ్రామానికి చెందిన ప్రమాద బాధితుడు పెయింటర్ నాగరాజుకు మంగల వారం పోలీసులు ఆర్థిక సహాయం అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు.వివరాల్లోకి వెళితే గత మూడు నెలల క్రితం ఘనముక్కు ల గ్రామములో ఓ ఇంటికి పెయింటింగ్ చేస్తుండగా విద్యుత్ ప్రమాదము సంభవించింది.నిరుపేదైన నాగరాజు చికిత్స పొందిన కాళ్ళు,చేయి పని చేయక ఆచేతనుడయ్యాడు. ఇతని క్లిష్ట పరిస్థితి తెలుసుకొన్న హుజురాబాద్ పోలీసులు ఎలాగైనా ఆర్థికంగా ఆదుకోవాలనే ఉద్దేశ్యముతో పోలీసులు,అధికారులు సుమారు 60 వేలు విరాళాలు సేకరించారు, ఆడబ్బును డివిజన్ అధికారులతో కలిసి హుజురాబాద్ ఎ సిపి మాధవి చేతుల మీదుగా బాధితుని కి అందజేశారు.